RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




06 నవంబర్ 2024 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:133







సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుటుంబ కుల గణన సర్వేపై సంప్రదింపుల సదస్సు కోసం హైదరాబాద్ విచ్చేసిన రాహుల్ గాంధీ కి స్వాగతం పలికిన సీఎం రేవంత్‌రెడ్డి ,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,వీ.హనుమంత్‌రావ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ ,జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,ఎమ్మెల్యే దానంనాగేందర్

## తెలంగాణలో నిర్వహించే కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది :రాహుల్ గాంధీ



హైదరాబాద్, నవంబర్ 5 తెలంగాణలో నిర్వహించే కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది అని రాహుల్ గాంధీ అన్నారు

కులగణనపై రాష్ట్రంలో జరిగిన సదస్సుకు హాజరైన కాంగ్రెస్ అగ్రనేత కులగణనను ఎక్స్?రేతో పోల్చుతానని వెల్లడి - కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలనేది అధికారులు నిర్ణయించకూడదని, సామాన్యులే నిర్ణయించాలని వెల్లడి

రాష్ట్రంలో జరిగే కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కులగణనను ఎక్స్‌రేతో పోల్చుతానని ఆయన అభివర్ణించారు. ఈ క్యాస్ట్ సెన్సెస్ ద్వారా దళితులు, ఓబీసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుందని తెలిపారు. బోయిన్‌పల్లి గాంధీ తత్వ చింతన కేంద్రంలో కులగణనపై ఏర్పాటు చేసిన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు.

కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది కులవ్యవస్థ ఉన్నప్పుడు అసమానతలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అంటరానితనం భారత్‌లో తప్ప ఈ ప్రపంచంలో ఎక్కడా లేదన్న ఆయన దేశం ఆర్థికంగా ఎదగాలంటే కులవివక్ష ఉండకూడదని అభిప్రాయం వ్యక్తం చేశారు. కులగణనలో కొన్ని పొరపాట్లు జరగవచ్చని వాటిని సరిదిద్దుతామని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పరిమితిని తీసేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో జరిగే కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలనేదానిపై సామాన్యులే నిర్ణయించాలని ఆయన పేర్కొన్నారు.దేశంలో కులవ్యవస్థ ఉందని ఒప్పుకొందాం. నేను దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానని కొందరు ఆరోపణలు చేస్తున్నారు. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడమా? ఈ కులగణన ద్వారా ఓబీసీలు, దళితులు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుంది. ఈ గణన తర్వాత ఎవరి వద్ద ఎంత ఆర్థిక వనరులున్నాయో తెలుసుకుందాం. జనాభా తగ్గట్లు రిజర్వేషన్లు పెంచుతాం, కులగణన చేస్తామని పార్లమెంట్?లో స్పష్టంగా చెప్పాను అని అన్నారు

## పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారు

*నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు జరగనున్న సమావేశాలు*

*పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము*

*కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటన*

*పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ వచ్చింది. నవంబర్ 25న సమావేశాలు ప్రారంభమవుతాయని,*



డిసెంబర్ 20 వరకు కొనసాగుతాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఇవాళ (మంగళవారం) ఎక్స్ వేదికగా ప్రకటించారు. " కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకు పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశం ఏర్పాటు ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20, 2024 వరకు శీతాకాల సమావేశాలు జరుగుతాయి" అని ఆయన తెలిపారు. రాజ్యాంగం ఆమోదం పొందిన 75వ వార్షికో త్సవం సందర్భంగా నవంబర్ 26, 2024న సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సభ్యులతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. కాగా 'ఒకే దేశం, ఒకే ఎన్నికల' ప్రతిపాదన, శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ (సవరణ) బిల్లు-2024పై అధికార, విపక్షాల మధ్య వాడివేడిగా చర్చ జరగవచ్చని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

శీతాకాల సమావేశాల్లో వక్ఫ్ (సవరణ) బిల్లు: అమిత్ షా

వక్ఫ్ (సవరణ) బిల్లు-2024ను పార్లమెంటు శీతాకాల సమావేశా లలో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. గుర్గావ్‌లోని బాద్‌షాపూర్ ప్రాంతంలో జరిగిన బీజేపీ ఎన్నికల ర్యాలీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వక్ఫ్ బోర్డు చట్టాన్ని పరిష్కరిస్తామని ఆయన అన్నారు. కాగా వక్ఫ్ బిల్లు సవరణలను బీజేపీ నేత జగదాంబికా పాల్ నేతృత్వంలోని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలించింది. అయితే జగదాంబికా పాల్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని పార్లమెంటరీ కమిటీలో సభ్యులుగా ఉన్న ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఆరోపిస్తున్నారు.

## కచ్చితత్వంలేని సమాచారం.. వికీపీడియాకు కేంద్రం నోటీసులు

న్యూ ఢిల్లీ నవంబర్ 5: ప్రముఖ వ్యక్తులు.. చారిత్రక కట్టడాలు.. ప్రముఖ ప్రదేశాలు.. ఇలా ఏ సమాచారం కావాలన్నా ముందుగా గుర్తొచ్చేది వికీపీడియా ఈ ఎన్‌సైక్లోపీడియా మనకు కావాల్సిన సమాచారాన్ని అందిస్తోన్న విషయం తెలిసిందే. అయితే, ఈ వికీపీడియాకు కేంద్రం నోటీసులు జారీ చేసింది. ఇందులో కచ్చితత్వం లేని సమాచారం ఉంటోందన్న ఫిర్యాదుల మేరకు నోటీసులు పంపింది.వికీపీడియాలో పక్షపాతంగా సమాచారం ఉంటోందని పలువురు నుంచి ఫిర్యాదులు అందినట్లు కేంద్రం నోటీసుల్లో తెలిపింది. చిన్న సంపాదకులకు, సంస్థలకు కూడా కంటెంట్‌పై ఎడిటోరియల్ నియంత్రణ ఉంటుందని.. వికీపీడియాకు ఆ వ్యవస్థ ఎందుకు లేదని ప్రశ్నించింది. వికీపీడియాను మధ్యవర్తిగా కాకుండా.. పబ్లిషనర్‌గా ఎందుకు పరిగణించకూడదని ప్రశ్నించింది. కొంతమంది వ్యక్తులతో కూడిన బృందానికి మాత్రమే ఈ పేజీల్లోని సమాచారంపై నియంత్రణ ఉందనే అభిప్రాయం ప్రజల్లో ఉందని పేర్కొంది.కాగా, ఇటీవలే వికీపీడియా న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. ప్రముఖ న్యూస్ ఏజెన్సీ ఏఎన్ఐ కూడా వికీపీడియాపై కోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు దావా వేసింది. ఈ విషయంలో ఢిల్లీ హైకోర్టు వికీపీడియాపై ఆగ్రహం కూడా వ్యక్తం చేసింది.

## 2050- విజన్‌తో వరంగల్ మాస్టర్ ప్లాన్ సిద్ధం

**యుద్ధప్రాతిపదికన వరంగల్ ఎయిర్ పోర్ట్ పనులు**

**వరంగల్ అభివృద్ధిపై విస్తృత స్థాయి సమావేశం**

**మంత్రి శ్రీపొంగులేటి శ్రీనివాసరెడ్డి**



గొప్ప చారిత్రిక నేపథ్యం ఉన్న వరంగల్ నగర అభివృద్ధికి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 2050 జనాభాను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన మాస్టర్ ప్లాన్ తుది దశకు చేరుకుందని త్వరలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మాస్టర్ ప్లాన్‌ను విడుదల చేస్తారని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాలు , వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీపొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్ .సి.హెచ్ .ఆర్.డీ లో వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధి కార్యక్రమాలపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన మాస్టర్ ప్లాన్ , వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్, భద్రకాళి టెంపుల్ అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మెగా టెక్స్‌టైల్ పార్క్, మామునూరు ఎయిర్‌పోర్ట్, ఎకో టూరిజం తదితర అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి పరచాలన్న కృతనిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న వరంగల్ మాస్టర్ ప్లాన్‌ను తమ ప్రభుత్వం కొలిక్కి తీసుకువచ్చిందని అన్నారు. అభివృద్ధి పనుల వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్‌కు అవసరమైన భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 41 కిలోమీటర్ల పరిధి ఉన్న వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును మూడు దశల్లో చేపట్టాలని మొదటి దశలో 20 కిలో మీటర్లు, రెండవ దశలో 11 కిలోమీటర్లు, మూడవ దశలో 9 కిలోమీటర్లు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. హైదరాబాద్ మినహా రాష్ట్రంలో మరెక్కడా ఎయిర్‌పోర్ట్ లేదని వరంగల్ జిల్లాలో ఎయిర్ పోర్ట్ రాబోతోందని, వీలైనంత త్వరగా ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించి ఏడాదిలోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. 382 ఎకరాల పరిధిలో ఉన్న చారిత్రాత్మకమైన భద్రకాళి చెరువులో పేరుకుపోయిన పూడికను తీయాలని , ఇందుకు సంబంధించిన పనులను రేపటినుంచే మొదలు పెట్టాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండ చెరువును ఖాళీ చేయాలని అధికారులకు సూచించారు . ఈ చెరువు 40 శాతం గుర్రపుడెక్కతో నిండిపోయిందన్నారు. మెగా టెక్స్ టైల్ పార్క్ లో ఏర్పాటు చేసిన కంపెనీలు తప్పనిసరిగా స్ధానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కె.నాగరాజు, నాయిని రాజేందర్ , ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, సిఎం ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్ రెడ్డి, ఎం.ఎ.యూ.డి. ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్, రోడ్లు , భవనాల కార్యదర్శి శ్రీమతి హరిచందన, హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు సత్యశారద, పి. ప్రావీణ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజాబలం


06 నవంబర్ 2024 బుధవారం


## ఈ అంధకారం ఇంకా ఎన్నాళ్లు?

ఈ దేశంలో ప్రధానంగా దళితుల పరిస్థితి రోజుకు రోజుకు మరింత అధ్వానంగా మారుతుంది. ఇప్పటికీ మెజారిటీ దళితులకు పారిశుధ్య రంగమే దిక్కవుతుంది. ఇది అధికారిక లెక్కల్లో కూడా తేలింది. ఈ దేశంలో పారిశుధ్య రంగంలో ఎక్కువగా సేవ చేసేది దళిత సామాజిక వర్గానికి చెందిన వారే.. క్షేత్ర స్థాయిలో ఉండే ఈ రంగం తప్ప దళితులకు మెరుగైన అవకాశాలు ఆశించినంత దక్కడం లేదు. ఇదిలా ఉంటే దేశంలో వివిధ నేరాలు చేసి జైలు జీవితం శిక్ష అనుభవించే వారిలోనూ జైళ్లలోనూ కుల ఆదారాన్ని బట్టి పనులు కేటాయించడాన్ని చూస్తే దళితుల పరిస్థితి ఈ దేశంలో ఎంత ఘోరమో అర్థం అవుతుంది. సమూలంగా దళితులకు రావాల్సిన అవకాశాలను కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం కావడం బాధాకరం. వర్గీకరణ అమలుతో కూడిన నియామకాలు చేపడితే తప్పా మాదిగ, ఉపకులాల బతుకుల్లో వెలుగులు నిండవు. ప్రస్తుతం దేశంలో ఎస్సీ వర్గీకరణ మీద ఇటీవల సుప్రీంకోర్టు తీర్పును చూస్తే దళితుల భవిష్యత్తు అర్థమవుతుంది. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరగని ఉద్యమం వల్ల ఎబీసీడీ వర్గీకరణ కోర్టు సానుకూల తీర్పునిచ్చింది. మరోవైపు ఏ రాష్ట్రంలో ఆ రాష్ట్రాలకే ఎస్సీ వర్గీకరణ చేసుకునే హక్కు ఇచ్చింది. దీంతో దళితుల్లోని మెజారిటీ ప్రజలకు, అటు ఉపకులాలకు ఈ తీర్పు వారి బతుకుల్లో వెలుగులా మారింది. అన్ని రాష్ట్రాల కంటే తమ రాష్ట్రమే తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో చెప్పారు. ఇప్పటికే ఉపాధి అవకాశాలు లేక మానసికంగా మాదిగ నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే గతంలో దేశ వ్యాప్తంగా ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను తీసుకువచ్చింది. అది తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణంగా అమలవుతుంది. ఎస్సీ, బీసీల కంటే తక్కువ మార్కులు వచ్చిన వారికి ఈడబ్ల్యుఎస్ కోటా కింద ఉద్యోగాలు పొందారు. ఈడబ్ల్యుఎస్‌ను అంత తొందరగా అమలులోకి తెచ్చిన ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ తీర్పు వచ్చినా కమిటీల పేరుతో కాలయాపన చేయడం మంచిది కాదు. తెలంగాణ గ్రూపు – 1లో మెయిన్స్ కోసం అనేక మంది అభ్యర్థులు వాయిదా వేయాలని ఆందోళనలు చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు ప్రజాప్రతినిధులు సైతం ప్రభుత్వ విధానాలను తప్పు బట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అయితే అన్యాయం జరుగుతుందని లెక్కలతో చెప్పారు. అయినా కోర్టులు సమర్ధించి పరీక్ష నిర్వాహణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పరీక్షలు నడుస్తున్నాయి. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ కోసం కేబినేట్ సబ్ కమిటీని మంత్రులతో కూడిన కమిటీని వేశారు. ఆ తరువాత ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఏక సభ్య కమిషన్ హై కోర్టు మాజీ న్యాయమూర్తి షమీమ్ అక్తార్‌తో వేసింది. 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. అయితే ఆ లోపు జరిగే ఉద్యోగ నోటిఫికేషన్లకు సంబందించిన పరీక్షలను సైతం ఆ కమిటీ రిపోర్ట్ వచ్చే వరకూ వాయిదా వేయాలి. లేదంటే గ్రూపు 2, గ్రూపు 3లోనూ మాదిగ అభ్యర్థులకు తీవ్రమైన నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇప్పుడు ఎస్సీ జాబితాలోని పూర్తి లెక్కలు తీయకుండా.. వర్గీకరణ అమలు చేయకుండా నియామక పరీక్షలు నిర్వహిస్తే మాదిగ నిరుద్యోగ అభ్యర్థులు మరో దశాబ్దం అంధకారంలోకి వెళ్లే అవకాశం ఉంది. గ్రూపు –2, గ్రూపు 3లోనైనా ఎస్సీ వర్గీకరణ అమలు చేసేలా ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చి న్యాయం చేయాలి. మాదిగల కంటే మాల కమ్యూనిటీ ఒక తరం ముందు ఉందని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. అలాగే మాదిగల ఓట్ల వల్లే తాను జడ్పీటీసీ కాగలిగానని, ఆ తరువాత ఎమ్మెల్యేగా ఇలా అనేక సందర్భాలలో మాదిగలు తన వెంట నిలిచారని ఆయన చెప్పారు. మాదిగలకు కొంత అన్యాయం జరుగుతున్న మాట వాస్తవమేనని సీఎం రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారు. అటువంటి స్పష్టత ఉన్నప్పుడు తక్షణం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తెచ్చి అత్యంత వెనుకబడిన మాదిగ, ఉపకులాల సామాజిక వర్గాలకు అండగా నిలవాలి. లేకుంటే మాదిగల బతుకులు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడే పరిస్థితి ఉంది. ఆర్థిక వెనుకబాటు ఉన్న వారికి రిజర్వేషన్ల అమలులో ఎటువంటి జాప్యం లేకుండా అమలు చేస్తున్నప్పుడు .. తరతరాలుగా నలిగిపోతున్న ఈ వర్గాలకు సుప్రీం ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలతోనైనా వీలైనంత త్వరగా అమలు చేయాలి. తెలంగాణలో జరగబోయే ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూడాలి. లేకుంటే డీఎస్సీ, గ్రూపు –1లో నష్టపోయినట్లు మరోసారి నష్టపోయే అవకాశం ఉంది. నవంబర్‌లో గ్రూపు 3, డిసెంబరులో గ్రూపు 2 పరీక్షలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఒకవేళ ఈ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు కల్పించకపోతే నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి... తరతరాల మాదిగల ఆవేదనను అర్థం చేసుకోవాలి. వర్గీకరణ అమలుతో కూడిన నియామకాలు చేపడితే తప్పా మాదిగ, ఉపకులాల బతుకుల్లో వెలుగులు నిండవు. ఎవరి జనాభా ప్రతిపాదికన వారికి దక్కాల్సిన వాటా దక్కాల్సిందే. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పాలకుల అధికార దాహనికి...మాదిగల నినాదం బలమై... మా బతుకులు బలిపీఠం మీద వేలాడేలా చేయడం మంచిది కాదు.

## ఏళ్ల నిరీక్షణ...

ప్రజావాణి " తో సాకారం...వంద రోజుల్లోనే అందిన పట్టాదారు పాసు పుస్తకం సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారు కొమ్మనబోయిన పిచ్చయ్య46 ఏళ్ల నుంచి ఒక ఎకరం సాగుభూమి పట్టాదారు పుస్తకం కోసం ఎదురు చూస్తున్న కొమ్మనబోయిన పిచ్చయ్య నిరీక్షణ ముఖ్యమంత్రి "ప్రజావాణి"తో సాకారమైంది.మంగళవారం మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన కొమ్మనబోయిన పిచ్చయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య లకు ధన్యవాదాలు తెలిపారు.నల్లగొండ జిల్లా నక్రేకల్ అసెంబ్లీ నియోజకవర్గం కట్టంగూరు మండలం ఎర్రసానిగూడెం గ్రామానికి చెందిన కొమ్మనబోయిన పిచ్చయ్య ఒక ఎకరం భూమి పట్టాదారు పాసుపుస్తకం కోసం ముఖ్యమంత్రి ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న వంద రోజుల్లోనే భూమి పాస్ పుస్తకం చేతికి అందింది.1978లో అందిన ఒక ఎకరం భూమి పట్టా సర్వే నెంబర్ 215/3 కి సంబదించి పట్టాదారు పాసు పుస్తకం కోసం పిచ్చయ్య రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన సీఎం ప్రజావాణి విషయం తెలుసుకున్న పిచ్చయ్య పట్టాదారు పాసు పుస్తకం కోసం గత జూలై నెలలో దరఖాస్తు చేసుకున్నారు. వంద రోజుల్లోనే భూమి పట్టాదారు పాసు పుస్తకం చేతికి అందింది అని పిచ్చయ్య ఆనందాన్ని వ్యక్తం చేశారు. తన ఇద్దరు కుమారులు నరసింహ, స్వామి యాదవ్ లతో కలిసి ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి చిన్నారెడ్డి, దివ్య చేతుల మీదుగా పిచ్చయ్య పట్టాదారు పాసు పుస్తకం తీసుకున్నారు.ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ భరోసా కల్పిస్తోందని పిచ్చయ్య అన్నారు.



**జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బి.వెంకటేశ్వర రావు.**

## శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు

## అప్పట్లో జరిగిన తప్పులను సరిదిద్దడంపై దృష్టి పెట్టాం

## డీజీపీ ద్వారకా తిరుమల రావు



అనంతపురం నవంబర్ 5 : ఏపీలో పోలీసులపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై డీజీపీ ద్వారకా తిరుమల రావు స్పందించారు. గత ఐదేళ్లలో కొన్ని తప్పులు జరిగాయని.. అప్పట్లో జరిగిన తప్పులను సరిదిద్దడంపై దృష్టిపెట్టామని తెలిపారు. అనంతపురంలో మంగళవారం నిర్వహించిన ప్రొబిషన్ డీఎస్పీ పాసింగ్ పరేడ్‌లో హోం మంత్రి వంగలపూడి అనితతో కలిసి డీజీపీ పాల్గొన్నారు. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డీఎస్పీల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీలకు పలు సూచనలు చేశారు.దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణే తమ విధానం అని డీజీపీ ద్వారకా తిరుమల రావు స్పష్టం చేశారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తెలిపారు. తాము రాజ్యాంగానికి కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. రాజకీయ ఒత్తిళ్లలో పనిచేయమని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై కామెంట్ చేయనని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులు కూడా సరిగ్గా విధులు నిర్వహించలేదని తెలిపారు. ఓ పార్టీ కార్యాలయంపై దాడి జరిగినప్పటికీ బాధ్యతగా వ్యవహరించలేదని పేర్కొన్నారు. కేసు పెట్టకుండా భావ ప్రకటన స్వేచ్ఛ అంటూ నిందితులను అరెస్టు చేయలేదని చెప్పారు. ఈ ఘటనపై మూడేళ్ల తర్వాత చర్యలు తీసుకోవడమేంటని ప్రశ్నించడం సరికాదని అన్నారు. తప్పు జరిగితే 30 ఏళ్ల తర్వాత అయినా చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేశారు. కేరళలో తప్పు జరిగిన 20 ఏళ్ల తర్వాత ఓ ఐపీఎస్‌కు శిక్ష విధించారని తెలిపారు. న్యాయం చేసేందుకే చట్టాలు, కోర్టులు ఉన్నాయని పేర్కొన్నారు.ఫింగర్ ప్రింట్ టెక్నాలజీ ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో వినియోగించలేదని ఏపీ డీజీపీ తెలిపారు. మానవ హక్కులు, మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని డీజీపీ తెలిపారు. ప్రజలకు బాధ్యతాయుతంగా ఉండేలా పోలీసు వ్యవస్థలో చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఐజీ సంజయ్‌పై వచ్చిన ఆరోపణలపైనా విచారణ జరుగుతోందని అన్నారు. ఆయనపై విచారణ నివేదిక జీఏడీకి వెళ్లిన తర్వాత తమకు వస్తుందని తెలిపారు.

## సర్వే నుంచి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను మినహాయించండి

### – సీఎం రేవంత్ కు మాజీ మంత్రి హరీశ్ రావు లేఖ

గౌరవ ముఖ్యమంత్రి గారికి, రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన "సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే" కోసం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సేవలను వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించడం విద్య హక్కు చట్టం ఉల్లంఘననే. 36,559 ఎస్జీటీలను, 3414 మంది ప్రధానోపాధ్యాయులను ఈ సర్వేలో భాగం చేస్తూ 1.11.2024 నాడు విద్యాశాఖ విడుదల చేసిన ఉత్తర్వులు నిబంధనలకు విరుద్ధం. ఉదయం 9 గంటల నుండి మ. 1 గంటల వరకే (ఒంటి పూట) పాఠశాలలు నిర్వహించాలనేది ఈ ఉత్తర్వుల సారాంశంగా కనిపిస్తున్నది. మీ పాలన పుణ్యమా అని ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలపై ఉన్న నమ్మకం రోజురోజుకీ దిగజారుతున్నది. మీ నిర్లక్ష్యం, అనాలోచిత నిర్ణయాలు విద్యార్థులు, తల్లిదండ్రులకు తోడు ఉపాధ్యాయులకు శాపాలుగా మారుతున్నాయి. ఇప్పుడు కుటుంబ సర్వే పేరుతో టీచర్లు, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ, విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం, ఉపాధ్యాయులను జనాభా గణన లెక్కలు, ప్రకృతి వైపరిత్యాలలో సహాయ విధులు మరియు పార్లమెంటు, రాష్ట్ర శాసన సభ, స్థానిక ప్రభుత్వాలకు జరిగే ఎన్నికలకు సంబందించిన విధులకు మాత్రమే వినియోగించాలని స్పష్టం చేస్తుంది. ఇవి కాకుండా మరేఇతర పనులకు వినియోగించకూడదని విద్యా హక్కు చట్టం నిర్దేశిస్తుంది. ఈ నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం కుల గణన కోసం ఉపాధ్యాయులను వినియోగించుకోవడం విద్యా హక్కు చట్ట ఉల్లంఘన కిందికి వస్తుంది. ప్రభుత్వ బడులలో చదివే పిల్లల తల్లిదండ్రులు అత్యధిక శాతం కూలి నాలి చేసుకునే వారే. అకస్మాత్తుగా ఒంటి పూట బడులు నడపడం వలన పిల్లలకే కాకుండా తల్లిదండ్రులకు కూడా ఇబ్బందులు ఉంటాయి. పిల్లల చదువులు కుంటుపడటంతో పాటు వారి భవిష్యత్తుపై ప్రభావం పడుతుంది. కాబట్టి, విద్యా హక్కు చట్టాన్ని దృష్టిలో ఉంచుకొని సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నుండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## కడప అభివృద్ధికి ఐక్యంగా పనిచేద్దాం

### కూటమి నేతలకు ఇన్చార్జి మంత్రి సవిత పిలుపు

### కాలరెగరేసేలా సంక్షేమ పథకాలు అమలు

### అర్హులకు పథకాలు అందేలా కూటమి నేతలు కృషి చేయాలి

### తొలిసారి జిల్లాకు వచ్చిన మంత్రి సవితకు తెలుగు తమ్ముళ్ల ఘన స్వాగతం

బద్వేలు జగన్మోహన్ రెడ్డి పాలనను ఐక్యంగా పోరాడి చమరగీతం పాడామని, అదే స్పూర్తితో, సమన్వయంతో కడప జిల్లా అభివృద్ధికి కృషిచేద్దామని కూటమి నేతలకు జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. ఇన్చార్జి మంత్రి హోదాలో కడప జిల్లాలో మంత్రి సవిత తొలిసారిగా పర్యటించారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలతో మంత్రి సమన్వయ సమావేశం నిర్వహించారు. గడచిన కూటమి గెలుపు కోసం ఐక్యంగా పనిచేసిన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రజా సంక్షేమానికి సమన్వయంతో పనిచేద్దామని పిలుపునిచ్చారు. కడప ఇన్చార్జి మంత్రిగా పనిచేసే అవకాశం సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్ కల్పించారన్నారు. జిల్లాలో ఇప్పటికే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇకపై జిల్లా పర్యటనకు తరుచూ రానున్నట్లు తెలిపారు. ప్రతి సమావేశంలో రెండు నియోజక వర్గాలక సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎప్పుడు ఫోన్ చేసినా అందుబాటులో ఉంటానని, జిల్లాలో కూటమిని మరింత బలోపేతం చేద్దామని తెలిపారు.

కాలరేగరేసేలా పథకాలు అమలు...

సమన్వనయ భేటీ సందర్భంగా టీడీపీ ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులతో పాటు బీజేపీ, జనసేన నాయకులతోనూ మంత్రి సవిత భేటీ అయ్యారు. అనంతరం ముఖాముఖిగా కూడా సమావేశమయ్యారు. నియోజక వర్గాల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2019–24లో జగన్ అరాచక పాలనపై కూటమి నాయకులు సాగించిన పోరాటం స్పూర్తిదాయకమన్నారు. గత ప్రభుత్వ అసమర్ధ, అరాచక నిర్ణయాలపై అలుపెరగని పోరాటం చేసి, జగన్మోహన్ రెడ్డి పాలనకు చమరగీతం పాడామన్నారు. ఇదే స్ఫూర్తితో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు అమలు చేశారన్నారు. మెగా డీఎస్సీ నిర్వహణతో పాటు అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు బాధ్యతలు చేపట్టగానే తొలి సంతకంతో సీఎం చంద్రబాబు ఎన్నికల హామీల అమలుకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రజల ఆస్తులు కొల్లగట్టడానికి గత ప్రభుత్వం తీసుకొచ్చిన రాక్షస చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టును సీఎం చంద్రబాబు రద్దు చేశారన్నారు. ఉచిత ఇసుక పథకాన్ని, మహిళలకు ఏడాదికి 3 సిలిండర్లు అందజేసే పథకాలను ప్రారంభించామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, ఏప్రిల్ నుంచే వృద్ధులకు, వితంతువులకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు, దివ్యాంగులకు రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెన్షన్లను సీఎం చంద్రబాబు పెంచారన్నారు. అర్చకుల గౌరవ వేతనాలను సైతం రూ.7వేలకు, దూపదీప నైవేద్యాలకు మరో రూ.3 వేలు అందజేస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు.

# ప్రభుత్వాలకు పట్టని వలస కార్మికులు

దేశ సరిహద్దులు దాటి అరబ్ గల్ఫ్ దేశాలలో సేవలందిస్తున్న వలస కార్మికులు భారతదేశానికి అపారమైన విదేశీ మారకద్రవ్యం ఆర్జించి పెడుతున్నారు. దేశ సరిహద్దుల్లో సేవలందిస్తున్న భారత సైనికుల మాదిరిగా వలస కార్మికులు కూడా దేశాభివృద్ధికి పాటుపడుతున్నారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్లే వారు 95% ఒంటరిగానే వెళుతున్నారు. తక్కువ వేతనం వలన కుటుంబాన్ని వెంట తీసుకెళ్లలేరు. కార్మికులు తమ భార్యా బిడ్డలను, తల్లి దండ్రులను, కుటుంబాన్ని, కన్న ఊరును, దేశాన్ని వదిలి విదేశాల్లో ఒంటరిగా జీవిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు కూడా ఎడబాటుతో బాధపడుతున్నారు. బతుకు తెరువు కోసం ఎడారి బాట పట్టిన 15 లక్షల మంది తెలంగాణ గల్ఫ్ వలస కార్మికుల, వారి కుటుంబాలవి దుర్భర జీవితాలు. వలస వెళ్లిన అభాగ్యులు ఎందరో వివిధ కారణాలలో గల్ఫ్ దేశాలలో అసువులు బాస్తున్నారు. ఆరు గల్ఫ్ దేశాలలో 89 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా ఇందులో సగటున రోజుకు పదిహేను మంది ఎన్నారైలు మృత్యువాత పడుతున్నారు. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ అండ్ పబ్లిక్ హెల్త్ 2018లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఎన్నారైలు ఎక్కువగా హృదయ సంబంధిత సమస్యల కారణంగా మరణిస్తున్నారు. పగలు ఎండలో.. రాత్రి ఏసీ వాతావ రణంలో నివసించడం, శారీరక, మానసిక ఒత్తిడి, జీవన శైలి, నిద్ర లేమి, ఆహారపు అలవాట్లు, స్మార్ట్ ఫోన్ అధిక వినియోగం, ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు తీసుకోకపోవడం లాంటి కారణాలు ఆకస్మిక మరణాలకు కారణాలని కొందరి అభిప్రాయం. గల్ఫ్ దేశాల్లో భారతీయుల బలవన్మరణాలు పెరుగుతున్నాయి. మానసిక, వ్యక్తిగత సమస్యలు, అప్పులు, కలలు కల్లలవడం, పనిలో ఒత్తిడి, అధమ స్థాయిలో జీవన పరిస్థితులు, సరిఅయిన వేతనాలు లేకపోవడం, భౌతిక దోపిడీ, మోసం, ద్రవ్యోల్బణం, ప్రియమైన కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం, ఒంటరితనం, సమస్యలను భావాలను పంచుకోవడానికి ఒక సర్కిల్ లేకపోవడం, వైవాహిక జీవితానికి దూరం, నిరాశ, మద్యానికి బానిస అవడము లాంటి కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2014 నుండి 2019 వరకు ఆరు సంవత్సరాల కాలంలో ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో 33,930 మంది ప్రవాస భారతీయులు మృతి చెందారని ప్రభుత్వం 20 నవంబర్ 2019 న లోక్ సభకు తెలిపింది. ఆరేళ్లలో సౌదీ అరేబియా (15,022), యుఏఈ (9,473), కువైట్ (3,580), ఓమాన్ (3,009), ఖతార్ (1,611), బహరేన్ (1,235) మంది ఎన్నారైలు చనిపోయినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. విదేశాలలో ప్రమాదాల్లో మరణించిన భారతీయుల వివరాలను 3 డిసెంబర్ 2021 న ప్రభుత్వం లోక్ సభ లో వెల్లడించింది. గత మూడేళ్లలో 63 దేశాలలో 2,384 మంది ఎన్నారైలు ప్రమాదాలలో మృతి చెందారు. సౌదీ అరేబియా (683), యుఏఈ (370), కువైట్ (195), ఓమాన్ (94), ఖతార్ (60), బహరేన్ (44) ఆరు గల్ఫ్ దేశాలలో 1,446 మంది ప్రమాదాలలో మృతి చెందారు. ప్రపంచ వ్యాప్తంగా జరిగిన భారతీయుల ప్రమాద మరణాలలో గల్ఫ్ లోనే 61 శాతం సంభవించాయి. ఇదిలా ఉండగా గత మూడేళ్లలో నేపాల్ (227), ఫిలిప్పీన్స్ (153), మలేసియా (76), సింగపూర్ (55) మంది ప్రమాదాల్లో మృతి చెందారు. విదేశాల్లో 468 ప్రమాద పరిహార కేసులు పెండింగ్ లో ఉన్నాయి. కువైట్ (142), ఓమాన్ (127), సౌదీ అరేబియా (85), ఖతార్ (41), యుఏఈ (24) కేసులు పెండింగ్ లో ఉన్నాయి. విదేశాలలో కోవిడ్ వలన 4,048 మంది ఎన్నారైలు మృతి చెందారని ప్రభుత్వం 3 డిసెంబర్ 2021 న లోక్ సభ కు తెలిపింది. సౌదీ అరేబియా (1,154), యుఏఈ (894), కువైట్ (668), ఓమాన్ (551), బహరేన్ (200), ఖతార్ (109) ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో 3,576 మంది కోవిడ్ తో చనిపోయారు. అన్ని దేశాల మొత్తం మరణాలలో పోలిస్తే గల్ఫ్ లోనే 88 శాతం మంది కోవిడ్ తో మృతి చెందారు. 2015 నుండి 2019 వరకు అయిదు సంవత్సరాల కాలంలో 125 దేశాలలో మృతి చెందిన 21,930 మంది మృతదేహాల శవపేటికలను భారత్ కు తెప్పించామని ప్రభుత్వం 5 ఫిబ్రవరి 2020 న లోక్ సభకు తెలిపింది. వీటిలో అత్యధికం గల్ఫ్ దేశాలలో సంభవించడం గమనార్హం. శంషాబాద్ విమానాశ్రయం పోలీస్ స్టేషన్ రికార్డుల ప్రకారం.. ప్రతి సంవత్సరం దాదాపు 200 శవపేటికలు గల్ఫ్ దేశాల నుండి తెలంగాణకు చేరుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2 జూన్ 2014 నుండి ఏప్రిల్ 2022 వరకు దాదాపు ఎనిమిదేళ్ల కాలంలో సుమారు 1,600 మంది తెలంగాణ వలస కార్మికుల శవపేటికలు రాష్ట్రానికి చేరుకున్నాయి.శవపేటికల కోసం నెలల తరబడి ఎదిరి చూడాల్సి వస్తున్నది. కొందరిని అక్కడే ఖననం చేస్తున్నారు. గల్ఫ్ దేశాల ఆసుపత్రుల మార్చురీ (శవాగారం) లలో వందలాది భారతీయుల మృతదేహాలు దిక్కులేక మగ్గుతున్నాయి. ఇదిలా ఉండగా... మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. ఒక లక్ష చొప్పున ఎక్స్ గ్రేషియా (మృతధన సహాయం) ప్రకటిస్తూ 9 మే 2008 నాడు జీఓ నెం. 266 ను జారీ చేసింది. తర్వాతి కాలంలో గల్ఫ్ దేశాలలో వివిధ కారణాలతో చనిపోయిన పేద కార్మికులకు కూడా ఆర్థిక సహాయం చేయడం ప్రారంభమైంది. కొంత మందికి ఎక్స్ గ్రేషియా అందింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 15 లక్షల మంది కార్మికులు గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రవాస భారతీయుల పాత్ర ముఖ్యంగా... గల్ఫ్ దేశాలలోని వలస కార్మికుల పాత్ర మరువలేనిది.ఇటీవల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుని, ఉత్తర్వులు జారీచేసింది. గల్ఫ్ బాధితులకు ప్రత్యేక ప్రజా వాణి, విజ్ఞప్తుల స్వీకరణ, పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నది. ఎన్నారై పాలసీ (ప్రవాసీ విధానం) ఏర్పాటు చేయాలని, ఆరోగ్య బీమా, జీవిత బీమా, ప్రమాద బీమా, పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని గల్ఫ్ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

## పర్యావరణం- సామాజిక బాధ్యత

అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ అనేది ఒక దేశం లేదా సంస్థ తన ఆర్థిక లాభం కోసం సహజ వనరులను దోచుకోవడం, దుర్వినియోగం చేయడం. ఇది ప్రధానంగా అడవుల నరికివేత, ఖనిజ సంపదను పెద్ద స్థాయిలో తవ్వుకోవడం, నీటి వనరులను అతిగా వినియోగించడం వంటి రూపాలలో ఉంటుంది. ఈ దోపిడీ వల్ల స్థానిక జీవజాలం, స్థానిక జనాభా తీవ్రంగా ప్రభావితం అవుతుంది. తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు లేదా అభివృద్ధి చెందుతున్న దేశాలు, తమ పర్యావరణం మరియు వనరులను పరిరక్షించడానికి తగిన విధానాలను అనుసరించలేక పోతున్నాయి. ఇది ఆ దేశాల పర్యావరణాన్ని తీవ్ర స్థాయిలో నాశనం చేస్తోంది. ప్రపంచం మొత్తం పర్యావరణ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. గ్లోబల్ వార్మింగ్, వాయు కాలుష్యం, నీటి ప్రదూషణ, జీవవైవిధ్యం నష్టం వంటి అనేక సమస్యలు మన జీవన విధానాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ సమస్యలకు ప్రధాన కారణం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పర్యావరణ దోపిడీ. ఒక దేశం లేదా సంస్థ తన ఆర్థిక ప్రయోజనాల కోసం ఇతర దేశాల సహజ వనరులను దోపిడీ చేయడం, తద్వారా స్థానిక ప్రజల జీవన విధానాలపై ప్రతికూల ప్రభావం చూపడం, పర్యావరణ దోపిడీకి ఉదాహరణలుగా చెప్పవచ్చు. ఈ సమస్యను అరికట్టేందుకు మరియు పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్ట దినాన్ని పాటిస్తారు. ఈ సందర్భంలో అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ అంటే ఏమిటి, దాని ప్రభావాలు, నివారణ చర్యలు, మన బాధ్యతలు వంటి అంశాలను పరిశీలించడం అవసరం. అడవుల నరికివేత, భారీ పరిశ్రమల నెలకొల్పటం, రసాయనాల వాడకం వంటివి అనేక జంతువుల, వృక్షజాలం నివాసాలను ధ్వంసం చేస్తాయి. వీటి వల్ల అనేక జీవజాతులు అంతరించి పోతాయి. జీవవైవిధ్యం కనుమరుగవడం వల్ల పర్యావరణ సమతుల్యతలో గణనీయమైన మార్పులు వస్తాయి.పరిశ్రమల నుంచి ఉద్గారాలు, వ్యవసాయ రసాయనాలు, మరియు ఇతర వ్యర్థ పదార్థాలు నదులు, సముద్రాలు, వాయు మండలాన్ని కలుషితం చేస్తాయి. ఇది పర్యావరణానికి మాత్రమే కాకుండా, మన ఆరోగ్యానికీ ప్రమాదకరం. దీని వలన వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, భూసమర్థవంతత తగ్గిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. వనరులను అతిగా వినియోగించడం, చెట్లను నరికివేయడం, గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను పెంచడం వలన వాతావరణంలో వేడి పెరుగుతోంది. దీని కారణంగా గ్లోబల్ వార్మింగ్ అనే సమస్య పెరిగి వాతావరణంలో అతివృష్టి, కరువు వంటి ప్రతికూల మార్పులు చోటు. చేసుకుంటున్నాయి. వాతావరణ మార్పు వల్ల వరదలు, కరువులు, అగ్ని ప్రమాదాలు వంటి సహజ వైపరీత్యాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. ఈ ప్రక్రియలతో పర్యావరణ నాశనం తక్షణమే కనిపించక పోయినా, దీర్ఘకాలంలో వీటి ప్రతికూల ప్రభావం పెద్ద స్థాయిలో ఉంటుంది. కాలుష్యం వల్ల మన ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడతాయి. వాయు కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు, నీటి కాలుష్యం వల్ల నీటి ద్వారా వ్యాప్తిచెందే వ్యాధులు ప్రబలుతున్నాయి. శరీరంలో విష పదార్థాలు చేరటం వల్ల కేన్సర్, జన్యు వ్యాధులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కూడా ఉత్పన్నం అవుతున్నాయి. అంతర్జాతీయ పర్యావరణ దోపిడీని అరికట్టడానికి ప్రయత్నాలు జరిగాయి. పర్యావరణ పరిరక్షణ కోసం పలు అంతర్జాతీయ ఒప్పందాలు కుదిరాయి. టోక్యో ప్రోటోకాల్, పారిస్ ఒప్పందం వంటి ఒప్పందాలు ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు దేశాలు ఒక ప్రణాళికను అనుసరిస్తున్నాయి. ఈ ఒప్పందాలు పర్యావరణ పరిరక్షణకు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందిస్తున్నాయి.ప్రతి దేశం పర్యావరణ పరిరక్షణ కోసం స్వంత చట్టాలను రూపొందిస్తోంది. వనరులను అధికంగా వినియోగించే సంస్థలపై నియంత్రణ విధించేలా చట్టాలు అమలు చేస్తున్నాయి. కాలుష్య నియంత్రణ, వనరుల పరిరక్షణ, రక్షణాత్మక చర్యలు తీసుకునేలా ప్రభుత్వాలు చట్టాలను రూపొందిస్తున్నాయి. పర్యావరణ అవగాహన కార్యక్రమాలు: పర్యావరణ పరిరక్షణపై ప్రజలలో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు మరియు ఇతర సంస్థలు జాగృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. పర్యావరణ సమస్యలను ప్రజలకు వివరించడం, అవగాహన కల్పించడం వల్ల ప్రజలు తమ జీవనశైలిని సవరించు కోవడానికి ఆసక్తి చూపిస్తారు. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా సౌరశక్తి, పవనశక్తి వంటి పునరుత్పాదక ఇంధనాలను వినియోగించడాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఈ వనరులు పర్యావరణానికి హానికరమైన కర్బన ఉద్గారాలను తగ్గించడంలో సహాయ. పడతాయి. ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణలో తన వంతు బాధ్యతను నిర్వర్తించాలి. వాహనాలను తక్కువగా వినియోగించడం, పునర్వినియోగ పదార్థాలు ఉపయోగించడం, నీటి వనరులను ఆదా చేయడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చు. పర్యావరణానికి మేలు చేసే మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం ద్వారా వాయు కాలుష్యం తగ్గించవచ్చు.పర్యావరణానికి హాని కలిగించని ఉత్పత్తులను ఎంచుకోవడం, ప్లాస్టిక్ వంటి పదార్థాల వాడకాన్ని తగ్గించడం, మన పరిసరాల్లోని వారికి పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించడం చేపట్టాలి. అంతర్జాతీయ పర్యావరణ దోపిడీ ఒక తీవ్రమైన సమస్యగా మనముందుంది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వాలు, సంస్థలు, మరియు ప్రజలు కలిసి కృషి చేయాలి. పర్యావరణాన్ని కాపాడడంలో ప్రతి ఒక్కరి బాధ్యత అత్యంత కీలకం. మనం పర్యావరణాన్ని కాపాడుకుంటేనే భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన జీవనం అందించగలుగుతాం.

# నడిచే విజ్ఞాన సర్వస్వం

కపిలవాయి లింగమూర్తి (మార్చి 31, 1928 నవంబర్ 6, 2018) పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత, సాహితీ పరిశోధకుడు. పద్య రచనతో ఆయన ప్రస్థానం ఆరంభమైనా కథా రచన, విమర్శ ప్రక్రియతో వెలుగులోకి వచ్చారు. జానపద సాహిత్యం, పాలమూరు జిల్లా లోని దేవాలయాలపై విస్తృత పరిశోధనలు చేశాడు. 70 కి పైగా పుస్తకాలు రచించాడు. ఈయనకు కవి కేసరి అనే బిరుదు ఉంది. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తెలుగు విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేటు అందుకున్న తొలివ్యక్తి కపిలవాయి లింగమూర్తి.ఆయన అచ్చంపేట తాలుకా, బల్మూర్ మండలం, జినుకుంటలో మాణిక్యమ్మ, వెంకటాచలం దంపతులకు మార్చి 31, 1928కు సరియైన ప్రభవ నామ సంవత్సరం మాఘ శుద్ధ నవమి నాడు జన్మించారు. ఆయనకు రెండున్నరేళ్ళ వయసులో తండ్రి మృతి చెందడంతో మేనమామ పెద లక్ష్మయ్య దగ్గర పెరిగారు. పాఠశాల విద్యను ఉర్దూ మాధ్యమంలో పూర్తి చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్ పరీక్షలు రాసి తెలుగులో విశారద ప్రమాణ పత్రాన్ని సంపాదించారు. అనంతరం ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి ఎం.ఏ. (తెలుగు) పట్టా పొంది 1954లో నాగర్‌కర్నూల్ జాతీయోద్యమ పాఠశాలలో తెలుగు పండితునిగా చేరారు. ఆ తర్వాత 1972 లో పాలెం శ్రీవేంకటేశ్వర ప్రాచ్య డిగ్రీ కళాశాలలో ఉపన్యాసకుడుగా చేరి దశాబ్దం పాటు సేవలందించి 1983లో ఉద్యోగ విరమణ పొందారు. లింగమూర్తి నడిచే విజ్ఞాన సర్వస్వంగా పేరుపొందారు. పలుగ్రంథాలు, పరిశోధనలు రచించి సాహితీవేత్తగా పేరుపొందాడు. కపిలవాయికి తెలుగు విశ్వవిద్యాలయం 26.8.2014 న గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. 30.08.2014 రోజున విశ్వవిద్యాలయం 13వ స్నాత కోత్సవంలో చాన్సలర్, రాష్ట్ర గవర్నర్ నరసింహన్ ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను అందించారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగు యూనివర్సిటీ నుంచి తొలి గౌరవ డాక్టరేట్ పొందిన వ్యక్తిగా కపిలవాయికి ఈ ఘనత దక్కింది. 1954 నుంచి 1983లో పదవీ విరమణ పొందే వరకు నాగర్‌కర్నూల్ లోని జాతీయోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేసి, అక్కడే స్థిరపడ్డారు. అనేక స్థలచరిత్రలు, దేవాలయాల కథలకు ఆయన ప్రాణంపోశారు. మొత్తం 70 రచనలు ముద్రితమయ్యాయి. 11రచనలు ద్విముద్రితాలు, 25 రచనలు ముద్రించాల్సి ఉంది.సమైక్యరాష్ట్రంలో తెలంగాణ కవులు, సాహితీ వేత్తలకు అన్యాయం జరిగింది. జీవోలు తెలుగులో రావాలి. పాఠశాలల్లో తెలుగు బోధించాలి అని సూచనలు చేశారు. ఆయన శతాధిక రచనలు చేశాడు. కపిలవాయి లింగమూర్తి కావ్యాలు, గీతాలు, శతకాలు, వచన సాహిత్యం, స్థల చరిత్రలు, బాల సాహిత్యం మొదలగు వివిధ సాహిత్య ప్రక్రియలలో రచనలు చేశారు. ఈ రచనలపై పలువురు విద్యార్థులు పరిశోధనలు చేస్తున్నారు. ఇప్పటికి వీరి రచనలపై వివిధ విశ్వ విద్యాలయాలలో ఆరు సిద్ధాంత గ్రంథాలు రూపొందినవి. 1992లో కవితా కళానిధి, పరిశోధనా పంచానన, 1996లో కవికేసరి, 2005లో వేదాంత విశారద,2010లో గురు శిరోమణి, 2012లో సాహిత్య స్వర్ణ సౌరభ కేసరి, సాహితీ విరాణ్మూర్తి తదితర బిరుదులు, సత్కారాలు పొందారు. కపిలవాయి లింగమూర్తికి సాహిత్య రంగంలో చేసిన విశేషకృషికి గుర్తింపుగా రాష్ట్ర స్థాయిలో అనేక సందర్భాలలో సన్మానాలు జరిగాయి. 1983లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వీరిని సన్మానించారు. తరువాత నారా చంద్రబాబు నాయుడు, వై.యస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రులుగా ఉన్నకాలం లోనూ వారిచే సన్మానాలు పొందారు. తెలంగాణ రాష్ట్ర సమితి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆయనను సన్మానించారు. నలుగురు ముఖ్యంత్రులచే సన్మానింపబడిన ఏకైక తెలుగు కవి, పరిశోధకులు కపిలవాయి లింగమూర్తి. ఇంకా తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిభాపురస్కారం, బూర్గుల రామకృష్ణారావు ప్రతిభా పురస్కారం, బ్రౌన్ సాహిత్య పురస్కారం, నోరి నరసింహశాస్త్రి పురస్కారం, కందుకూరి రుద్రకవి పురస్కారం, పులికంటి సాహితీ పురస్కారం, బి.ఎన్.శాస్త్రి స్మారక పురస్కారం మొదలైన ఎన్నో సత్కారాలను పొందాడు. వెన్నెల సాహిత్య అకాడమీ కపిలవాయి లింగమూర్తి జీవితం, సాహిత్య సృజన, పరిశోధనలపై కవితా కళానిధి కపిలవాయి లింగమూర్తి పేరుతో ఓ డాక్యుమెంటరీని రూపొందించింది. దీనికి 2011లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తమ రెండో డాక్యుమెంటరీ చిత్రంగా నంది అవార్డును ప్రకటించింది.

## కులగణనతోనే బీసీలకు సామాజిక న్యాయం

వెనుకబడిన తరగతుల సంక్షేమం విషయంలో కులగణన అనేది కీలకమైన అంశం. వెనుకబడిన తరగతుల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అందించడానికి కులగణన ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు, బీసీ వర్గాల మేలు కోసం కొత్త పథకాల రూపకల్పనకు సైతం కులగణన దోహదపడుతుంది. మన దేశంలో పెద్ద సంఖ్యలో ఉన్న వెనుకబడిన తరగతులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రయోజనాలు జరగాలన్నా కులాలవారీగా జనాభాను లెక్కించి తీరాల్సిన అవసరం ఉంది. బీసీల నాయకత్వంలో నడిచే ప్రధాన రాజకీయ పార్టీలు చాలా కాలంగా ఈ డిమాండ్ చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఓబీసీలకు మేలు జరిగే విధంగా తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకోవడం ఎంతైనా అభినందనీయం. కులగణనతో రాజకీయ ప్రత్యర్థులపై సమరానికి సన్నద్ధమైంది తెలంగాణ సర్కార్. దాదాపు ఏడాది కిందట తెలంగాణ ఎన్నికల ప్రచార సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణన అంశాన్ని ప్రస్తావించారు. కులగణనతోనే సమాజంలో అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే కులగణనకు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకుంది. నిజంగా ఇది శుభ పరిణామమే. ఆర్థిక, సామాజిక అసమానతలకు అడ్డుకట్ట వేయడంలో కులగణన ఎంతగానో తోడ్పడుతుంది. దేశంలోనే తొలిసారి కులగణన నిర్వహించి సెహభాష్ అనిపించుకున్నారు బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్. సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్ అంటూ గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వ పెద్దలు చేతులెత్తేసిన కులగణన సర్వేను తమ స్వంత రాష్ట్రంలో నితీశ్ కుమార్ విజయవంతగా చేపట్టారు. మొత్తం రెండు దశల్లో కులగణన ప్రక్రియను నితీశ్ కుమార్ పూర్తి చేశారు. బీజేపీ అసాధ్యమనుకున్నదానిని నితీశ్ కుమార్ సుసాధ్యం చేసి చూపించారు. యావత్ భారతదేశానికి బీహార్‌ను ఒక రోల్ మోడల్‌గా ఆయన తీర్చిదిద్దారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా ఒత్తిడి పెరిగింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పలువురు బీసీ సంఘం నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. తెలంగాణలోనూ కులగణన చేపట్టాలని కోరారు. బీసీ సంఘాల నేతల విజ్ఞప్తికి రేవంత్ సానుకూలంగా స్పందించారు. ఇప్పుడు కులగణనపై రేవంత్ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. వెనుకబడిన తరగతుల ప్రయోజనాల దృష్టితో చూస్తే, కులగణన అనేది చాలా ముఖ్యమైన అంశం. వెనుకబడిన తరగతుల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అందించడానికి కులగణన ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు, వెనుకబడిన తరగతుల మేలు కోసం కొత్త పథకాల రూపకల్పనకు సైతం కులగణన దోహదపడుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లలో కూడా బీసీ వర్గాలకు కులగణన సహాయపడుతుంది. వాస్తవానికి దేశంలో పెద్ద సంఖ్యలో ఉన్న వెనుకబడిన తరగతులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రయోజనాలు జరగాలన్నా కులాలవారీగా జనాభాను లెక్కించి తీరాల్సిన అవసరం ఉంది.

బీసీల నాయకత్వంలో నడిచే ప్రధాన రాజకీయ పార్టీలు చాలా కాలంగా ఈ డిమాండ్ చేస్తున్నాయి. కులాలవారీగా లెక్కలు స్పష్టంగా లేనట్లయితే తమ మేలు కోసం తీసుకువచ్చే చట్టాల అమలులో తీవ్ర ఇబ్బందులు ఉంటాయని బీసీ వర్గాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశ జనాభాలో కులపరంగా, ఆర్థికంగా, చదువుపరంగా వెనుకబడిన కులాలు 52 శాతం ఉంటారన్నది ఒక అంచనా. వీరికి కేంద్ర ప్రభుత్వ, పబ్లిక్ రంగ సంస్థల ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మండల్ కమిషన్ గతంలోనే సిఫార్సు చేసింది. 1931లో చివరిసారిగా జరిగిన కులగణన వివరాలను ఓబీసీల గుర్తింపునకు ప్రాతిపదికగా తీసుకుంది. అప్పటి నుంచి దేశంలో వివిధ వెనుకబడిన తరగతులు ఎంత శాతం ఉన్నాయనే విషయాన్ని కచ్చితంగా లెక్కగట్టాలనే డిమాండ్ బలంపుంజుకొంది. అయినా 2001, 2011 లో జరిగిన జనగణనలో కులాల వారీగా లెక్కలు తీయడానికి కేంద్రం అంగీకరించలేదు. దేశవ్యాప్తంగా కులగణన జరగకపోవడంతో వెనుకబడిన తరగతులు నష్టపోతున్నాయి. కులాలవారీ జనాభా లెక్కలపై స్పష్టత లేకపోవడమే ఇందుకు కారణం. బీసీ జనాభాకు చెందిన లెక్కల వివరాలు లేకపోవడంతో రిజర్వేషన్ల శాతం నిర్ణయించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. బీసీ జనాభా లెక్కలు స్పష్టంగా లేకపోవడం వల్లనే సుప్రీంకోర్టు, హైకోర్టులు రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించడాన్ని కొట్టి వేస్తున్నాయి. జనాభా లెక్కలు సమగ్రంగా లేకపోవడంతో రిజర్వేషన్లను ఏ మేరకు నిర్ణయించాలనే అంశంపై బీసీ కమిషన్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో వెనుకబడిన తరగతులకు ప్రయోజనాలు కలిగే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాల్సిన అవసరం ఉంది. 1931 తర్వాత ఎస్సీ, ఎస్టీ మినహా కులాలవారీగా జనగణన చేపట్టనే లేదు. ఏదిఏమైనా వెనుకబడిన తరగతుల జనాభాపై ఇప్పటివరకు అంచనాలే తప్ప ఒక స్పష్టత అంటూ లేదు. దీంతో మొత్తం జనాభాలో ఓబీసీల శాతం ఎంత అనేది ఒక అంచనాగానే మిగిలిపోతోంది. ఈ పరిస్థితుల్లో ఓబీసీలకు మేలు జరిగే విధంగా తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకోవడం ఎంతైనా అభినందనీయం.

## ఘనంగా నాగుల చవితి



నల్గొండ ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నాగుల చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. వేకువజామునే మహిళ భక్తులు పుట్టలలో పాలు పోసి మొక్కులు తీర్చుకుంటున్నారు. పుట్టలో పాలు పోసెందుకు భక్తులు క్యూ కట్టారు. దీంతో.. పలు దేవాలయాల్లో భక్తుల రద్దీతో సందడి వాతావరణం నెలకొంది.

# రుషికొండ భవనాలపై ప్రజల సలహాలు



విశాఖపట్టణం, నవంబర్ 5, విశాఖ పర్యటనలో రుషికొండ కట్టడాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు..విలాసాల కోసం పర్యావరణాన్ని విధ్వంసం చేసి ప్యాలెస్ కట్టుకున్నారని మండిపడ్డారు. రాజులు, చక్రవర్తులు కూడా ఇలాంటి భవనాలు నిర్మించుకోలేదన్న ముఖ్యమంత్రి?వందల కోట్ల ప్రజాధనంతో వ్యక్తిగత విలాసాల కోసం కట్టిన ఈ భవనాలను ఎలా ఉపయోగించుకోవాలో ఆలోచిస్తున్నామన్నారు. ఈ మేరకు సలహాలు-సూచనలను ఇవ్వాలంటూ ప్రజలకు సూచించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.500 కోట్లు ఖర్చు చేసి రుషికొండపై ఏడు బ్లాక్‌ల్లో భవనాలు నిర్మించారు. అయితే జగన్ ప్రభుత్వం ఓటమి పాలవడంతో..ఈ భారీ భవనాలు చర్చనీయాంశమయ్యాయి. గత నాలుగు నెలలుగా ఇక్కడి భవనాలు, ఉద్యానవనాల నిర్వహణ, విద్యుత్ వినియోగం కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేస్తోంది ప్రభుత్వం. దీంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుండడంతో.. దీనిపై ఒక నిర్ణయానికి రావాలని భావిస్తోంది ఏపీ ప్రభుత్వం.మరోవైపు రుషికొండ భవనాలను ఏపీ రాష్ట్ర మ్యూజియంగా మార్చాలంటోంది..బుద్దిస్ట్ మాన్యుమెంట్స్ ప్రొటక్షన్ కమిటీ. ఉత్తరాంధ్రలో లభించిన బౌద్ధ అవశేషాలను భవనాల్లో ప్రదర్శనకు ఉంచాలని చెబుతోంది. జాతీయ-అంతర్జాతీయ సెమినార్ల కోసం పరిశోధకులకు కావలసిన సాంకేతిక సౌకర్యాలు కల్పించేలా భవవాలను వాడుకోవాలని ప్రభుత్వానికి ఆ సంస్థ సూచిస్తోంది.గతంలో ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం కోసం రుషికొండలో భవనాలను నిర్మించినట్టు ప్రచారం జరిగింది. అయితే జగన్ ప్రభుత్వం ఓటమిపాలవడంతో.. ఇప్పుడు వాటిని కూటమి సర్కార్ ఎలా ఉపయోగించుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు రుషికొండలో భవనాలను చూసి ఆశ్చర్యపోతున్న చంద్రబాబు.. అమరావతిలో అలాంటి భవనాలు ఎందుకు కట్టలేకపోయారని ప్రశ్నిస్తోంది..వైసీపీ. రుషికొండలో నిర్మించిన అద్భుతమైన కట్టడాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆ పార్టీ మండిపడుతోంది.నిర్వహణపరంగా చూస్తే రుషికొండ భవనాలు ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో.. ఈ భవనాలను ఏం చేయాలి? ఏ విధంగా ఉపయోగించాలి? అనే విషయాలపై ప్రభుత్వం ప్రస్తుతం దృష్టిపెట్టింది. మరోవైపు భవనంపై వివిధ సంఘాలు పలు సూచనలను ప్రభుత్వం ముందు ఉంచుతున్నాయి. మరి దీనిపై కూటమి సర్కారు ఏ విధంగా ముందుకు వెళ్తుందో చూడాలి

6 నెలల నుంచి నిరుపయోగం

ఈ ప్యాలెస్‌ల కంటే ముందు.. ఈ రిషికొండపై హరిత రిసార్ట్స్ ఉండేది. ప్రభుత్వానికి లక్షల్లో ఆదాయం తెచ్చిపెడుతున్న రిసార్ట్స్‌ని కూల్చేసి.. కొండను తొలిచి.. 22 ఎకరాలను చదును చేసి.. ఈ భారీ నిర్మాణాలను చేపట్టారు. ఈ ప్యాలెస్ కోసం టూరిజం శాఖకు చెందిన కాటేజీలను కూల్చడమే కాదు.. దీనికి పర్యావరణ అనుమతులు కూడా తీసుకోలేదని వాదనలు ఉన్నాయి. నాలుగున్నర ఎకరాల్లో భారీ భవనాలు నిర్మించారు. ఐదు ఎకరాల్లో వందలాది మొక్కలతో.. ల్యాండ్ స్కేపింగ్, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టారు. ఈ నిర్మాణాలు జరుగుతున్న సమయంలో.. సెవెన్ స్టార్ హోటల్, కన్వెన్షన్ సెంటర్, కాటేజీలు నిర్మిస్తున్నామని మభ్య పెట్టారు. కానీ.. ఐదు బ్లాకుల్లో బెడ్ రూంలు, డైనింగ్, లివింగ్ రూమ్స్, మీటింగ్ హాల్స్ నిర్మించారు. రాజభవనంలా.. విశాలంగా, విలాసవంతంగా ఈ ప్యాలెస్‌లను తీర్చిదిద్దారు. మాయాబజార్ సినిమాలోని మయసభను తలపించేలా పెద్దపెద్ద గదులు, హాల్స్, ఫర్నీచర్‌తో నింపేశారు. పైగా.. ప్రతి నెలా లక్షల రూపాయలు మెయింటెనెన్స్ కోసం ఖర్చవుతుండటం.. అదనపు భారంగా మారింది. ఇప్పటివరకు ఒక్క విద్యుత్ శాఖకే.. 85 లక్షల కరెంటు బిల్లులు చెల్లించారట. దీనికితోడు.. గార్డెన్ మెయింటెనెన్స్, ఈ ప్యాలెస్‌కు సెక్యూరిటీ, రోజూ పనిచేసే సిబ్బందికి జీతాలు.. ఇలా నెలకు లక్షల్లో చెల్లించాల్సి వస్తోందని చెబుతున్నారు.ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ ప్రాజెక్టులు కోసం 400కోట్లు ఖర్చు పెట్టలేదు కానీ రుషికొండ కోసం 420 కోట్లు పెట్టారన్నారు. ప్రజా కోర్టులో రుషికొండలో జరిగిన నేరంపై చర్చ జరగాలన్నారు. ఇక్కడ విలాసవంతమైన భవనాలు చూసి మైండ్ బ్లాంక్ అయిందన్నారు. పర్యాటక శాఖకు కూడా రుషికొండ కాస్ట్లీ ఎఫైర్ అయ్యిందన్నారు. రుషికొండ కోసం ప్రజాస్వామ్యం భారీ మూల్యం చెల్లించిందన్నారు. రుషికొండ చర్చ అవసరం లేదు శిక్ష మిగిలిందన్నారు.ఈ వ్యవహారంలోనే సర్వత్రా విమర్శలు రావడంతో పర్యాటక భవనాలని తొలుత ప్రచారం చేసిన వైసీపీ నేతలు తర్వాత పరిపాలన భవనాలని ప్లేట్ మార్చేశారు. కానీ ఇప్పటికీ కూడా వైసీపీ నేతలు ఈ భవనాల వ్యవహారంలో మాట్లాడుతున్న వ్యాఖ్యలు ప్రజలను సైతం అయోమయనికి గురి చేస్తున్నాయి. రుషికొండలో జగన్మోహన్ రెడ్డి నిర్మించిన భవనాలు చూసి చంద్రబాబు ఆశ్చర్య పోతున్నారని ఆయన సెటైర్లు వేశారు. ఇలాంటి భవనాలు అమరావతిలో తామెందుకు కట్టలేకపోయామో అని చంద్రబాబు ఆలోచించాలని అన్నారు అంబటి.రిషికొండ ప్యాలెస్‌కు సంబంధించి కూటమి నేతలు.. ప్రజాధనాన్ని వృధా చేశారని.. ఆ భావనలను సొంత అవసరాల కోసం మాజీ సీఎం నిర్మించారని చెబుతున్నారు. మరోవైపు వైసీపీ నేతలు మాత్రం రుషికొండలో ఉన్నవి ప్రభుత్వ భవనాలే. ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు అంటూ వ్యాఖ్యానిస్తున్నారు. విశాఖపట్నానికి గత ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యం దృష్టిలో ఉంచుకుని ఈ భవనాలను నిర్మించారని చెబుతున్నారు. వాటిని ఎలా వినియోగించుకోవాలన్నది ప్రభుత్వం ఇష్టమంటున్నారు. ఇరు వర్గాల వైఖరి ఎలా ఉన్నప్పటికీ భారీ మొత్తంతో నిర్మించిన భవనాలు నిరుపయోగంగా ఉండడం పట్ల ప్రజలు సైతం పెదవి విరుస్తున్నారు.

# 11వ తేదీ.... 11 గంటలకు.. 11 మంది వస్తారా... 11వ తేదీ.... 11 గంటలకు.. 11 మంది వస్తారా...




విజయవాడ, నవంబర్ 5, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలను జనవరి పదకొండో తేదీ నుంచి జరగనున్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టనున్నారు. ఇప్పటికే బడ్జెట్ కసరత్తు పూర్తయింది. అయితే ఇప్పుడు ఖరారు చేసిన తేదీ , సమయం మాత్రం యాధృచ్చికంగా ఉన్నా.. అవి వైసీపీని సోషల్ మీడియాలో ట్రోల్ చేసేలా ఉండటం వైరల్ గా మారింది. వైసీపీకి పదకొండు మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అందుకే పదకొండు పేరుతో సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తూ ఉంటారు టీడీపీ , జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన సోషల్ మీడియా కార్యకర్తలు. తాజాగా ఏపీ అసెంబ్లీ సమావేశాల తేదీలను ఖరారు చేశారు. అన్ని పదొకొండు వచ్చేలా ఖరారు చేశారు. పదకొండో తేదీన.. పదకొండు గంటలకు అసెంబ్లీ ప్రారంబమవుతుంది. వెంటనే బడ్జెట్ ప్రవేశ పెడతారు. అంటే పదకొండు గంటలకే బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ సమావేశాలను పదకొండు రోజుల పాటు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లుగా అధికారవర్గాలు చెబుతున్నాయి. మమాలుగా అయితే బీఏసీ సమావేశంలో ఖరారు చేశారు. సాధారణంగా ప్రధాన ప్రతిపక్షం కూడా లేనందున ప్రభుత్వం చెప్పినట్లుగానే అసెంబ్లీ జరుగుతుంది కాబట్టి.. అనుకుంటే పదకొండు రోజులే జరుగుతుంది. అంతకు మించి నవంబర్‌లో నెలలో జరుగుతున్న సమావేశాలు కావడంతో పదకొండో నెల.. పదకొండో తేదీ.. పదకొండు గంటలు.. పదకొండు రోజులు.. మరి ఆ పదకొండు మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వస్తారా అని ట్రోల్ చేస్తున్నారు. వైసీపీకి ఉన్న పదకొండు మంది ఎమ్మెల్యేల గురించి ఇలా ప్రస్తావిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలా వద్దా అన్నదానిపై ఇంకా వైసీపీ ఎలాంటి నిర్ణయం ప్రకటించలేదు. ప్రధాన ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని జగన్ గతంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడికి లేఖ రాశారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత వైసీపీ నేతలు అసెంబ్లీ వైపు రాలేదు. జగన్ అసెంబ్లీకి వస్తే గతంలో టీడీపీ అధినేత చంద్రబాబును అవమానించినట్లుగా అవమానిస్తారని.. ఎదురుదాడి చేయడానికి సరైన సంఖ్యా బలం లేకపోవడంతో పరిస్థితి దారుణంగా ఉంటుందని వైసీపీ వర్గాలనుకుంటున్నాయి. అందుకే అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ హాజరయ్యేది కష్టమని అంచనా వేస్తున్నారు. అసెంబ్లీకి రాక మందే ఇలా పదకొండు పేరుతో ట్రోల్ చేస్తున్నారని.. ఇక సభకు హాజరయితే పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పాల్సిన పని లేదంటున్నారు. అయితే ఈ అంశంపై వైసీపీ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

# ఏపీలో కరెంట్ షాక్ తప్పదా...

గుంటూరు, నవంబర్ 5,ఏపీ ప్రజలపై విద్యుత్ భారం పడనుంది. విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు డిస్కమ్ లు ఈఆర్సీకి ప్రతిపాదనలు పంపాయి. ఈ ప్రతిపాదనలను ఈఆర్సీ బహిర్గతం చేసింది. విద్యుత్ ఛార్జీల పెంపుపై ఈ నెల 19లోపు అభ్యంతరాలు తెలపాలని కోరింది.ఏపీ ప్రజలకు కూటమి సర్కార్ కరెంట్ ఛార్జీల షాక్ ఇవ్వనుంది. విద్యుత్ ఛార్జీల పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సమాచారం. అధికార పార్టీలు గత ప్రభుత్వం వైఫల్యం వల్ల విద్యుత్ ఛార్జీలు పెంచాల్సి వస్తుందని అంటున్నాయి. ప్రతిపక్ష వైసీపీ మాత్రం కూటమి ప్రభుత్వం బాదుడు మొదలుపెట్టిందని ఆరోపిస్తుంది.ప్రజలకు విద్యుత్ భారం పడనుంది. రాష్ట్రంలో ట్రూ అప్ ఛార్జీలు పెంచనున్నట్లు తెలుస్తోంది. ఇంధన సర్దుబాటు ఛార్జీల కింద డిస్కమ్‌లు రూ. 11,826 కోట్ల ప్రతిపాదనలను ఏపీఈఆర్సీకి పంపినట్లు సమాచారం. 2023-24 సంవత్సరానికి సంబంధించి ఛార్జీల పెంపు ప్రతిపాదనలు డిస్కమ్ లు ఈఆర్‌సీకి పంపాయి. ఈ ప్రతిపాదనలపై ఈ నెల 19వ తేదీలోపు లిఖిత పూర్వక అభ్యంతరాలు తెలియజేయాలని ఏపీఈఆర్‌సీ కోరింది. అయితే 2022-23 సంవత్సరానికి ఇంధన సర్దుబాటు పేరుతో రూ. 6200 కోట్లకు ఈఆర్‌సీ ఆమోదం తెలిపింది. బాదుడే బాదుడు అంటూ గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన కూటమి పార్టీలు అధికారంలోకి రాగానే విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నాయని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. విద్యుత్ ఛార్జీల పెంపుపై వామపక్షాలు, విద్యుత్ వినియోగాదారుల సంఘాలు ఆందోళన చేస్తున్నాయి.అధిక ధరలతో ఒక వైపు, ఆదాయాలు తరిగిపోయి మరో వైపు సతమతమవున్న ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం తాజాగా 11 వేల కోట్ల రూపాయలు, గతంలో రూ.6 వేల కోట్లు మొత్తం రూ.17 వేల కోట్ల ట్రూ అప్ ఛార్జీల భారం వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం ఓ ప్రకటన తెలిపింది. ప్రభుత్వం వెంటనే ఆ ప్రతిపాదనను ఉపసంహరించాలని డిమాండ్ చేసింది. 2023-24 సంవత్సరానికి ఈఖఖఅం ఛార్జీల పేరిట ట్రూ అప్ ఛార్జీలు పెంపు ప్రతిపాదిస్తూ మూడు విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కమ్ లు) సోమవారం నోటిఫికేషన్లు ఇచ్చాయి. ఇటీవల వేసిన రూ. 6,072 కోట్ల ట్రూ అప్ భారం ఇంకా అమలులోకి రాక ముందే అంతకు రెట్టింపు భారాన్ని ప్రజలపై మోపడం దారుణమని సీపీఎం మండిపడింది. మొత్తం కలిపి 17 వేల కోట్ల రూపాయల భారం ప్రజలపై మోపడం సరికాదంది. తాజా ప్రతిపాదనలో యూనిట్ విద్యుత్ కు గరిష్టంగా రెండున్నర రూపాయలు వడ్డిస్తున్నారని ఆరోపించింది."నిరుపేద గృహస్తులు యూనిట్ కి చెల్లించే 1.90 పైసలకు ఇది 130 శాతం అధికం. డిస్కముల ప్రకటనలో మొత్తం ఎంత భారం వేశారో, అది ఎందుకు అవసరం అయ్యిందో కనీసం ఒక్క వాక్యం కూడా ఇవ్వకపోవడం ప్రజలను మోసగించడమే. ఉన్న ప్రభుత్వ జెన్కో ప్లాంట్ల నుంచి కరెంటు తీసుకోకుండా అధిక ధరలకు ఓపెన్ మార్కెట్ లో కొనుగోలు చేయడం ఇందుకు ముఖ్య కారణం. ప్రైవేట్ కంపెనీలకు అడ్డగోలుగా చెల్లింపులు చేయడం మరోకారణం. ప్రభుత్వాల తప్పుడు విధానాలు, అవినీతి, అక్రమాలకు ప్రజలను బలి చేయడం తగదు. ప్రభుత్వం చేసిన తప్పులకు ప్రజలు భారాలు మోయాలనడం అసంబద్ధం. మోసపూరితమైన ట్రూ అప్ విధానాన్ని రద్దు చేయాలని, మొత్తం 17 వేల కోట్ల రూపాయల ట్రూఅప్ భారాన్ని ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం"-సీపీఎం రాష్ట్ర కమిటీ

# టీడీపీలో వక్ఫ్ బిల్లు రచ్చ

కడప, నవంబర్ 5, కడప జిల్లాకు చెందిన నవాబ్ జాన్ అలియాస్ అమీర్ బాబు అనే టీడీపీ ?నేత ఢిల్లీలో జరిగిన ఓ ముస్లిం సంస్థ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ సవరణ బిల్లును తమ పార్టీ వ్యతిరేకిస్తుందని, సీఎం చంద్రబాబు సైతం దీనికి మద్దతు తెలపడం లేదని నవాబ్ జాన్ వ్యాఖ్యానించారు. వక్ఫ్ సవరణ బిల్లును తీసుకురావడానికి అనుమతించబోమని తెలిపారు. చంద్రబాబు నాయుడు సెక్యులర్ మైండ్ ఉన్న వ్యక్తి అని, ఆయన హిందువులను, ముస్లింలను ఒకే కోణంలో చూస్తారన్నారు. నవాబ్ జాన్ మాటలు నేషనల్ మీడియాలో హైలెట్ అయ్యాయి. టీడీపీ తరపున వకాల్తా పుచ్చుని వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకం అంటూ కీలక ప్రకటన చేసిన నవాబ్ జాన్ ఎవరో చాలా మందికి ముందుగా తెలియలేదు. అసలు తెలుగుదేశం పార్టీలో అలాంటి పేరుతో ఎవరూ ప్రముఖ నేత లేదు. కనీసం ఓ మాదిరి నేత కూడా లేరు. కానీ జాతీయ మీడియాలో ఆయన పేరుతో టీడీపీ విధాన నిర్ణయం అంటూ ప్రచారం కావడంతో ఆయన పేరు హైలెట్ అయింది. అయితే ఈ నవాబ్ జాన్ ను కడపలో అందరూ అమీర్ బాబు అని పిలుస్తారు. టీడీపీ తరపున ఒక్క సారి కడప అసెంబ్లీకి పోటీ చేశారు. ప్రస్తుతానికి టీడీపీ నుంచి ఆయనకు ఎలాంటి పదవి లేదు. నవాబ్ జాన్ అలియాస్ అమీర్ బాబుకు తెలుగుదేశం పార్టీలో ప్రస్తుతానికి ఎలాంటి పదవి లేదు. మైనార్టీ సెల్‌లోనూ ఆయన కీలకంగా లే?రు. గత ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొనలేదని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడు హఠాత్తుగా ఢిల్లీకి వెళ్లి ముస్లిం మత సమావేశంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ విధాన నిర్ణయం గురించి ప్రకటించడంతో అందరూ ఆశ్చర్యపోయారు. తెలుగుదేశం పార్టీ మాత్రం ఈ అంశంపై.. నవాబ్ జాన్ ప్రకటనపై ఇంకా ఎలాంటి స్పందన వ్యక్తం చేయలేదు. వక్ఫ్ బిల్లును టీడీపీ వ్యతిరేకిస్తున్నట్లుగా ఇప్పటి వరకూ ఒక్క సారి కూడా ప్రకటన చేయలేదు. వక్ఫ్ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెట్టినప్పుడు అందులో ప్రతిపాదించిన నలభై సవరణల విషయంలో కూడా ఎలాంటి అభ్యంతాలు వ్యక్తం చేయలేదు. వక్ఫ్ బిల్లుకు టీడీపీ సానుకూలంగానే ఉందన్న సంకేతాలు వచ్చాయి. అదే సమయంలో మరో మిత్రపక్షం జేడీయూ కూడా మద్దతుగానే ఉంది. అయితే ఆ బిల్లును విపక్ష పార్టీల డిమాండ్‌తో జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపారు. ప్రస్తుతం అది జేపీసీ దగ్గర ఉంది. తాము వ్యతరేకిస్తామని టీడీపీ కనీసం ఎలాంటి సంకేతాలు పంపలేదని అనుకోవచ్చు. ఎన్డీఏ 3.0లో టీడీపీ ప్రభుత్వం కీలకంగా ఉంది. ఓ రకంగా నిర్ణయాత్మక పాత్ర పోషిస్తోంది. ఇలాంటి సమాయంలో ఎన్డీఏ నిర్ణయాలను వ్యతిరేకిస్తే కేంద్రం బలహీనంగా ఉంటుందన్న సంకేతాలు వస్తాయి. అందుకే టీడీపీ ఎప్పుడూ ఎన్డీఏ నిర్ణయాలను వ్యతేరిస్తున్నట్లుగా ఎలాంటి ప్రకటనలు చేయడం లేదు. మోదీ తీసుకుంటునన నిర్ణయాలను చంద్రబాబు సమర్థిస్తున్నారు. అందుకే అమీర్ బాబు అలియాస్ నవాబ్ జాన్ ప్రకటనకు అంత విలువ లేదని టీడీపీ వర్గాలంటున్నాయి.

# డ్రోన్ ట్రైనింగ్ అయితే లక్ష..

నెల్లూరు, నవంబర్ 5,సొంత ఊర్లోనే ఉంటూ మంచి జీతం పొందే అవకాశాలు చాలా తక్కువ. ఒకవేళ అవకాశం వచ్చినా.. చదువు, శిక్షణ వంటివి అవసరం. కానీ.. పదో తరగతి చదువు, 5 రోజుల శిక్షణతో.. మంచి జీతం పొందే అవకాశం వచ్చింది. దీంతో నెలకు లక్ష రూపాయల వరకు ఆదాయాన్ని పొందవచ్చు.డ్రోన్.. ఇప్పుడు ప్రతీ రంగంలో కీలకంగా మారుతోంది. విపత్తుల సమయంలో సాయం మొదలు.. రక్షణ రంగంలో సైనికులకు తోడు వరకూ.. అంతటా డ్రోన్ల వినియోగం పెరిగింది. ఇటీవల వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం ఎక్కువగా ఉంటోంది. దీంతో ఉపాధి అవకాశాలు కూడా భారీగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో.. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది.డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు స్మిత్ షా కీలక విషయాలు వెల్లడించారు. కేవలం పదో తరగతి విద్యార్హత ఉంటే, ఐదు రోజుల్లోనే శిక్షణ పూర్తి చేసుకుని సర్టిఫైడ్ డ్రోన్ పైలట్ కావచ్చని చెప్పారు. దీనికి సంబంధించి శిక్షణ పొందితే.. గ్రామంలోనే ఉంటూ వ్యవసాయ పనుల్లో డ్రోన్ సేవలను అందించడం ద్వారా నెలకు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు ఆదాయాన్ని పొందవచ్చని స్పష్టం చేశారు.

స్మిత్ షా చెప్పిన 7 అంశాలు..

1.2030 నాటికి డ్రోన్ పరిశ్రమ మార్కెట్ రూ.92,500 కోట్లకు పెరగనుంది. ఇందులో ఉత్పత్తి, సేవలు, శిక్షణ ఇతర అన్ని వాణిజ్య వ్యవహారాలూ ఉన్నాయి. రాబోయే పదేళ్లలో డ్రోన్ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్ అవుతుంది.

2.కొత్త రంగాల్లో డ్రోన్ సేవలు విస్తరించనున్నాయి. భారత సైన్యంతోనూ సమన్వయ, సన్నాహక సమావేశం ఇటీవలే జరిగింది. సైబర్ సెక్యూరిటీ వంటి వాటిలోనూ డ్రోన్లను వినియోగంలోకి తెచ్చే కసరత్తు జరుగుతోంది.

3.దేశంలో 4 వందలకు పైగా డ్రోన్ తయారీ సంస్థలు ఉన్నాయి. రెండు పెద్ద కంపెనీలు మినహా అన్నీ స్టార్టప్‌లే. కార్గో, వ్యవసాయం, రక్షణ, సర్వే- మ్యాపింగ్ వంటి ప్రధాన రంగాల్లో డ్రోన్ సేవలు అందుబాటులో ఉన్నాయి.

4.ప్రభుత్వ, అకడమిక్, ప్రైవేటువీ కలిపి దేశంలో 120 సర్టిఫైడ్ శిక్షణ సంస్థలున్నాయి.

5.కేవలం 5 రోజుల పైలట్ కోర్సు శిక్షణకు రూ.20 వేల నుంచి రూ.40 వేల మధ్య ఫీజు ఉంటుంది. డ్రోన్లను ఆన్‌లైన్‌లో ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేయాలి. వీటిని ఆపరేట్ చేసే పైలట్‌కు లైసెన్స్ కావాలి. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ఉండాలి.

6. మన దేశంలో 90 శాతం ఎయిర్‌స్పేస్ గ్రీన్‌జోన్‌గానే ఉంది. దీంతో డ్రోన్ రంగానికి గొప్ప అవకాశం వచ్చింది.

7.ఆంధ్రప్రదేశ్‌లో డ్రోన్ల వినియోగాన్ని పెంచేలా చంద్రబాబు విజన్‌తో ఉన్నారు. దీంతో రాష్ట్రంలో డ్రోన్ల వినియోగం పెరిగే అవకాశం ఉంది. ఫలితంగా ఉపాధి అవకాశాలు పెరిగే ఛాన్స్ ఉందని.. స్మిత్ షా అభిప్రాయపడ్డారు.

## హయత్ నగర్ ప్రభుత్వ స్కూల్ ముందు ఆందోళన

హయత్ నగర్ ప్రభుత్వ స్కూల్ ముందు బాలుడి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. స్కూల్ లో ఉన్న వారి నిర్లక్ష్యం వల్లే తమ బాబు అజయ్ చనిపోయాడు అంటూ ఆందోళన చేసారు. స్కూల్ గేట్ వెల్డింగ్ ఊడిపోయినా ఉపాధ్యాయులు పట్టించుకోలేదు. చాలా రోజుల నుంచి గేటు తుప్పు పట్టి పోయిన పట్టించుకోలేదు. నిర్లక్ష్యం వహించిన స్కూల్ హెడ్ మాస్టర్ పై చర్యలు తీసుకోవాలంటూ మృతి చెందిన బాలుడి కుటుంబ సభ్యులు డిమాండ్ చేసారు. హయత్ నగర్ బిజెపి కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి అందోళనకు మద్దతు తెలిపారు. అజయ్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేసారు. .

## గాంధీ విగ్రహం ధ్వంసం

హైదరాబాదరాహుల్ గాంధీ రాష్ట్రానికి వచ్చే రోజే ప్రగతి నగర్లోని అంబర్ చెరువు దగ్గర గాంధీ జయంతి రోజు  ఆవిష్కరించిన గాంధీ విగ్రహంకు అవమానం జరిగింది. స్థానిక కాంగ్రెస్ నాయకులు హడావుడితో ఏర్పాటు చేసిన ఈ విగ్రహంకు ఏర్పాటు రోజు నుండే ఆకతాయిలు అవమానపరుస్తున్నారు. గతంలో మలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం. గాంధీ విగ్రహం ముందే మందుబాబులు చిందులు అని, విగ్రహంకు పెయింట్ పోయింది అని అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని స్థానికుల ఆరోపణ. గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన వాళ్ళను పట్టుకొని వెంటనే అరెస్టు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# వైసీపీలో జమిలీ జపం



తిరుపతి, నవంబర్ 5, జమిలి ఎన్నికలు వస్తాయంటూ వైసీపీ నేతలు తెగ సంబరపడిపోతున్నారు. 2027 నాటికి జమిలి ఎన్నికలు జరుగుతాయని కార్యకర్తలు అందరూ సమాయత్తం కావాలని వైసీపీ అగ్రనేతలందరూ పిలుపు నిస్తున్నారు. కానీ క్యాడర్ వీరి మాటలను పట్టించుకునే పరిస్థితుల్లో ఉందా? అన్న అనుమానం మాత్రం కలుగుతుంది. 2014లో పార్టీ ఆవిర్భవించిన తర్వాత వైసీపీకి బలమైన క్యాడర్ ఉంది. 2019 వరకూ అది కొనసాగింది. అయితే 2019 నుంచి 2024 వరకూ జరిగిన జగన్ పాలన తర్వాత క్యాడర్ అంటూ ఏమీ లేకుండా పోయింది. ఉన్న క్యాడర్ మొత్తం తుడిచిపెట్టుకుపోయింది. సొంత సామాజికవర్గం నేతలే వైసీపీ నేతలను విశ్వసించడం లేదు. తొమ్మిది నెలలే లక్ష్యం ఐదేళ్లు దూరంగా పెట్టి... అధికారంలోకి తెచ్చిన క్యాడర్ ను ఐదేళ్ల పాటు పట్టించుకోక పోవడమే ఇందుకు ప్రధాన కారణం. ఐదేళ్ల పాటు వైసీపీ అధినాయకుడి నుంచి కింది స్థాయి నేత వరకూ క్యాడర్ అస్సలు కనిపిస్తే కదా? వారి స్థానంలో వైసీపీ నేతలకు కనిపించింది సొమ్ములు మాత్రమే. వాలంటీర్లను మధ్యలో తెచ్చి పెట్టి క్యాడర్ ను తమంతట తామే దూరం చేసుకున్నారు. సామాజికవర్గాల పేరుతో నమ్ముకున్న వారిని పక్కన పెట్టాడు జగన్. దీంతో నమ్మకమైన క్యాడర్ తో పాటు కీలకమైన నేతలు కూడా తాము ఇంత చించుకున్నా పోయేది గొంతు అని భావించి వారు మౌనంగా ఉన్నారు. అందుకే గత ఎన్నికల్లో వైసీపీ దారుణమైన ఓటమిని చవి చూడాల్సి వచ్చింది 2024లో జరిగిన ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద అభ్యర్థులు తప్పించి క్యాడర్ కనిపించ లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అలా అన్ని తెలిసి కూడా ఇప్పుడు జమిలి ఎన్నికలు వస్తాయి సిద్ధం కండి అంటూ నేతలు పిలుపునిస్తే క్యాడర్ లగెత్తుకుంటూ కాలర్ ఎగరేసుకుని వస్తారనుకుంటున్నారేమో. ఆ ఒక్కటీ అడక్కు అంటూ నవ్వేసి వెళ్లిపోతారు. ఈ విషయం తెలిసి కూడా పెద్దలు పదే పదే జమిలి ఎన్నికల ప్రస్తావన తేవడం మాత్రం విడ్డూరంగా ఉందంటున్నారు. అసలు వైసీపీకి అలవాటులేని పదం కార్యకర్తలు.. పార్టీ నిర్మాణం. గ్రామస్థాయి నుంచి పార్టీని నిర్మించాలని తరచుగా అంటుండమే కాని కేవలం జమిలి ఎన్నికల కోసమే మళ్లీ జమిలీ జపం వైసీపీ నేతలు చేపట్టినట్లుందని కార్యకర్తలు ఖచ్చితంగా ఒక అభిప్రాయానికి వస్తారుకేవలం జమిలి ఎన్నికల పేరుతో కార్యకర్తలను ఎన్నికల సంగ్రామానికి సిద్ధం చేయాలంటే కుదరని పని. నేతల అవసరం వచ్చినప్పుడు.. అదీ ఎన్నికలు అన్నప్పుడు మాత్రమే కార్యకర్తలు అని పెదవి నుంచి వారి నోటి నుంచి వస్తుంటే వారు ఎందుకు కదులుతారన్న ప్రశ్న అందరిలోనూ తలెత్తుంది. అసలు నేతలు కార్యకర్తలను కలిసేది ఉందా? వారి సమస్యలను, బాగోగులను పట్టించుకున్న పాపాన పోయారా? ఎవరో ఒకరిద్దరు నేతలు మినహాయించి మిగిలిన వైసీపీ నేతలందరూ కార్యకర్తలను వదిలేశారు. వైసీపీకి గతంలో ఉన్న కార్యకర్తలు ప్రస్తుతం నిస్తేజంలో ఉన్నారు. ఇలాగే కొనసాగి అది నిరాశగా మారుతుంది. మరికొన్నాళ్లకు నిరాశ పెరిగి నిష్ప్రయోజనమన్న భావన కలిగిందంటే జెండా కూడ పట్టుకోరు. ఆ పరిస్థితిని తెచ్చుకోకుండా వైసీపీ అగ్ర నేతలు జమిలి జపం మరచిపోయి కార్యకర్తలను దగ్గరకు తీసుకునే ప్రయత్నం చేయాలి. లేకపోతే వైసీపీని వచ్చే ఎన్నికల్లోనూ ఎవరూ రక్షించలేరన్నది కాదనలేని వాస్తవం.

# ఆర్థిక శాఖ మాజీ కార్యదర్శి కేవీవీపై విచారణ

విజయవాడ, నవంబర్ 5,ఒక్కో డిపార్ట్‌మెంట్‌లో ఒక్కో ఆఫీసర్. రాసిందే లెక్క. చెప్పిందే వేదం. ఇష్టం వచ్చిన నిర్ణయాలు. అడ్డగోలు వ్యవహార శైలి. ఇలా గత ప్రభుత్వ హయాంలో తోచినట్లు నడుచుకున్న అధికారుల వెంటపడుతోంది కూటమి సర్కార్. అందరి లెక్కలు తీస్తోంది. ఇప్పుడు మరో అధికారి వంతు వచ్చింది. ఏపీ ఆర్థిక శాఖ మాజీ కార్యదర్శి కేవీవీ సత్యనారాయణపై విచారణకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రభుత్వ హయాంలో ఆయన వైసీపీ నేతలకు నిధులు దోచిపెట్టారని, ప్రభుత్వ అధికారిలా కాకుండా వైసీపీ కార్యకర్తలా వ్యవహరించారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. ఇదే విషయంపై బీజేపీ అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ ఆూఖుకి ఫిర్యాదు చేశారు. దీనిపై ఆ శాఖ స్పందించి.. పరిశీలించాలంటూ రాష్ట్ర సాధారణ పరిపాలన విభాగం ఉంఅని ఆదేశించింది. దాంతో జీఏడీలో ఫైలు సిద్ధమైనట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో 2019-24 మధ్య బిల్లుల చెల్లింపు పేరుతో వేల కోట్ల రూపాయలను వైసీపీ నేతలకు, జగన్ చెప్పిన వారికి..కేవీవీ సత్యనారాయణ నిబంధనలకు విరుద్ధంగా పంచేశారని సీఎం రమేశ్ తన ఫిర్యాదులో ఆరోపించారు. ఫస్ట్ రికార్డ్ అయిన బిల్లులకు మొదటే చెల్లింపులు జరపాలన్న నిబంధనలను ఉల్లంఘించారన్న దానిపై హైకోర్టులో 4 లక్షల పిటిషన్లు దాఖలైనట్లు ఫిర్యాదులో మెన్షన్ చేశారుఆర్‌బీఐ ద్వారా రాష్ట్రప్రభుత్వం బాండ్లు వేలం వేసి తెచ్చిన రూ.వేల కోట్ల అప్పును వైసీపీ నేతల బినామీ కాంట్రాక్టర్లకు చెల్లించేందుకు సత్యనారాయణ వాటిని దారి మళ్లించారని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో టీడీపీ కూటమి గెలిచి చంద్రబాబు సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రోజు కూడా..కోర్టుల్లో అమరావతి, జగన్ కేసుల్లో ఆయన తరఫున వాదించిన లాయర్లకు సత్యనారాయణ బిల్లులు చెల్లించారని..ఈ ఉల్లంఘనలన్నింటికీ సత్యనారాయణే కారణమని సీఎం రమేష్ తన ఫిర్యాదులో మెన్షన్ చేశారు. ఆూఖుకి ఎంపీ సీఎం రమేశ్ ఫిర్యాదు..ఉంఅ రిపోర్ట్ సిద్ధం చేయడం ఇలా అంతా జరిగిపో తుండగానే..తన దారి తాను చూసుకుంటున్నారు సత్యనారాయణ. టెక్నిక్వాలిటీస్‌ను సాకుగా చూపుతో జంప్ అయ్యేందుకు స్కెచ్ వేస్తున్నారు. తన డిప్యుటేషన్ గడువు ముగిసిపోవడంతో..తిరిగి మాతృశాఖలో చేరేందుకు తక్షణమే తనను రిలీవ్ చేయాలని కోరుతూ కేవీవీ సత్యనారాయణ సీఎస్‌కు లేఖ రాశారు.రాష్ట్రానికి డిప్యుటేషన్‌పై వచ్చి జూన్ 18నాటికే ఐదేళ్లు పూర్తయిందంటున్నారు సత్యనారాయణ. కానీ తమ అనుమతి లేకుండా సత్యనారాయణను రిలీవ్ చేయొద్దని జీఏడీ గతంలో ఆదేశాలిచ్చింది. ఈ నేపథ్యంలో సత్యనారాయణ ఇంకా ఇక్కడే కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శికి ఓఎస్డీగా ఉన్నారు. అయితే అప్పటి ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగానే పనిచేశానని చెబుతున్నారు సత్యనారాయణ.ఏపీ ఆర్థిక పరిస్థితులు అల్లకల్లోలంగా మారడంలో సత్యనారాయణదే కీలక పాత్ర అనేది ప్రధాన ఆరోపణ. వైసీపీ ప్రభుత్వ పెద్దలు, అప్పటి ఆర్థిక సలహాదారులు ఏం చెప్పినా అన్నీ చక్కబెట్టేశారని అంటున్నారు. అలాంటి అధికారిపై యాక్షన్ తీసుకోవాల్సిందేనంటూ డీవోపీటీ వరకు వెళ్లింది వ్యవహారం. ఇప్పుడు జీఏడీ కోర్టులో బాల్ ఉంది.అయితే తన డిప్యుటేషన్ పూర్తిచేసుకుని కేంద్ర సర్వీసులకు వెళ్లేందుకు సదరు అధికారి రెడీ అయ్యారు. సాదరంగా వీడ్కోలు పలికేందుకు అధికార యంత్రాంగం కూడా సన్నాహాలు చేస్తోంది. దీనివెనక ఉన్నతస్థాయి అండదండలు ఉన్నాయన్న ప్రచారం జరుగుతోంది. ఏపీ ఆర్థిక దివాలాకు కారణమైన ఆఫీసర్‌కు ఎలా సాదర వీడ్కోలు పలుకుతారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# 2047 కోసం పక్కా ప్లానింగ్

ఖకేంద్రంలో మోదీ 3.0 ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలైంది. ఇప్పటికే అనేక కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్రం.. తాజాగా కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పలు రాష్ట్రాల్లో రోడ్డు, రైలు, పోర్టు కనెక్టివిటీ పెంపుకు నిర్ణయం తీసుకుంది. దాదాపు 60 వేల కిలో మీటర్ల మేర నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసింది. విజన్ - 2047 అమల్లో భాగంగా చేపట్టిన ఈ ప్రాజెక్టుల్లో ఏపీతో పాటుగా తెలంగాణకు ప్రాధాన్యత దక్కింది. పలు నూతన ప్రాజెక్టులను ప్రకటించారుఇందులో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇస్తోంది.కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఐదు నెలలైంది. మోదీ 3.0 ప్రభుత్వం ఏర్పడింది.

తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును మోదీ సమం చేశారు. ఈ నేపథ్యంలో ఈసారి ప్రజల సమస్యలు, సదుపాయాలపై కేంద్రం దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే బడ్జెట్‌లో అనేక వరాలు ప్రకటించింది. ఇందులో భాగంగా తాజాగా మౌలిక సదుపాయాల కల్పనపై ఫోకస్ పెట్టింది. పలు రాష్ట్రాల్లో రోడ్లు, రైలు, పోర్టు కనెక్టివిటీ పెంచాలని నిర్ణయించింది. దాదాపు 60 వేల కిలోమీటర్ల మేర నిర్మాణాలకు ప్రణాళిక సిద్ధం చేసింది. విజన్ 2047లో భాగంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులతో ఏపీతోపాటు తెలంగాణకు ప్రాధాన్యత దక్కింది.కేంద్రం తాజాగా ఖరారు చేసిన హైస్పీడ్ కారిడార్లలో ఏపీ?తెలంగాణ మీదుగా పలు ప్రాజెక్టులకు స్థానం కల్పించింది. రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానం చేసేలా ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. రెండు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో రోడ్లను విస్తరించడంతోపాటు అంతర్గత రోడ్ల అనుసంధానానికి నిధులు కేటాయించింది. కేంద్రం ఖరారు చేసిన హై స్పీడ్ కారిడార్లలో ఏపీకి 9, తెలంగాణకు 6 ప్రాజెక్టులు దక్కాయి. వచ్చే మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేయనున్నారు. వీటిని రెండు దశల్లో పూర్తి చేయాలని కేంద్రం భావిస్తోంది.ఇక కేంద్ర హైస్పీడ్ ప్రాజెక్టులకు సంబంధించిన అంచాలపై కసరత్తు పూర్తి చేశారు. అయితే అధికారికంగా ఈ ప్రాజెక్టు రూట్ మ్యాప్‌తోపాటు భూ సేకరణపై నిర్ణయం తీసుకోనున్నారు. తాజా ప్రాజెక్టులక సంబంధించి రెండు సంస్థల నుంచి కేంద్రం నివేదికలు సేకరించింది. మొత్తంగా దాదాపు 60 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుత అవసరాలతోపాటు భవిష్యత్ రద్దీకి అనుగుణంగా ప్రణాళికలపై కసరత్తు సాగుతోంది. 2047 లోగా వీటి నిర్మాణం పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలో హైదరాబాద్ నుంచి రాయపూర్ వరకు హైస్పీడ్ కారిడార్ రానుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టులకు సంబంధించిన అంచనాల పైన కసరత్తు పూర్తి చేసారు. అయితే, అధికారికంగా ఈ ప్రాజెక్టుల రూట్ మ్యాప్ తో పాటుగా భూ సేకరణ పైన నిర్ణయం తీసుకోనున్నారు. తాజా ప్రాజెక్టులకు సంబంధించి రెండు సంస్థల నుంచి కేంద్రం నివేదికలు సేకరించింది. మొత్తం గా దాదాపు 60 వేల కిలో మీటర్ల రోడ్ల నిర్మాణం కు అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్దం చేస్తున్నారు. ప్రస్తుత అవసరాలతో పాటుగా భవిష్యత్ రద్దీకి అనుగుణంగా ప్రణాళికల పైన కసరత్తు కొనసాగుతోంది. 2047 లోగా వీటి నిర్మాణం పూర్తి చేయాలనేది కేంద్రం లక్ష్యంగా ఉంది. తెలంగాణ లో హైదరాబాద్ నుంచి రాయపూర్ వరకు హైస్పీడ్ కారిడార్ రానుంది. అదే విధంగా నాగపూర్ - హైదరాబాద్ ప్రతిపాదన మరొకటి. హైదరాబాద్-విశాఖపట్నం వరకు మరో ప్రతిపాదన సిద్ధం చేసారు.అదేవిధంగా నాగపూర్ ? హైదరాబాద్ ప్రతిపాదన మరొకటి. హైదరాబాద్?విశాఖపట్నం వరకు మరో ప్రతిపాదన సిద్ధం చేశారు.పోర్టు కనెక్టివిటీల్లో ఏపీకి ప్రాధాన్యం దక్కింది. అందులో హైదరాబాద్ ? బెంగళూరు ప్రతిపాదించిన మార్గం ఏపీలో 261 కి.మీ వరకు ఉంటుంది. ఖరగ్‌పూర్?కటక్?విశాఖపట్నం మార్గం ఒడిశా మీదుగా ఏపీ వరకు వస్తుంది. చౌటుప్పల్ ఎన్‌హెచ్?65 నుంచి విజయవాడ మీదుగా మచిలీపట్నం వరకు మరో ప్రతిపాదన సిద్ధమైంది. ఏపీ పరిధిలో 335 కిలోమీటర్ల మేర అతిపెద్ద హైస్పీడ్ కారిడార్ వైజాగ్?కాకినాడ?రామేశ్వరం?విజయవాడ?గుంటూరు?ఒంగోలు వరకు ఏర్పాట దిశగా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. కాకినాడ పోర్టునుంచి ఉప్పాడ బీచ్, నెల్లూరు సిటీ నుంచి కృష్ణపట్నం పోర్టు, గంగవరం పోర్టు నుంచి తంగలం, సూళ్లూరిపేట?మోమిడి వరకు రోడ్ల ఏర్పాటుకు ఆమోదం లభించే అవకాశం ఉంది.

# కర్నూలు జిల్లాపై జగన్ దృష్టి

కర్నూలు, నవంబర్ 5, ఏపీలో 2024 ఎన్నికలు వైసీపీ కొంపముంచాయి. 2019 ఎన్నికల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 14 నియోజకవర్గాలని వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. ఈసారి మాత్రం ఎన్డీఏ కూటమి 12 స్థానాలలో విజయం సాధిస్తే.. ఫ్యాన్ పార్టీ రెండు స్థానాలకే చతికిలపడింది. వై నాట్ 175 టార్గెట్ తో ఎన్నికల బరిలో నిలిచిన వైసీపీ.. ఊపదంపుడు ఉపన్యాసాలకే పరిమితమైందనే విమర్శలు వస్తున్నాయి. రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో క్లీన్ స్వీప్ చేస్తున్నామంటూ లీడర్లు తెగ చెప్పుకొచ్చారు. కానీ ఊహించని రీతిలో ప్రజల తీర్పుతో కంచుకోటలన్నీ బద్దలు అవ్వడంతో ఏం చేయాలో తెలియని అయోమయంలో పడ్డారట పార్టీ అధినేత. నాయకులంతా వరుసగా పార్టీకి గుడ్ బై చెప్తున్న తరుణంలో.. కార్యకర్తలను అయినా కాపాడుకునేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారట.

వైసీపీ లీడర్లు అంతా వలసల బాట పడుతున్న తరుణంలో.. డిఫెన్స్ లో పడ్డారట జగన్. కార్యకర్తలను అయినా కాపాడుకునేందుకు ఫోకస్ పెట్టారట. అందుకోసమే రీసెంట్ గా ఉమ్మడి జిల్లాల వారీగా ఇంచార్జ్ లను ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా ఇంచార్జ్ లు పర్యటించి పార్టీని బలోపేతం చేసే దిశగా పనిచేయాలని ఆదేశించారట. గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని వర్గాల కమిటీలు నియమించాలని సూచించారట. పార్టీ క్యాడర్లో ఎలాంటి అసంతృప్తి కలగాకుండా.. కాపాడుకోవాలని చెప్పారట జగన్. ముఖ్యంగా ఉమ్మడి కర్నూలు జిల్లాపై మాజీ సీఎం జగన్ స్పెషల్ ఫోకస్ పెట్టారట.గతంలో కర్నూలు వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా బివై రామయ్య బాధ్యతలు నిర్వహించారు. అయితే ఇటీవల అధిష్టానం ప్రకటించిన నూతన జిల్లా అధ్యక్షునిగా ఎస్వీ మోహన్ రెడ్డిని నియమించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎస్వీ అంటే ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. సీనియర్ పొలిటీషియన్ గా గుర్తింపు ఉండటంతో.. ఇప్పుడు కర్నూలు జిల్లాలో ఉండే ఏడు నియోజకవర్గాలను ఫోకస్ చేయాలని పార్టీ అధిష్టానం సూచించడంతో ఆ పనిలో ఎస్వీ మోహన్ రెడ్డి నిమగ్నమయ్యారట.ఎస్వీ మోహన్ రెడ్డి తండ్రి ఎస్వీ సుబ్బా రెడ్డి ఉమ్మడి కర్నూలు జిల్లాలో సీనియర్ పొలిటిషియన్ గా ఉంటూ మాజీ మంత్రిగా చేశారు. తన తండ్రి జాడలో నడుస్తూ మోహన్ రెడ్డి కూడా తనదైన స్టైల్ లో కర్నూల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేశారు. 2011లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్రకు ఎస్వీ మోహన్ రెడ్డి మద్దతుగా నిలిచారు. నాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆయన.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి జగన్ కు మద్దతుగా నిలిచారు. 2014 సంవత్సరంలో వైసీపీ కర్నూల్ సిటీ సీటు కేటాయించగా.. టీడీపీ అభ్యర్థి టీజీ వెంకటేష్ పై విజయం సాధించారు. 2014లో వైసీపీ అధికారంలోకి రాకపోవడంతో.. 2016లో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. అయితే 2019 ఎన్నికలలో కర్నూలు ఎమ్మెల్యేగా టీడీపీ.. మోహన్ రెడ్డికి సీటు కేటాయించకపోవడంతో మళ్లీ వైసీపీ గూటికి చేరుకున్నారు.2019 ఎన్నికల్లో కర్నూలులో మరో బలమైన నేత హాఫిజ్ ఖాన్ కు సీటు కేటాయించడంతో.. ఎస్వీ మోహన్ రెడ్డి ఆయన విజయం కశవం కృషి చేశారు. గతంలో చిన్నపాటి గ్రూప్ తగాదాల వల్ల హాఫీజ్, ఎస్వీ మోహన్ రెడ్డి మధ్య కొంత డిస్టెన్స్ వచ్చిందట. ఎవరి క్యాడర్ వారిది అన్నది అన్నట్లుగా వ్యవహరించడంతో.. పార్టీ అధిష్ఠానం 2024 ఎన్నికల్లో నూతన అభ్యర్థి ఇంతియాజ్ కి అవకాశం ఇచ్చింది. దాంతో ఎస్వీ వర్గం, హాఫీజ్ ఖాన్ వర్గం.. జగన్ ఆదేశాలతో ఇంతియాజ్ కి సపోర్ట్ చేశారని అంటుంటారు. అయితే కర్నూల్ నగరంలో రెండు రూపాయల డాక్టర్గా పేరుగాంచారు ఇస్మాయిల్. ఆయన వారసులైన ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ ను రంగంలోకి దించినప్పటికి.. ఓటమి పాలవ్వడంతో.. ముగ్గురు నాయకులు ఏం చేయాలో తెలియక షాక్ కి గురయ్యారట.

కర్నూలు వైసీపీలో బలమైన పార్టీ కేడర్ ఉన్నప్పటికీ.. టీజీ భరత్ గెలుపొందడంతో ఈసారి ప్రత్యేక దృష్టి పెట్టారట. అందుకే మళ్లీ అధ్యక్షుడుగా ఎస్వీ మోహన్ రెడ్డికి పగ్గాలు ఇవ్వటంతో పార్టీ నూతన ఉత్సాహంతో పుంజుకుంటుందని భావిస్తుందట. నాయకులంతా ఏకతాటి పైకి వచ్చి పనిచేయాలని జగన్ సూచించారట. అలానే కూటమి ప్రభుత్వం హామీల అమలు, పాలనా వ్యవహారాలపై ఫోకస్ పెట్టి విమర్శలు గుప్పించేలా ఉండాలని ఆదేశాలు ఇస్తున్నారట. మరోవైపు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గ్రామీణ స్థాయి నుంచి కమిటీలు నియమించి.. పార్టీని బలోపేతం చేసే పనిలో పడ్డారట. ఈ వ్యూహాలతో అయినా జగన్ పార్టీ క్యాడర్ ని కాపాడుకోగలుగుతారా ? నేయకులు ఏకతాటి పైకి పని చేయగలుగుతారా ? గత వైఫల్యాలను ఎలా అధిగమిస్తారు ? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వైసీపీ అధినేత జగన్ వ్యూహాలు ఫలిస్తాయో లేదో మరి చూడాలి.

# ఆర్టీసీ బస్సు పల్టీ..ప్రయాణికులకు గాయాలు



యాదాద్రి జిల్లా పరిధిలోని హైదారాబాద్-విజయవాడ హైవేపై బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. చౌటుప్పల్ మండలం, బొర్రలగూడెం దగ్గర ఆర్టీసీ బస్సు బ్రేకులు ఫెయిలై అదుపు తప్పి ఫల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో పలువురి ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు.

# ఈ నెల 8న సీఎం రేవంత్ యాదాద్రి పర్యటన



యాదాద్రి ఈనెల 8 తేదిన సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అయన మూసి పునరుజ్జీవం యాత్ర" పేరుతో మూసి పరివాహక ప్రజల వద్దకు రానున్నారు. ముందుగా అయన కుటుంబసమేతంగా యాదాద్రి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. తరువాత వైటీడీఏ (జుఆం), జిల్లా అధికారులతో.. ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తారు. భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని బొల్లేపల్లి, సంగెం, భీమలింగం వంతెన వరకు సిఎం రేవంత్ మూసి పునరుజ్జీవ ప్రజా చైతన్య పాదయాత్ర ప్రారంభిస్తారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేయనున్నారు. మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి పైప్ లైన్ ప్రాజెక్ట్ పనులకు సిఎం శంకుస్థాపన చేస్తారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య -సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# యాదాద్రి గుట్టపై ట్రాక్టర్ బోల్తాఒకరు మృతి



యాదాద్రి ప్రమాదవశాత్తు పెద్ద గుట్టపై అదుపు తప్పి వాటర్ ట్యాంకర్ బోల్తా పడింది. ఘటనలో ఒకరు మృతి చెందారు. మృతుడు స్వస్థలం భువనగిరి మండలం ముత్తిరెడ్డి గూడెం కు చెందిన నరసింహగా గుర్తించారు. మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# ఇత్తడికి పుత్తడి పూత

**-తాకట్టు పెట్టి కోట్లు కొల్లగొడుతున్న కేటుగాళ్ళు**
**-సహకరిస్తున్న ప్రవేట్ బ్యాంక్ మేనేజర్లు**
**-ఆడిట్ లో బయట పడిన అసలు రంగు**
**-బయటకు పొక్కకుండా నోట్లతో నోటికి తాళం**
**-నౌకరి కాపాడుకునేందుకు తంటాలు**

మణుగూరు నవంబర్ 05 సులువుగా కోట్లు సంపాదించాలనే శతకోటి ఆలోచనలలో ఆనంతకోటి ఉపాయాలు. టెక్నాలజీ పెరుగుతున్నా.. దానికి తగ్గట్టుగానే మెలకువలు తెలిసిన కొంతమంది దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దేందుకు పన్నాగానికి పునాదులు వేస్తున్నారు. పనిచేసే చోట ఇతరుల చేత మోసాలకు పాల్పడితే అడిగే వారు ఎవరూ.? అడిగితే ఇతరులపై నెట్టే ప్రయత్నాలు చేస్తూ దొరికిపోయే వారు మరికొందరూ.? ఇంటి దొంగను ఈశ్వరుడైన కనిపెట్టలేరు అన్న చందంగా కొంతమంది మోసాలకు ఆజ్యం పోస్తూ తిన్నంటి వాసాలు లెక్కపెడుతున్నారు. నకిలీ బంగారంతో కోట్లు సంపాదించాలనే ఆలోచనతో ఇత్తడి వస్తువులకు పుత్తడి పూత పూసిన నకిలీ వాటికి గోల్డ్ లోన్లు ఇస్తూ తిలా పాపం తలపిడికెడు అన్న చందంగా పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తున్న ప్రవేట్ బ్యాంక్ మేనేజర్లు ఈ మోసాలకు పాల్పడుతున్నారు. ఏదైనా అత్యవసరం వచ్చినప్పుడు వీలైనంతా త్వరగా రుణం పొందాలంటే బంగారం కుదువ పెట్టడమే సరైన మార్గం. మనం తీసుకెళ్లిన బంగారంపై బ్యాంక్ అధికారులు, గోల్డ్ అప్రైజర్‌తో అన్నిపరీక్షలు నిర్వహించిన అనంతరం అసలైనదేనా? నకిలీదా? అని నిర్ధారించుకున్న తర్వాతే రుణం మంజూరు చేస్తారు. అలాంటిది ఎటువంటి పరీక్షలు నిర్వహించకుండా నకిలీ బంగారం (కడియాలు) పెట్టి వివిధ ప్రవేట్ బ్యాంకుల్లో రూ.3 కోట్లు కాజేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటనను బయటకు పొక్కకుండా లో లోపల మంతనాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

నకిలీ గోల్డ్ స్కామ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లో ప్రత్యేకంగా గోల్డ్ లోన్లు ఇచ్చే ప్రవేట్ బ్యాంక్ లు పుట్టగొడుగుల్లా వెలిశాయి. అలాంటి బ్యాంకుల్లో నకిలీ బంగారం (కడియాలు) స్కాం వెలుగులోకి వచ్చింది. మణుగూరు మండలానికి చెందిన వ్యక్తి మొత్తంగా నకిలీ బంగారం కడియాలు పెట్టి ఒక్కొక్క బ్యాంక్ లో కోటి చొప్పున మూడు బ్యాంక్ ల్లో మూడు కోట్లు గోల్డ్ లోన్ తీసుకున్నాడు. గోల్డ్ లోన్ తీసుకున్న వ్యక్తి సంవత్సరాలు గడుస్తున్నా వడ్డీ కట్టడం లేదు. వాటిని విడిపించుకునేందుకు రావడం లేదు. వాటిని రెన్యూవల్ కూడా చేయించడం లేదు. అనుమానం వచ్చి పై స్థాయి అధికారులు బ్యాంక్ ఆడిటింగ్‌లో భాగంగా తనీఖీలు నిర్వహించగా అసలు విషయం బయటపడింది. ఈ విషయం బయటకు పొక్కకుండా విశ్వప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. విషయం తెలిసిన వారికి బయటకు చెప్పకుండా నోట్ల కట్టలతో నోరు నొక్కేసినట్లు సమాచారం.

# వక్ఫ్ బిల్లుపై తమ్ముళ్ల దారెటు

న్యూఢిల్లీ, నవంబర్ 5, పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రెండు కీలకమైన బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఈనెల 25 నుంచి ఈ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సుదీర్ఘంగా కొనసాగనున్నాయి. అధికార విపక్షం మధ్య వాడి వేడిగా సమావేశాలు కొనసాగే అవకాశం ఉంది. కీలకమైన బిల్లులను పార్లమెంట్ ఉభయ సభల్లో పెట్టి ఆమోదించుకోవాలని బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించింది. అందులో ప్రధానమైనది వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు. ఈ బిల్లు లోక్సభ ముందుకు వస్తోంది. దీనిని ఎలాగైనా నెగ్గించుకోవాలని బిజెపి పట్టుదలగా ఉంది. అయితే రాష్ట్రాల్లో రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం. ఈ తరుణంలో ఈ బిల్లుకు ఎన్డీఏ మిత్రులతో పాటు ఇండియా భాగస్వామ్య పక్షాలు, తటస్థ పార్టీల అవసరం ఏర్పడింది. కానీ దేశవ్యాప్తంగా ముస్లిం వర్గాలు ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లును ఆమోదిస్తే ముస్లింల హక్కులకు, విధులకు విఘాతం కలుగుతుందని ఆ వర్గాల్లో ఆందోళన ఉంది. జాతీయస్థాయిలో అన్ని రాజకీయ పక్షాలకు ముస్లిం సంఘాల ప్రతినిధులు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ బిల్లుకు మద్దతు తెలపవద్దని కోరుతున్నారు. దీంతో ముస్లిం మైనారిటీలను దూరం చేసుకునేందుకు ఇష్టపడని పార్టీలు.. బిల్లుకు మద్దతు ఇచ్చే ప్రసక్తి లేదని తేల్చి చెబుతున్నాయి. అయితే ఏపీ విషయంలో మాత్రం భిన్న పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్డీఏలో టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. ఒక విధంగా చెప్పాలంటే టిడిపికి చెందిన 16 మంది ఎంపీల మద్దతుతోనే మోదీ సర్కార్ మూడోసారి అధికారంలోకి రాగలిగింది. అదే సమయంలో బిజెపికి సానుకూలంగా వైసీపీ ఉండేది. దీంతో ఈ రెండు పార్టీల మద్దతు ఈ బిల్లు విషయంలో ఎవరికి అన్నది చర్చకు దారి తీసింది. తాజాగా ఈ బిల్లు విషయంలో పూర్తి స్పష్టత ఇచ్చింది వైసిపి. ముస్లింల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్న ఈ చట్టానికి మద్దతు తెలిపే ప్రసక్తి లేదని వైసీపీ స్పష్టం చేసింది. ఆ పార్టీ సీనియర్ నేత విజయసాయిరెడ్డి స్పష్టమైన ప్రకటన చేశారు. తాము మద్దతు ఇవ్వడం లేదని తేల్చి చెప్పారు. తెలుగుదేశం పార్టీకి సైతం మద్దతు ఇవ్వద్దని కోరారు. వైసీపీ ఆవిర్భావం నుంచి ముస్లింలు ఆ పార్టీకి అండగా నిలుస్తూ వచ్చారు. 2014, 2019 ఎన్నికల్లో ఏకపక్షంగా మద్దతు తెలిపారు. ఈ ఎన్నికల్లో మాత్రం యూటర్న్ తీసుకున్నారు. ఇప్పుడు కానీ వారికి వ్యతిరేకంగా వెళ్తే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని వైసీపీకి తెలుసు. అందుకే ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేసింది వైసిపి. అయితే ఇప్పుడు ఈ బిల్లు విషయంలో టిడిపి ఎలా వ్యవహరిస్తుందన్నది హాట్ టాపిక్. అందరి చూపు ఆ పార్టీ పైనే ఉంది. ఇప్పటికే ముస్లిం సంఘాల ప్రతినిధులు సీఎం చంద్ర బాబు ను కలిశారు. బిల్లుకు మద్దతు ఇవ్వద్దని కోరారు. ఇటువంటి తరుణంలో చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి. ఎప్పటికీ బలమైన మిత్రుడిగా బిజెపి చంద్రబాబును నమ్ముతోంది. అదే సమయంలో ఈ ఎన్నికల్లో ముస్లింలు చంద్రబాబుకు మద్దతు పలికారు. అందుకే చంద్రబాబు డిఫెన్స్ లో పడిపోయారు. జగన్ ఇప్పటికే నిర్ణయం తీసుకోవడంతో చంద్రబాబుపై ఒత్తిడి పెరుగుతోంది. మరి ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# టార్గెట్ బీసీ..... కాంగ్రెస్ నయా ప్లాన్

హైదరాబాద్, నవంబర్ 5, రాబోయే నాలుగేళ్లలో ఒక్కో వర్గానికి దగ్గరవుతూ..వారిని కాంగ్రెస్ కట్టర్ ఓటు బ్యాంకుగా మార్చుకోవాలనే ప్లాన్ చేస్తోంది. అందుకే అలా ఎన్నికలు ముగిశాయో లేదో.. అప్పుడే మళ్లీ వచ్చే ఎన్నికల కోసం ప్లాన్లు రచిస్తోంది. యాదవ, కురుమ సామాజికవర్గాలను తమ వైపు తిప్పుకునేందుకు వ్యూహాలు అమలు చేస్తుంది. తెలంగాణలో యాదవ, కురుమ సామాజికవర్గాల ఓట్లు పెద్దసంఖ్యలో ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో కురుమ సామాజికవర్గానికి చెందిన వారు చాలా ఎక్కువగా ఉంటారు. అందుకే గత ప్రభుత్వంలో ఈ వర్గాలను ఆకట్టుకోవడం కోసం సబ్సిడీ కింద గొర్రెలు ఇచ్చారు. ఈ స్కీమ్‌తో మెజారిటీ కురుమ, యాదవ ప్రజలు బీఆర్ఎస్ వైపు మళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిధుల కొరత కారణంగా గొర్రెల స్కీమ్‌ను తాత్కాలికంగా హోల్డ్‌లో పెట్టారు. దీంతో కాంగ్రెస్ సర్కార్ పట్ల యాదవ, కురుమలు కాస్త గుర్రుగా ఉన్నారు. దీంతో వారిని కాంగ్రెస్ వైపు తిప్పుకునేందుకు ప్రభుత్వ పెద్దలు సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగించారు. దీపావళి సందర్భంగా పట్టణాలలో యాదవ, కురుమలు సదర్ పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ సదర్‌ను ఎక్కువగా హైదరాబాద్ సిటీలో నిర్వహిస్తుంటారు. ఈ సారి సదర్‌ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. కొన్ని నిధులు కూడా కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున సదర్‌ను అధికారికంగా నిర్వహించడంతో పాటు.. సదర్ వేడుకలకు స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఇప్పటి వరకు చరిత్రలో ఏ సీఎం కూడా సదర్ వేడుకకు ముఖ్యమంత్రి హోదాలో హాజరు కాలేదట. ఫస్ట్ టైం ఒక సీఎంగా రేవంత్ రెడ్డి సదర్ వేడుకకు హాజరయ్యారు. దీంతో ఆయా వర్గాలను మచ్చిక చేసుకోవడంతో పాటు వారిలో పాజిటివ్ అభిప్రాయం వచ్చేలే ప్రయత్నం చేశారు. యాదవ, కురుమ వర్గాలు కూడా సీఎం హాజరు కావడం.. సదర్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించి నిధులు విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కులగణనకు శ్రీకారం చుడుతోంది సర్కార్. బీసీల కోసమే ఈ కులగణన చేపడుతున్నట్లు కూడా చెప్పకనే చెప్తోంది. బీసీల్లో కూడా యాదవులు, కురుమలు పెద్ద సంఖ్యలో ఉంటారు. గ్రామీణ ప్రాంతాల్లో కురుమలు ఓట్లు ఎక్కువగా ఉంటాయి. హైదరాబాద్‌లో యాదవులు ఎక్కువగా ఉంటారు. ఈ రెండు వర్గాలకు దగ్గరైతే అటు గ్రామీణ ప్రాంతంలో..ఇటు పట్టణాల్లో బలంగా ఉంటామని కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. అంతేకాదు సదర్‌ను అధికారికంగా నిర్వహించడం వెనక మరో కారణం ఉందట. త్వరలో ఉఊఓఅ ఎన్నికలు రాబోతున్నాయి. గ్రేటర్‌లో జరగనున్న ఎన్నికల్లో యాదవ ఓటర్లను ఆకట్టుకునేందుకే సీఎం సదర్‌ను అధికారికంగా నిర్వహించారన్న టాక్ కూడా ఉంది. ఇలా ఏ చిన్న అంశాన్ని వదులుకోవడం లేదు సీఎం రేవంత్.

బీసీ కమిషన్ ఏర్పాటు

కులగణనపై తెలంగాణ సర్కార్ ఫోకస్ పెట్టింది. కులగణన కోసం డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసింది. కమిషన్ ఛైర్మన్ గా మాజీ ఐఏఎస్ భూసాని వెంకటేశ్వర రావుని నియమించింది. సహాయకుడిగా ఐఎఫ్ఎస్ అధికారి బి. సైదులును ఎంపిక చేసింది. డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన 24 గంటల్లోనే ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎల్లుండి నుంచే ప్రభుత్వం కులగణన చేపట్టనుంది. 1993 బ్యాచ్ కు చెందిన మాజీ ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు.. 2019లో రిటైర్ అయ్యారు. టీటీడీ ఎక్స్ అఫిషియో మెంబర్ గా ఆయన పని చేశారు. ఈ నెల 6 నుంచి కులగణన చేపట్టబోతోంది ప్రభుత్వం. పూర్తి స్థాయిలో దానికి సంబంధించి రంగం సిద్ధం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల వ్యవహారానికి సంబంధించి ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని హైకోర్టు సూచించిన నేపథ్యంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. 1993 బ్యాచ్ కి చెందిన మాజీ ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావును తెలంగాణ డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది ఏకసభ్య కమిషన్. కులగణనకు సంబంధించిన వ్యవహారంలో డెడికేటెడ్ కమిషన్ చాలా కీలకంగా వ్యవహరించబోతోంది. భవిష్యత్తులో కులగణనకు సంబంధించి బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం చెప్పింది. అయితే, కోర్టు చిక్కులు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో న్యాయస్థానం సూచనలతో డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2019లో రిటైర్ అయిన వెంకటేశ్వరరావు గతంలో టీటీడీ ఎక్స్ అఫిషియో మెంబర్ గానూ పని చేశారు. మొత్తానికి ఇదొక కీలక నిర్ణయంగా చెప్పొచ్చు. గతంలో సీఐడీ, విపత్తుల నిర్వహణ స్పెషల్ సీఎస్ గానూ భూసాని వెంకటేశ్వరరావు పని చేశారు. సీనియర్ ఐఏఎస్ అధికారిగా గుర్తింపు పొందారు. ఈ క్రమంలో రేవంత్ ప్రభుత్వం ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించింది.

# పవన్ హాట్ కామెంట్స్ ఆంతర్యం ఏమిటీ



కాకినాడ, నవంబర్ 5, డిప్యూటీ సీఎంగా ఉంటూ పితాపురంలో చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశం అయ్యాయి. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో పవన్ బహిరంగంగా హోం మంత్రికి.. పోలీసులకు సూచనలు చేస్తూనే వార్నింగ్ ఇచ్చారు. ఏపీలో మహిళలపై పెరుగుతున్న అఘాయిత్యాలపై హోం మంత్రిగా వంగలపూడి అనిత బాధ్యత తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెను దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో హోంమంత్రిగా అనిత విఫలమయ్యారని ఆమె రాజీనామా చేయాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. అసలు పవన్ నోటి వెంట ఇలాంటి వ్యాఖ్యలు రావడం టీడీపీ నేతలకు అంతుపట్టడం లేదు. కానీ డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న వ్యక్తి నోటి వెంట అలాంటి మాటలు వచ్చాయంటే.. అవి ఊరికే అనాలోచితంగా రావు. నేనే హోం మంత్రిని అయితే అంటూ అంతర్గతంగా చెప్పాల్సిన అంశాలు ఇలా ఓపెన్ గా చెప్పడం వెనుక పవన్ కళ్యాణ్ భారీ వ్యూహం ఉన్నట్లు కనిపిస్తోంది. పవన్ అన్న మాటలు వింటుంటే వినడానికి లేదా చూడ్డానికి ఏదో ఫ్లో లో మాట్లాడిన మాటలు కావని అర్థం అవుతుంది. కానీ దాని వెనుక పక్కా ప్లానింగ్ ఉంటుందని అనిపిస్తుంది. ప్లానింగ్ అంటే పవన్ కళ్యాణ్ ది మాత్రమే కాదు. ఇటు తెలుగు దేశం పార్టీది కూడా ఉంటుంది. వాస్తవానికి రాష్ట్రంలో పెద్ద చర్యలు ఏం తీసుకోవాలన్న ప్రభుత్వం భాగస్వాములుగా ఉన్న ముగ్గురు కూటమి పెద్దలు ఓ మాట మీదే ఉండి నిర్ణయాలు తీసుకుంటారు. అలా ముగ్గురు అనుకున్న తరువాతే పవన్ కళ్యాణ్ నోటి నుంచైనా మరే నాయకుడి నోటి వెంట అయినా ఆ మాట వస్తుంది. అధికారంలో ఉన్నా లేకపోయినా దాదాపు అయిదారేళ్లుగా గమనిస్తే ఇదే టైమింగ్.. ఇదే లెంగ్త్ కనిపిస్తుంది. ఇప్పుడు పవన్ కళ్యాణ్ నోటి వెంట ఓ మాట వచ్చింది. అంటే రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై హోం మంత్రి అనిత కు చిన్న హెచ్చరికలాంటిది చేశారు. గతంలా కాకుండా భవిష్యతులో మరింత చురుగ్గా వ్యవహరించాలని, లేదంటే తను సీన్లోకి ఎంటర్ అయితే, అంటే తను కనుక హోం మంత్రి అయితే పరిస్థితి వేరుగా ఉంటుందని అన్నారు. అనిత హోం మంత్రి అయిన తరువాత ఇలాంటి సుతి మెత్తని హెచ్చరిక రావడం ఇదే మొదటి సారి మాత్రం కాదు. మొదట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఓసారి సుతిమెత్తగా ఆమెను హెచ్చరించారు. కానీ ఇటీవల రాష్ట్రంలో నేరాలు, ఘోరాలు బాగా పెరిగిపోయాయి. మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. వాటిపై హోం మంత్రి తీసుకున్న నిర్ణయాలపై జనాల్లో ఎలాంటి రియాక్షన్ వచ్చిందో చూసే ఉన్నాం. జనం కూడా వీటి గురించి మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. ఇది కాస్తా నేరుగా కూటమి దృష్టికి వెళ్లే ఉంటుంది. నిజానికి హోం మంత్రిగా చేయగలిగింది, నిష్పక్షపాతంగా ఉండమని అధికారులకు చెప్పడం వరకే. అంతే తప్ప గ్రౌండ్ లో దిగి దర్యాప్తు చేయరు. అరెస్ట్ లు చేయరు. అవన్నీ సాగించాల్సింది అధికారులు. వారు ఉదాసీనంగా వ్యవహిస్తుంటే నేరాలు పెరుగుతాయి. వారు అలా ఉండకుండా చూడాల్సింది ఆ శాఖ పెద్దగా వ్యవహరిస్తున్న హోం మంత్రి. కానీ హోం మంత్రిగా పోస్టింగ్ లు, బదిలీలపై ఆమెకు ఎంత వరకు సాధించాలి. లేకపోతే హోం మంత్రిగా బలమైన, అనుభవం కలిగిన వారు ఉండాలి. లేదంటే? రాష్ట్రంలో ప్రజలకు రక్షణ కరువవుతుంది. అది ప్రభుత్వానికే మాయని మచ్చగా మిగిలిపోతుంది. అందుకే గట్టిగా ఉండాలని పవన్ ఆమెను హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఒక వేళ తను మారకపోతే ఆమె శాఖను భర్తీ చేస్తారన్న పరోక్ష సూచనలు ఇచ్చినట్లు అనుకోవచ్చు.

## పాదాలతో నడిచే యాత్రనే నమ్ముకున్న గులాబీ దళం



హైదరాబాద్, నవంబర్ 5,పాత సీసాలో కొత్త సారా.. వర్కవుట్ అవుతుందా కేటీఆర్, హరీషూ! ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి పాదయాత్రలు చేయడం ఒక ట్రెండ్. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్ చేసిన పాదయాత్ర రికార్డు సృష్టించింది. దాంతో ఆయన ఆ వెంటనే అధికారంలోకి వచ్చారు. ఆ పాదయాత్ర చెప్పాలంటే చరిత్రలో నిలిచిపోయింది. ఇక ఆ తరువాత ఆయనను ఆదర్శంగా తీసుకొని చాలా మంది పాదయాత్రలు చేశారు. ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి పాదయాత్రలు చేయడం ఒక ట్రెండ్. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్ చేసిన పాదయాత్ర రికార్డు సృష్టించింది. దాంతో ఆయన ఆ వెంటనే అధికారంలోకి వచ్చారు. ఆ పాదయాత్ర చెప్పాలంటే చరిత్రలో నిలిచిపోయింది. ఇక ఆ తరువాత ఆయనను ఆదర్శంగా తీసుకొని చాలా మంది పాదయాత్రలు చేశారు. కొందరికి చేదు ఫలితాలు వస్తే.. మరికొందరికి అనుకూల ఫలితాలు వచ్చాయి. అందులోనూ ఏపీలో వైఎస్ తనయుడు జగన్ మోహన్ రెడ్డి చేసిన పాదయాత్ర కూడా ఆయనకు కలిసివచ్చిందని చెప్పాలి. ఇక.. ఆ తరువాత చంద్రబాబు కూడా పాదయాత్ర చేశారు. ఇక.. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా వైఎస్ షర్మిల పార్టీని స్థాపించి తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించారు. కానీ.. ఆమె పాదయాత్రను తెలంగాణ ప్రజలు పెద్దగా ఆదరించలేదు. దాంతో తెలంగాణలో ఆమె పార్టీని మూసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే.. పాత సీసాలో కొత్త సారా లెక్క.. ఇప్పుడు బీఆర్ఎస్ కూడా పాత ట్రెండును ఫాలో అయ్యేందుకు రెడీ అయిపోయింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి బీఆర్ఎస్ పార్టీనే అధికారంలో కొనసాగింది. పది నెలల తరువాత రాష్ట్రంలో అధికారం కోల్పోయింది. దీంతో పార్టీని, క్యాడర్‌ను కాపాడుకునేందుకు బీఆర్ఎస్ నేతలు నానా యాతన పడుతున్నారు. పార్టీ ఓడిపోయి.. రాష్ట్రంలో అధికారం కోల్పోయినప్పటి నుంచి పార్టీ అధినేత కేసీఆర్ ఇంతవరకు ప్రజల్లోకి వచ్చింది లేదు. గత పది నెలలుగా ఆయన ఫాంహౌస్‌కే పరిమితం అయ్యారు. అక్కడి నుంచే నేతలకు డైరెక్షన్లు ఇస్తున్నారని ప్రచారం ఉంది. అయితే.. కేసీఆర్ బయటకు రాకపోవడానికి అనారోగ్య కారణాలు ఉన్నాయని ఇటీవల కేటీఆర్ చెప్పుకొచ్చారు. సరే ఏది ఏమైనప్పటికీ పది నెలలుగా ఆయన మాత్రం ఒక్క ప్రెస్ మీట్ పెట్టింది లేదు.. ఒక ప్రకటన సైతం ఇచ్చింది లేదు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పెద్ద సంఖ్యలో క్యాడర్‌ను కోల్పోయింది. బీఆర్ఎస్ తరఫున గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కూడా ఇప్పటికే కాంగ్రెస్ గూటికి చేరారు. మరికొంత మంది వెళ్లిపోయేందుకు రెడీ అయిపోయారు. ఇలా పార్టీ పరిస్థితి రోజురోజుకూ దివాలా తీస్తోంది. ఈ క్రమంలో పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయినప్పటి నుంచి సీనియర్ నేతలు, మాజీమంత్రులు కేటీఆర్, హరీశ్ రావులే పార్టీని నడిపిస్తూ వస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలపై కొట్లాడుతున్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై నిలదీస్తున్నారు. నిరసనల్లోనూ పాల్గొంటున్నారు. అటు సోషల్ మీడియాలో ప్రభుత్వంపై విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఇప్పుడు.. తాజాగా బీఆర్ఎస్ తీసుకున్న రాష్ట్రవ్యాప్తంగా పార్టీ క్యాడర్‌లో చర్చకు దారితీసింది. ఇంతకీ ఆ నిర్ణయం ఏంటి..? పార్టీ ఏం చేయబోతోంది అంటే.. మరికొద్ది రోజుల్లోనే బీఆర్ఎస్ కీలక నేతలైన కేటీఆర్, హరీశ్ రావు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించబోతున్నారు. అది కూడా.. ఉత్తర తెలంగాణలో కేటీఆర్, దక్షిత తెలంగాణ మొత్తంగా హరీశ్ పాదయాత్ర చేయనున్నట్లుగా తెలుస్తోంది. కేసీఆర్ డైరెక్షన్‌లోనే వీరు పాదయాత్రకు సిద్ధమవుతున్నారట. ఇందుకు సంబంధించి ఇప్పటికే రూట్ మ్యాప్ కూడా సిద్ధమైనట్లుగా ప్రచారం జరుగుతోంది. ఎవరు ఎక్కడి నుంచి ప్రారంభించాలి..? ఎక్కడ ముగించాలి..? అనే అంశంపై కేసీఆర్ ప్రత్యేకించి శ్రద్ధ పెట్టి రూట్ మ్యాప్ రెడీ చేసినట్లుగా పార్టీలో ప్రచారం నడుస్తోంది. మరికొద్ది రోజుల్లోనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. ఆ తరువాత మున్సిపల్ ఎన్నికలు వస్తాయి. అయితే.. అసెంబ్లీ ఎన్నికలు రావాలంటే మరో నాలుగేళ్లు ఆగాల్సిందే. మరి ఈ క్రమంలో ఇప్పుడే ఈ ఇద్దరు నేతలు పాదయాత్రలు చేపడితే పార్టీకి మైలేజీ వస్తుందా..? అధినేత అనుకున్న లక్ష్యం సాధ్యపడుతుందా..? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు ఈ పాదయాత్ర మైలేజీ ఉంటుందా అనేది అర్థం కాని పరిస్థితి. మొత్తానికి బీఆర్ఎస్ కూడా పాత పంథానే ఎంచుకోవడంపై పలువురు పార్టీ నేతలు కూడా పెదవి విరుస్తున్నారట.

## బైకు దొంగల ముఠా అరెస్టు

నల్గోండ వరస బైకు చోరీలకు పాల్పడుతున్న ఎనిమిది మంది ముఠాను సూర్యాపేట జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు ఏపి రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు. పార్కింగ్ చేసి ఉన్న ఖరీదైన బైకులనే ముఠా టార్గెట్ చేస్తున్నట్టు, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పట్టుబడ్డ నిందితుల నుంచి 25 లక్షల 10 వేల విలువ గల 27 బైకులు స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించారు.

# భారత్ లో విధ్వంసానికి 50కు పైగా సంస్థలు

న్యూఢిల్లీ, నవంబర్ 5, భారత్‌లో విధ్వంసాలు సృష్టించి అశాంతి నెలకొల్పడం, ఆర్థికంగా పతనం చేయడమే తమ ఏకైక విదేశీ విధానంగా దాయాది దేశం పాకిస్తాన్ పెంచిపోషించిన సీమాంతర ఉగ్రవాదం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం యావత్ ప్రపంచం ఏదో ఒక రూపంలో ఉగ్రవాద ముప్పు ఎదుర్కొంటోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైనటువంటి భారత్‌కు ఈ ముప్పు కొన్ని దశాబ్దాలుగా ఉంది. భారత్‌లో విధ్వంసాలు సృష్టించి అశాంతి నెలకొల్పడం, ఆర్థికంగా పతనం చేయడమే తమ ఏకైక విదేశీ విధానంగా దాయాది దేశం పాకిస్తాన్ పెంచిపోషించిన సీమాంతర ఉగ్రవాదం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబై సహా దేశంలోని అనేక నగరాలు ఉగ్రవాద దాడులను తీవ్రంగా ఎదుర్కొన్నాయి. వందల మంది ప్రాణాలను పొట్టన బెట్టుకున్నాయి. ప్రజాస్వామ్య దేవాలయం అయిన పార్లమెంట్‌పైనే ఉగ్రవాదులు దాడికి తెగబడ్డ ఘటనలను దేశం చూసింది. ముంబై మారణహోమం యావత్ ప్రపంచాన్నే ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. ఏ నిమిషం ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. ఎప్పుడు ఏ రూపంలో ఉగ్రమూక దూసుకొస్తుందో నిఘాకు చిక్కడం లేదు. పాకిస్థాన్ ఆర్మీ సహకారంతో.. ఉగ్రవాద సంస్థలన్నీ ఉమ్మడి కుట్రలతో భారత దేశాన్ని టార్గెట్ చేస్తున్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను వేదికగా చేసుకుని.. ఉగ్రమూకలు రెచ్చిపోతున్నాయి. వరుస ఉగ్రవాద దాడుతలో అలజడి సృష్టిస్తున్నాయి. భారతదేశంలో ఉగ్రవాద సమస్య విస్తరిస్తున్న క్యాన్సర్ లా మారుతోంది. కశ్మీర్ లోయలో మొదలైన ఈ సమస్య ఇప్పుడు భారతదేశంలోని అనేక రాష్ట్రాలకు పాకింది. ఎన్ఐఏచే నిషేధించబడిన భారతదేశంలోని ఉగ్రవాద సంస్థల ఇవే

ఎన్ఐయే నిషేధించిన తీవ్రవాద గ్రూపుల జాబితా

× బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్
× ఖలిస్తాన్ కమాండో ఫోర్స్
× ఖలిస్తాన్ జిందాబాద్ ఫోర్స్
× అంతర్జాతీయ సిక్కు యూత్ అసోసియేషన్
× లష్కర్-ఏ-తైబా/పస్బాన్-ఏ-అహ్లే హదీస్
× జైష్-ఎ-మొహమ్మద్/తెహ్రీక్-ఎ-ఫుర్కాన్
× హర్కత్-ఉల్-ముజాహిదీన్ లేదా హర్కత్-ఉల్-అన్సార్ లేదా హర్కత్-ఉల్-జిహాద్-ఇ-ఇస్లామీ లేదా అన్సార్-ఉల్-ఉమ్మా (ంజజ)
× హిజ్బ్-ఉల్-ముజాహిదీన్/హిజ్బ్-ఉల్-ముజాహిదీన్ పీర్ పంజాల్ రెజిమెంట్
× అల్-ఒమర్-ముజాహిదీన్
× జమ్మూ కాశ్మీర్ ఇస్లామిక్ ఫ్రంట్
× యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం (జఒఈం)
× అస్సాంలో నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడోలాండ్ (ఔఆఈః).
× పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (ఖఒం)
× యునైటెడ్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ (జఔఒఈ)
× కంగ్లీపాక్ పీపుల్స్ రివల్యూషనరీ పార్టీ (ఖఖీఇఖంఐ)
× కంగ్లీపాక్ కమ్యూనిస్ట్ పార్టీ (ఐఅఖ)
× కంగ్లీ యాయోల్ కాన్బా లూప్ (ఐజఐఒ)
× మణిపూర్ పీపుల్స్ లిబరేషన్ ఫ్రంట్ (ఓఖఒఈ)
× ఆల్ త్రిపుర టైగర్ ఫోర్స్
× నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర
× లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఒఖఇ)
× స్టూడెంట్స్ ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా
× దీందర్ అంజుమన్
× కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్) ? పీపుల్స్ వార్, దాని అన్ని సంస్థలు .. ఫ్రంట్ సంస్థలు
× మావోయిస్ట్ కమ్యూనిస్ట్ సెంటర్ (ఓఅఅ), దాని అన్ని సంస్థలు .. ఫ్రంట్ సంస్థలు
× అల్ బదర్
× జమియత్-ఉల్-ముజాహిదీన్
× భారత ఉపఖండంలో అల్-ఖైదా/అల్-ఖైదా (ంఖిమా) .. దాని అన్ని అనుబంధ సంస్థలు
× దుఖ్తరన్-ఎ-మిల్లత్ (ఆఇఓ)
× తమిళనాడు లిబరేషన్ ఆర్మీ (ఁఔఒం)
× తమిళ నేషనల్ రిట్రీవల్ ట్రూప్స్ (ఁఔఖీ)
× ఆల్ ఇండియా నేపాలీ యూనిటీ సొసైటీ (ంఃఔఇూ)
× కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) దాని అన్ని సంస్థలు .. రాబోయే సంస్థలు
× ఇండియన్ ముజాహిదీన్, దాని అన్ని సంస్థలు.. రాబోయే సంస్థలు
× గారో నేషనల్ లిబరేషన్ ఆర్మీ (ఉఔఒం), దాని అన్ని శాఖలు.. తదుపరి సంస్థలు
× కమ్తాపూర్ ముక్తి సంగతన్, దాని అన్ని సంస్థలు .. రాబోయే సంస్థలు
× ఇస్లామిక్ స్టేట్/ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ .. లెవాంట్/ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్.. లెవాంట్
× ఖొరాసన్ ప్రావిన్స్‌లోని సిరియా/దైష్/ఇస్లామిక్ స్టేట్ (మాఐఖ)/మామా విలాయత్ ఖొరాసన్/ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్.. షామ్-ఖొరాసన్ (మామా-ఐ) దాని అన్ని అనుబంధ సంస్థలు
× నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ (ఖప్లాంగ్) శిఔాఅఔ(ఐ)ఠి, దాని అన్ని సంస్థలు మరియు తదుపరి సంస్థలు
× ఖలిస్తాన్ లిబరేషన్ ఫోర్స్ దాని అన్ని సంస్థలు
× తెహ్రీక్-ఉల్-ముజాహిదీన్ దాని అన్ని సంస్థలు
× జమాత్-ఉల్-ముజాహిదీన్ బంగ్లాదేశ్ లేదా జమాత్-ఉల్-ముజాహిదీన్ ఇండియా లేదా జమాత్-ఉల్-ముజాహిదీన్ హిందుస్థాన్ దాని అన్ని సంస్థలుఇక్కడ ఇవ్వబడిన సమాచారానికి మూలం నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎన్ఐఏ అధికారిక వెబ్‌సైట్. మీరు క్రాస్ చెక్ చేయాలనుకుంటే ఆ వెబ్ సైట్లోకి వెళ్లి పూర్తి సమాచారం తెలుసుకోవచ్చు.

# బరి తెగిస్తున్న కెనడా...

న్యూఢిల్లీ, నవంబర్ 5, (న్యూస్ పల్స్) ఖలిస్తానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యను అడ్డం పెట్టుకుని భారత్‌ను విశ్వ వేదికపై దోసిగా నిలబెట్టేందుకు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రయత్నిస్తున్నారు. ఇందుకు భారత వ్యతిరేక దేశాలను కూడగట్టుకుంటున్నారు. భారత ఎదుగుదలను ఓర్వలేని దేశాలు నెనడాను రెచ్చగొడుతున్నాయి. ఈ క్రమంలో ట్రూడో స్వామి కార్యంతోపాటు స్వకార్యం నెరవేర్చుకునే పనిలో పడ్డారు. వచ్చే ఏడాది జరిగే కెనడా ఎన్నికల్లో మరోసారి గెలిచేందుకు ఆ దేశంలో 7 శాతం ఉన్న సిక్కుల మద్దతు కోసం భారత్‌పై పదే పదే నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. భారత్ గురించి అమెరికా మీడియాకు లీకేజీలు ఇస్తున్నారు. ఈ క్రమంలో భారత్?కెనడా మధ్య దౌత్య సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి. ఖలిస్థానీ ఉగ్రవాదులు ఇదే అదనుగా రెచ్చిపోతున్నారు. తాజాగా కెనడాలోని బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయం లక్ష్యంగా దాడులు చేశారు. భక్తులపైనా దాడి చేశారు. దీనిని ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్రంగా పరిగణించారు. తమ దేశంలోని ప్రజలు అన్ని మతాలను పాటించే హక్కును కాపాడతామని పేర్కొన్నారు. ఈ దాడులు ఏమాత్రం మంచిది కాదన్నారు. వెంటనే బ్రాంప్టన్‌లోని ఆలయం వద్ద భద్రతను పటిష్టం చేశారు. ఈ ఘటపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది.ఇదిలా ఉంటే.. ఆలయం కాంప్లెక్స్‌లో కొందరు ఖలిస్థానీలు భక్తులపై దాడులు చేస్తున్న వీడియో వైరల్‌గా మారింది. దీనిపై పీల్ రీజినల్ పోలీస్ విభాగం ప్రతినిధి మాట్లాడారు. తాము ఇంత వరకు ఎవరినీ అరెస్టు చేయలేదని తెలిపారు. ఘర్షణలకు కారణాలు చెప్పలేకపోయారు. ఈ దాడులపై కెనడా ప్రతిపక్ష నేత, కన్జర్వేటివ్ పార్టీ నేత ప్రియర్రె పొయిలీవ్రే స్పందించారు. అందరి మత విశ్వాసాలను పాటించే స్వేచ్ఛ ఉండాలన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ గందరగోళ పరిస్థితులకు ముగింపు పలుకుతానని స్పష్టం చేశారు. మరోవైపు కెనడా ఎంపీ చంద్రార్య స్పందిస్తూ కెనడాలో ఎంత తీవ్రస్థాయిలో హింసాత్మక తీవ్రంఆదం పెరిగిపోయిందో తెలియడానికి ఈ ఘటన నిదర్శనమని తెలిపారు. కెనడాలో హిందువుల ముందుకు వచ్చి తమ హక్కులను కాపాడుకోవాలని సూచించారు. కెనడాలో తీవ్రవాద శక్తులు రాజకీయాల్లోకి, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాల్లోకి కూడా చొరబడ్డాయని ఆరోపించారు. దాడులపై ఎంపీ కెవిన్ వూంగ్ స్పందిస్తూ తీవ్రాదులకు క ఎనడా సురక్షిత ప్రదేశంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. హిందువులు, క్రిస్టియన్లు, యూదులతను రక్షించడంలో కెనడా నాయకులు విఫలమయ్యారని విమర్శించారు.ఇదిలా ఉంటే.. దాడులు చేసినవారిపై చర్యలు తీసుకుంటామని బ్రాంప్లన్ మేయర్ పాక్ర్ బ్రౌన్ హామీ ఇచ్చారు. మత స్వేచ్ఛ అనేది కెనడాలో మౌలిక విలువకు చిహ్నమని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి ప్రార్థనా మందిరాల వద్ద సురక్షితంగా ఉండాలని సూచించారు. ఒంటారియో సిబ్స్ అండ్ గురుద్వారా కౌన్సిల్ కూడా ఈ హింసను ఖండించింది. హింసకు తమ మతంలో స్థానం లేదని తెలిపింది. దీనిపై అధికారుఉల దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని కోరింది.ఇదిలా ఉంటే బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయం వెలుపల నిర్వహిస్తున్న కాన్సులర్ క్యాంప్‌పై ఖలిస్థానీ మద్దతుదారులు దాడి చేయడాన్ని ఒట్టావాలోని ఇండియన్ హైకమిషన్ ఖండించింది. దీని వెనుక భారత వ్యతిరేక శక్తులు ఉన్నాయని ఆరోపించింది. గతంలో మాదిరిగానే ఒట్టావాలోని హైకమిషన్, వాంకోవర్, టోరంటోలోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా సాధారణ కార్యకలాపాల నిమిత్తం క్యాంపులను నిర్వహిస్తోంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో భద్రత పెంచాలని కెనడా అధికారులు కోరారు.

మోడీ ఆగ్రహం

కెనడాలోని హిందూ భక్తులపై ఖలిస్థానీ గ్రూప్ నకు చెందిన కొంత మంది వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. బ్రాంప్టన్ లో ఉన్న హిందూ సభా దేవాలయంలో భక్తులపై ఖలిస్థానీలు దాడి చేశారు. కెనడాలో హిందూ భక్తులపై, హిందూ దేవాలయంపై జరిగిన దాడి పట్ల ప్రధాని మోడీ తీవ్రంగా స్పందించారు. ట్విట్టర్ వేదికగా ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. “ఉద్దేశపూర్వకంగా హిందూ దేవాలయం మీద జరిగిన దాడిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. కెనడాలో భారత దౌత్యవేత్తలను బెదిరింపులకు గురిచేసే పిరికిపంద యత్నాలుగా భావిస్తున్నాను. ఇలాంటి హింసాత్మక చర్యలు భారత స్థైర్యాన్ని ఏమాత్రం దెబ్బతీయలేవు. కెనడా ప్రభుత్వం ఈ ఘటనపై చట్టపరంగా వ్యవహరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను” అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. కెనడా, భారత్ నడుమ దౌత్య వివాదం చెలరేగిన నేపథ్యంలో ప్రధాని మోడీ తొలిసారి స్పందించారు.లోని హిందూ ఆలయాన్ని లక్ష్యంగా చేసుకొని వేర్పాటువాద గ్రూపులు దాడికి తెగబడటం పట్ల భారతీయ విదేశాంగ శాఖ సీరియస్ గా స్పందించింది. కెనడాలో భారతీయుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసింది. “కెనడాలోని హిందూ దేవాలయం మీద, హిందూ భక్తుల మీద ఉగ్రవాదులు, వేర్పాటువాదుల హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ తరహా దాడుల నుంచి అన్ని ఆలయాలను కాపాడాలని కెనడా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

హింసకు కారకులైన వారిని శిక్షిస్తారని మేం భావిస్తున్నాం. కెనడాలో మా దేశ ప్రజల భద్రత గురించి తీవ్ర ఆందోళన చెందుతున్నాం. భారతీయులకు కాన్సులర్ సేవలు అందించే దౌత్యవేత్తలు ఈ తరహా బెదిరింపులకు తలొగ్గరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి” అని విదేశాంగశాఖ తేల్చి చెప్పింది.

# గ్రాడ్యుయేట్ ఓటర్ల నిర్లిప్తత

కరీంనగర్, నవంబర్ 6,కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి కీలకమైన ఓటరు నమోదు ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. సెప్టెంబర్ 30న మొదలైన ప్రక్రియ నవంబర్ 6వ తేదీ వరకు కొనసాగుతుందని ఎన్నికల కమిషన్ గడువు విధించింది. ఈ గడువు ముగియడానికి కేవలం రెండు రోజులు మాత్రమే ఉన్నా ఇప్పటి వరకు ఓటర్ల నమోదు పదిహేను శాతం కూడా దాటకపోవడం చర్చనీయాంశంగా మారింది.ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో ఐదు నుంచి పది లక్షల వరకు గ్రాడ్యుయేట్లు ఉంటారని అంచనా వేయగా సోమవారం వరకు కేవలం ఒక లక్షా 3 వేల 234 మంది మాత్రమే ఓటర్ల నమోదు అయ్యారు. మరో లక్ష 24 వేల 386 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. రాజకీయ పార్టీలన్నీ కూడా ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి లోలోన కసరత్తు చేస్తున్నాయే తప్ప గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు విషయంలో తగిన శ్రద్ధ చూపడం లేదని తెలుస్తోంది. ప్రధానంగా ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఓటరు ఐడీ కార్డు ఉంటేనే ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోందిసాధారణ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగం కోసం ఎన్నికల కమిషన్ 14 రకాల గుర్తింపు కార్డులను అనుమతిచ్చింది. ఆధార్ కార్డుతో పాటు పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, పాస్ పోర్టు, ఇతరాత్ర పలు కార్డులను అధికారికంగా ధృవీకరించింది. అత్యధికులకు ఆధార్ కార్డు అందుబాటులో ఉండటం.. లేకున్నా అప్పటికప్పుడు పొందే సదుపాయం కూడా అందుబాటులో ఉండటంతో ఇప్పటి వరకు సాధారణ ఎన్నికలకు సంబంధించి సమస్య ఏర్పడలేదు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక వరకు వచ్చే సరికి ఆధార్ కార్డుతోపాటు ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఓటరు ఐడీ కార్డు తప్పనిసరి అని షరతు విధించింది. గడిచిన పలు ఎన్నికల్లో ఆధార్ కార్డుకే ప్రాధాన్యత ఉండటంతో ప్రతీ ఒక్కరూ దానికే పరిమితమయ్యారు. ఆధార్ కార్డు లేకముందు ఓటరు ఐడీ కార్డు తీసుకున్నవారు ఆధార్ కార్డు వచ్చాక ఓటరు ఐడీని విస్మరించారు.అసలు ఉందో లేదో కూడా తెలియక కొందరు.. ఎలా పొందాలో తెలియక మరికొందరు .. ఇప్పుడు ఓటరు ఐడీ కార్డు అవసరమా అని మరికొందరు ఈ ఎన్ రోల్ మెంట్ కు దూరంగా ఉండిపోయారని తెలుస్తోంది. ఓటరు ఐడీ కార్డు లేకుండా ఎన్ రోల్ మెంట్ జరిపించేందుకు ఎన్నికల కమిషన్ మినహాయింపు ఇస్తే తప్ప ఈ రెండు రోజుల్లో ఆశించిన మేరకు ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతమయ్యే అవకాశం లేదని తెలుస్తోందిప్రాధాన్యత క్రమంలో ఎమ్మెల్సీని ఎన్నుకోనున్న నేపథ్యంలో తమకు అనుకూలంగా ఉండే పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించేందుకు పలువురు అభ్యర్థులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. పలు చోట్ల ఓటరు నమోదు కోసం కార్యాలయాలు ఏర్పాటు చేశారు. మరి కొందరు ప్రైవేటు వ్యక్తులను నియమించుకొని ఫోన్ల ద్వారా సమాచారం సేకరించి నమోదు ప్రక్రియ చేపడుతున్నారు.తమ వద్ద పని చేస్తున్నా, తమకు సన్నిహితంగా ఉన్న, పరిచయం ఉన్న వారి ద్వారా కూడా ఎన్ రోల్ మెంట్ కోసం ప్రయత్నిస్తున్నారు. ఎవరికి వారు లక్ష నుంచి రెండు లక్షల వరకు పట్టభద్రులను ఓటర్ లుగా నమోదు చేయించడమే లక్ష్యంగా పెట్టుకున్నామంటూ పలుమార్లు ప్రకటనలు చేస్తూ వచ్చారు. ఒకవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నేతలు పెరిగిపోతుండటంతో ఈసారి గతానికి భిన్నంగా పెద్ద ఎత్తున ఎన్ రోల్ మెంట్ జరిగే అవకాశం ఉంటుందని అందరూ అంచనా వేశారు.కానీ గడిచిన 35 రోజుల్లో లక్ష 3 వేల మంది ఓటర్లుగా నమోదు కావడం మరో లక్ష 24 వేలమంది దరఖాస్తులు పరిశీలనలో ఉండడం చూస్తే రెండున్నర లక్షల మంది కూడా ఓటర్లగా నమోదు అయ్యే పరిస్థితి కనిపించడం లేదు.మందకొడిగా జరుగుతున్నందున ఎన్నికల కమిషన్ గడువు పొడగిస్తుందా లేక ఇక్కడికే పరిమితం చేస్తుందా అన్న దానిపై ఇప్పుడు ఆసక్తి వ్యక్తమవుతోంది. ఈ రెండు రోజుల్లో మొత్తం అంచనాలో కేవలం 20 శాతం మేరకే గ్రాడ్యుయేట్లు తమ ఎన్ రోల్ మెంట్ నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. గడువు పెంచి ఓటరు ఐడీ కార్డు మినహాయింపు ఇస్తే తప్ప కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు నమోదు ప్రక్రియ పుంజుకునే అవకాశం లేదని తెలుస్తోంది. దీనిపై అధికార కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ చొరవ చూపితే తప్ప ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సడలించుకునే అవకాశం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఫిబ్రవరి మాసంలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న అభ్యర్థులు రెండు, మూడు మాసాలుగా ప్రచారాన్ని ఉధృతంగా కొనసాగిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచే పలువురు నేతలు ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అమితాసక్తి చూపుతున్నారు. నిత్యం ఏదో ఒక జిల్లాల్లో గ్రాడ్యుయేట్లను కలుసుకొని ఎన్నికల్లో మద్దతును కోరుతూ ప్రచారం కొనసాగిస్తున్నారు. ఎన్నికల కోడ్ లేకపోవడంతో యదేచ్ఛగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్యాలయాల్లో తమ ప్రచారం నిర్వహిస్తూ మద్దతును కూడగట్టుకునే దిశగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

మరో రెండు మాసాల్లోగా నాలుగు జిల్లాల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ప్రచారం కొనసాగించడం ద్వారా గ్రాడ్యుయేట్లకు పరిచయం కావాలనే ఆకాంక్షతో అభ్యర్థులందరూ పోటాపోటీగా ప్రచారం వైపు దృష్టి సారిస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో విద్యాసంస్థల అధినేతలు, డాక్టర్లు, లాయర్లు, రాజకీయ పార్టీల నాయకులు పలువురు పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతుండటంతో ఆరు మాసాల ముందే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల వాతావరణం వేడెక్కింది.

# మద్యంపై 140 శాతం పన్ను...

హైదరాబాద్, నవంబర్ 5, దేశవ్యాప్తంగా మద్యం సేల్స్ ఎలా ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అందుకే మద్యం దుకాణాలు దక్కించుకునేందుకు విపరీతమైన పోటీ ఉంటుంది. కాసుల పంట ఉంటుంది కాబట్టే.. మద్యంను క్యాష్ చేసుకోవాలని ప్రతి రాష్ట్రం కూడా చూస్తుంది. ఇందుకోసం రాష్ట్రాలు తమకు నచ్చిన విధంగా పాలసీలను తయారుచేసుకుంటూ ఉంటాయి. అయితే ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ మద్యం ట్యాక్స్ టాప్ అని తెలుస్తోంది లెక్కలను బట్టి. అవును? తెలంగాణలో మద్యం ట్యాక్స్ దేశంలోనే అత్యధికం.. రాష్ట్రంలోని నాన్-డ్యూటీ పెయిడ్ లిక్కర్.. కేసులు గత రెండు సంవత్సరాల్లో 300% పెరిగాయి. ఈ పెరుగుదలకు ప్రధాన కారణం, రాష్ట్రంలో 140% నుండి 250% వరకు ఉండే అధిక పన్నులు. తెలంగాణలో లిక్కర్‌పై 70% వ్యాట్ స్థిరంగా ఉండగా, ఎక్సైజ్ డ్యూటీ 70% నుండి 120% వరకు ఉంటుంది. విదేశీ మద్యం విషయంలో, ఈ ఎక్సైజ్ సుంకం 150% వరకు పెరగవచ్చు. ఇది మొత్తం పన్నును 220% నుండి 250% వరకు పెంచుతుంది. దీంతో తెలంగాణలో రేట్లు అధికంగా ఉండటం చేత.. పక్క రాష్ట్రాల నుంచి మద్యం తరలిస్తూ.. పట్టుబడుతున్నారు.తెలంగాణ ప్రభుత్వం మద్యం విక్రయాల ద్వారా అధిక ఆదాయం సాధించాలనే ఉద్దేశంతో, ఇతర రాష్ట్రాల కంటే పన్ను రేట్లను భారీగా పెంచింది. ఇప్పుడున్న రేట్ల ప్రకారం, ప్రతి మద్యం బాటిల్‌పై పన్ను 140% నుండి 250% మధ్య పన్ను ఉంటుంది. ఈ విధమైన పన్నులు రాష్ట్రం అంతటా అమలులో ఉన్నాయి. దాంతో ప్రతి బాటిల్ ఖరీదు పెరుగుతోంది.మహారాష్ట్ర వంటి పక్క రాష్ట్రాల్లో అయితే 83% వరకే పన్ను ఉంది. కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాల్లో పన్ను రేట్లు 70% నుండి 80% మధ్య ఉంటాయి. ఆయా రాష్ట్రలతో పోల్చితే మన స్టేట్‌లో పన్ను బాగా ఎక్కువ. మహారాష్ట్రలో ఎక్సైజ్ డ్యూటీ మాత్రమే కాకుండా, పన్ను రేట్లు కూడా నియంత్రణలో ఉంటాయి. అంతేకాదు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో కూడా పన్ను రేట్లు తక్కువగా ఉండటం వల్ల, మద్యం కొనుగోలు ఆ రాష్ట్రాల్లో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటుంది. తెలంగాణలో మద్యం ధరలు అధికంగా ఉండడంతో, పక్క రాష్ట్రాల నుండి అక్రమ రవాణా జరగటం ప్రారంభమైంది. ఎక్కువ రేట్లు ఉండటం వల్ల మద్యం వినియోగదారులు కర్ణాటక లేదా ఆంధ్రప్రదేశ్ వంటి సరిహద్దు ప్రాంతాలకు వెళ్లి తక్కువ ధరలకు మద్యం కొనుగోలు చేస్తున్నారు. అలా మద్యం తరలిస్తూ దొరుకుతుండటంతో? రాష్ట్రంలో ఔఆఖఒ కేసులు పెరుగుతున్నాయి.

పక్క రాష్ట్రాల నుంచి లిక్కర్ అక్రమ రవాణా.. తెలంగాణ ప్రభుత్వ ఆదాయంపై ప్రభావం చూపుతోంది. ప్రజలు ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తీసుకురావటం వల్ల, రాష్ట్రానికి తగినంత ఆదాయం అందడం లేదు. ఈ పరిస్థితులను చక్కదిద్దడానికి ప్రభుత్వం మద్యం ధరలపై సమీక్ష చేయడం అవసరం. లేని పరిస్థితుల్లో రాష్ట్ర ఆదాయ వనరులను ప్రభావం పడుతుంది.

## డిసెంబర్ నాటికి రైతు భరోసా

నిజామాబాద్, నవంబర్ 5, రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా పథకం అమలుపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరు నుంచి రైతు భరోసా డబ్బులు అన్నదాతల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకుంటుంది. ఈ పథకానికి నిధులు సర్దుబాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖను ఆదేశించారు.రైతు భరోసాపై తెలంగాణ సర్కార్ బిగ్ అప్డేట్ ఇచ్చింది. ఈ నెలాఖరు నుంచి రైతు భరోసా కింద ఎకరాకు రూ.7500 పెట్టుబడి సాయం అందించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. ఇందుకోసం ప్రభుత్వం నిధులు సమీకరిస్తుంది. రైతు భరోసా పథకానికి నిధులు సర్దుబాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖను ఆదేశించినట్లు తెలుస్తోంది. ఒక ఎకరా మొదలుపెట్టి...డిసెంబర్ చివరి నాటికి రైతు భరోసా నిధులు పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. అయితే ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా అందిస్తారో తెలియాల్సి ఉంది. 7.5 లేదా 10 ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తారని ప్రచారం జరుగుతోంది. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఒక్కొక్కటి అమల్లోకి తెస్తుంది. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే రైతు రుణ మాఫీ పథకం అమలు చేయగా... తాజాగా రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రైతు భరోసా డబ్బులను ఈ నెలాఖరు నుంచి అన్నదాతల ఖాతాల్లో జమ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. ఈ పథకం కింద ఎకరాకు రూ.7500 చొప్పున నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. దసరా నుంచే రైతు భరోసా పంపిణీ చేయాలని ప్రభుత్వం భావించింది. అయితే నిధుల కొరతతో ఆలస్యం అయినట్లు సమాచారం.తాజాగా రైతు భరోసా నిధులను సర్దుబాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆర్థికశాఖను ఆదేశించినట్లు తెలుస్తోంది. ఆరు గ్యారంటీల అమలుపై ప్రతిపక్షాల నుంచి ఒత్తిడి పెరుగుతుండడతో ఆ దిశగా ప్రభుత్వం కార్యాచరణ వేగవంతం చేసింది. ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకూడదనే ఉద్దేశంతో రైతు భరోసా అమలుపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకం అమలు విషయంపై కొంత గందరగోళం నెలకొంది. ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తారనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. నవంబర్ చివరిలో ప్రారంభించి డిసెంబర్ లోగా రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమచేయాలని ప్రభుత్వం యోచిస్తుంది. 45 రోజుల వ్యవధిలో....పది రోజులకు రూ.1,500 కోట్ల నుంచి రూ.2 వేల కోట్ల చొప్పున జమ చేసి, మొత్తంగా రూ.7 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేయాలని రేవంత్ సర్కార్ ఆలోచన చేస్తుంది. ఈ మేరకు ఆర్థిక శాఖ నిధుల సమీకరణపై దృష్టి పెట్టింది.బీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయేతర భూములకు కూడా రైతు భరోసా ఇచ్చారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం పంట భూములకు మాత్రమే రైతు భరోసా అందించాలని నిర్ణయించింది. రాళ్లు, గుట్టలు, హైవేలు, రోడ్లు, వెంచర్ల భూములకు పెట్టుబడి సాయం ఇచ్చేది లేదని స్పష్టం చేసింది. ఇప్పటికే దీనిపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని రైతులు, రైతు సంఘాలు, ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసుకుంది. దీనిపై కేబినేట్ సబ్ కమిటీని సైతం నియమించిందిఎక్కువ మంది రైతులకు పది ఏకరాల వరకు రైతు భరోసా ఇస్తే సరిపోతుందని గ్రామ సభల్లో అభిప్రాయం వ్యక్తం చేశారు. మరికొంతమంది 7.5 ఎకరాల వరకు ఇవ్వాలని సూచించారు. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అయితే ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీ ఈ పథకంపై మార్గదర్శకాల డ్రాఫ్ట్ నోట్ సిద్ధం చేసింది. ఈ గైడ్ లైన్స్ పై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చర్చించనున్నట్లు తెలుస్తోంది. స్థానిక ఎన్నికలకు ముందే రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్లో జమ చేయనున్నట్లు తెలుస్తోంది.

# మహిళా సంఘాల ధర్నా

యాదాద్రి భువనగిరి రామన్నపేట పట్టణ కేంద్రంలో మహిళ సంఘాల సభ్యులు చిట్యాల భువనగిరి రోడ్డుపై బైఠాయించారు. దుబ్బాక గ్రామంలో వివిధ మహిళ సంఘాల నుంచి 70లక్షల రూపాయలు పక్కదారి పట్టాయని ఆరోపించారు. సంఘాల నుంచి లోన్ ద్వారా వి.బి.కే లింగస్వామి చేతివాటం చూపించాడు. . నెలనెలా డబ్బులు చెల్లించిన రుణం ఖాతాలో జమా కానీ వైనం బయటపడింది. బ్యాంకు అధికారుల కనుసన్నల్లో జరిగిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేసారు. మా డబ్బులు అకౌంట్లలో జమా చేసే వరకు ధర్నా విరమించేది లేదని అన్నారు. అరగంట పాటు ధర్నా జరిగింది. రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు సర్దిచెప్పారు.

# సినిమా



## అలా చేస్తే అద్భుతం



పూరి మ్యూజింగ్స్ పేరుతో పలు ఆసక్తికర విశేషాలు పంచుకునే దర్శకుడు పూరి జగన్నాథ్ కొంత విరామం అనంతరం సోమవారం కొత్త పాడ్‌కాస్ట్ విడుదల చేశారు. జపాన్ వాసులు ఫాలో అయ్యే 'వాబీ సాబీ' గురించి అందులో మాట్లాడారు. ఆ సంగతులు ఆయన మాటల్లోనే.. "జపాన్ సంస్కృతిలో పుట్టుకొచ్చిన పలు అందమైన భావనల్లో వాబీ సాబీ ఒకటి. అసంపూర్ణతలో అందాన్ని చూడడమనే బ్యూటిఫుల్ థియరీ అది. మన జీవితంలో ఎదురయ్యే అసంపూర్ణమైన వాటిని, అవాస్తవాలను అంగీకరించడం, వాటిలో అందాన్ని గుర్తించడం దాని ఉద్దేశం. అది బుద్ధిజం నుంచి వచ్చింది. వాబీ అంటే ప్రకృతి అందం. సాబీ అంటే కాలంతో కరిగిపోయే పాతదనపు అందం. ఈ రెండింటినీ మనం అంగీకరించక తప్పదు. అందమైన పువ్వు వాడిపోయి రాలిపోతుంది. మనం కూడా వృద్ధాప్యంలో వంగిపోయి రాలిపోతాం. ఎందుకంటే జీవితం అసంపూర్ణం. మార్పులు జరుగుతూనే ఉంటాయి. వాటిని మనం అంగీకరించాలి. రాలిన ఆకుల్లో, 80 ఏళ్ల మీ అమ్మమ్మలో ఎంతో అందం ఉంది. పాత లాంతరు, కాశీలో కొన్న చెంబు, ఎప్పుడో బర్మా నుంచి తీసుకొచ్చిన పెట్టె, నువ్వు పుట్టక ముందు ప్రింట్ అయిన పుస్తకంలాంటి వాటిని చూస్తే అవి చాలా కథలు చెబుతాయి. వాటి వయసు, అనుభవం మనకు కనిపిస్తాయి. తెలియని అందాన్ని చూడొచ్చు" "కాలం గడుస్తున్నకొద్దీ వస్తువులు, మనుషుల్లో ఎన్నో మార్పులు వస్తుంటాయి. ప్రతి మార్పులో మనం అందం చూడగలిగాం. జపాన్ వాళ్లు తమ జీవితంలో వాబీ సాబీని భాగం చేసుకున్నారు. ఆ కాన్సెప్టుతోనే టీ కప్పు నుంచి ఫర్నిచర్ వరకూ అన్నీ తయారు చేస్తున్నారు. పెద్ద చెట్టును నరికి.. కొత్త హంగులు దిద్దకుండా దాన్నే డైనింగ్ టేబుల్‌లా తీర్చిదిద్దుతారు. కొమ్మకు పగుళ్లు ఉన్నా, రంధ్రం పడినా పట్టించుకోరు. పాత, కొత్తదనం కలిపి ఎన్నో రకాల వస్తువులు రూపొందిస్తున్నారు. మీ ఇంటినీ వాబీ సాబీ ఫర్నిచర్‌తో నింపేయండి. అది మీ సింప్లిసిటీకి నిదర్శనం. ఈ పద్ధతిలో మీరు ఇల్లు కూడా నిర్మించుకుంటే అద్భుతం. ఎన్నేళ్లైనా మీ ఇల్లు మీకు బోర్ కొట్టదు. ఎంతో ప్రశాంతత లభిస్తుంది. మీ ఆలోచనా విధానం మారుతుంది. మీరు ఆర్కిటెక్ట్ అయితే మీ డిజైన్స్‌లో వాబీ సాబీని భాగం చేయండి. ఫర్నిచర్, ఫ్యాబ్రిక్.. ఇలా అన్నింటినీ ఇన్‌పెర్‌ఫెక్షన్‌తో చేయండి. పర్‌ఫెక్ట్‌గా ఉండకూడదు. ఏదీ సంపూర్ణంగా లేదు అనేలా మీ డిజైన్ ఉండాలి" అని వివరించారు.

## 'థగ్ లైఫ్' పాట చిత్రీకరణలో త్రిష


అందం, అభినయంతో దక్షిణాదిలో తానేంటో నిరూపించుకున్న కథానాయిక త్రిష. కథల ఎంపికలో జోరు చూపిస్తూ సినీ ప్రియులను ఆకట్టుకుంటున్న ఈ భామ.. మరో చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే.కమల్ హాసన్ కథానాయకుడిగా ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తున్న చిత్రం 'థగ్ లైఫ్'. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న చిత్రమిది. సముద్రపు దొంగల నేపథ్యంలో యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇటీవలే ఈ సినిమా చిత్రీకరణ పూర్తయిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రంలో త్రిషతో ఓ పాట సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్లు ఇన్‌స్టా వేదికగా తెలిపింది చిత్రబృందం. ఇందులో శింబు, జోజు జార్జ్, నాజర్, గౌతమ్ కార్తిక్, పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్, అభిరామి, ఐశ్వర్య లక్ష్మి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ చిత్రం త్వరలో సినీ ప్రియుల ముందుకు రానుంది.

## క్రేజీ కాంబినేషన్‌లో 'భైరవం'



క్రేజీ కాంబినేషన్‌లో 'భైరవం'టాలీవుడ్‌లో రూపొందుతున్న మరో మల్టీస్టారర్ సినిమా 'భైరవం'. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ ఈ సినిమాలో స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. సోమవారం ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ని రిలీజ్ చేశారు. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో కనిపిస్తారని ఫస్ట్‌లుక్ పోస్టర్ సూచించింది. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. నియో-నోయిర్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రముఖ తారాగణం, సాంకేతిక సిబ్బంది ఉన్నారు. మనోజ్ మంచు, నారా రోహిత్ ఫస్ట్ లుక్ పోస్టర్లు కూడా ఒకదాని తర్వాత ఒకటి త్వరలో విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే -దర్శకత్వం: విజయ్ కనకమేడల, సినిమాటోగ్రాఫర్: హరి కె వేదాంతం, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి, ఎడిటర్: చోటా కె ప్రసాద్, సంగీతం: శ్రీ చరణ్ పాకాల, డైలాగ్స్: సత్యర్షి, తూమ్ వెంకట్.

## మమ్మల్ని ఉద్ధరిస్తున్నట్టు మాట్లాడతారు..




హీరోయిన్ తాప్సీ ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో హీరోయిన్లతో ఇండస్ట్రీలో ఎలా ప్రవర్తిస్తారో చెప్పారు. 'డంకీ, జూడ్వా2 చిత్రాలకు పెద్దమొత్తంలో పారితోషికాలు అందుకున్నానని ఈ మధ్య కొందరు నాపై కథనాలు రాశారు. వారికి తెలీని విషయం ఏంటంటే, కథానాయికలు అడిగినంత పారితోషికాలు ఇచ్చేలా పరిశ్రమ లేదు. ఇండస్ట్రీలో హీరోయిన్స్‌ని ఒక్కొక్కరూ ఒక్కోలా చూస్తారు. పెద్ద హీరోలున్న సినిమాల్లో హీరోయిన్లకు విలువే ఉండదు. కొందరు హీరోలు ట్రెండింగ్‌లో ఉన్న హీరోయిన్లను ఎంచుకుంటారు. మరి కొందరు తమని డామినేట్ చేయని వాళ్లను హీరోయిన్లుగా తీసుకుంటారు. ఆ విధంగా హీరోయిన్లను హీరోలు డిసైడ్ చేస్తున్న రోజులివి. కొందరు నిర్మాతలైతే మాతో సినిమాలు చేస్తూ మమ్మల్ని ఉద్ధరిస్తున్నట్టు మాట్లాడతారు. ఇలాంటి వారందరితో పోరాటం చేస్తూ ముందుకెళ్తున్నాం. అందుకే పిచ్చిరాతలు రాయకండి.' అంటూ హెచ్చరించారు.

## నువ్వే కావాలయ్యా..




నువ్వే కావాలయ్యా..రవితేజ తమ్ముడు రఘు తనయుడు మాధవ్ హీరోగా నటిస్తున్న సినిమా 'మిస్టర్ ఇడియట్'. సిమ్రాన్ శర్మ కథానాయిక. జేజేఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్‌ఎల్‌పీ పతాకంపై యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జేజేఆర్ రవిచంద్ నిర్మిస్తున్నారు. 'పెళ్లి సందడి' దర్శకురాలు గౌరీ రోణంకి దీన్ని రూపొందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సోమవారం మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సోషల్ మీడియా ద్వారా ఈ సినిమా నుంచి 'కావాలయ్యా..' అంటూ సాగే లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. సాంగ్ కంపోజిషన్, పిక్చరైజేషన్ చాలా బాగుందన్న ఆయన హీరో మాధవ్‌తో పాటు చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పాటను అనూప్ రూబెన్స్ మంచి బీట్‌తో కంపోజ్ చేయగా, భాస్కరభట్ల క్యాచీ లిరిక్స్ అందించారు. గాయని మంగ్లీ ఎనర్జిటిక్‌గా పాడారు. 'కళ్లల్లోకి కళ్లు పెట్టి అదోలా చూశావయ్యా, మాటల్తోనే మనసుకు మందే పెట్టావయ్యా, తస్సాదియ్యా, తస్సాదియ్యా, పచ్చి పచ్చిగ చెప్పాలంటే పిచ్చిగ ఫిదా అయ్యా, పూవుల్తోటి పొట్లం గట్టి మేరె దిల్ దియా, చూస్కోవయ్యా, తీస్కోవయ్యా, కావాలయ్యా, నువ్వే కావాలయ్యా..' అంటూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట అని మేకర్స్ తెలిపారు.

## 'తమ్ముడు'గా నితిన్



'తమ్ముడు'గా నితిన్‌నితిన్ హీరోగా, శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'తమ్ముడు'. ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. సోమవారం ఈ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్‌మెంట్ చేశారు మేకర్స్. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ అందరిలోనూ క్యూరియాసిటీని కలిగిస్తోంది. ఈ చిత్రంలో లయ కీలక పాత్రను పోషిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌లో నిర్మితమవుతున్న 56వ చిత్రమిది. ఈ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉంది. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి సినిమాలు చేయగా, దర్శకుడు శ్రీరామ్ వేణు ఎంసీఏ, వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందించారు. ఇప్పుడు ఈ ముగ్గురి కాంబినేషన్‌లో ఈ సినిమా రిలీజ్‌కు వస్తుండటం సినీ ప్రియుల దృష్టిని మరింతగా ఆకర్షిస్తోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ - కేవీ గుహన్, ఎడిటింగ్ - ప్రవీణ్ పూడి, మ్యూజిక్ - అజనీష్ లోకనాథ్, నిర్మాత - దిల్ రాజు, శిరీష్, రచన -దర్శకత్వం - శ్రీరామ్ వేణు.

## 'గేమ్ ఛేంజర్' టీజర్ వచ్చేస్తుంది



శంకర్ దర్శకత్వంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఈ చిత్రంకి సంబంధించిన అప్ డేట్ ను ప్రకటించారు. ఈ చిత్రం టీజర్ నవంబర్ 9న విడుదల కానున్నట్లు ప్రకటించారు. టీజర్ లాంచ్ ఈవెంట్ లక్నోలో జరగనున్నట్లు పేర్కొన్నారు. గేమ్ ఛేంజర్ టీజర్ లాంచ్ ఈవెంట్‌కు రామ్ చరణ్, ఎస్ శంకర్ సహా టీమ్ మొత్తం హాజరవనుంది. లాంచ్ ఈవెంట్ భారీ ఎత్తున ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. కాగా ఈ చిత్రాన్ని జనవరి 10వ తేదీన విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఒక పోస్టర్ ను విడుదల చేశారు. మూవీ పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో గేమ్ ఛేంజర్ తెరకెక్కుతోంది. బాలీవుడ్ భామ కియారా అద్వాణీ హీరోయిన్. అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్‌జె సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు నిర్మిస్తున్నారు.

## ఫీల్ గుడ్ సినిమా



చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ జంటగా నటించిన సినిమా 'ధూం ధాం'. ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. సాయి కిషోర్ మచ్చా దర్శకుడు. ఈ నెల 8న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో సోమవారం నాయిక హెబ్బా పటేల్ మీడియాతో ముచ్చటించింది. 'డైరెక్టర్ సాయి కిషోర్ చెప్పిన కథ చాలా బాగుంది. మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. ఇలాంటి సినిమా నేను చేసి చాలా కాలమవుతోంది. నాకు రీఫ్రెషింగ్‌గా ఉంటుందని అనిపించి ఓకే చెప్పాను. ఇందులో నా క్యారెక్టర్ పేరు సుహానా. తనొక బబ్లీ గర్ల్. బాగా డబ్బున్న అమ్మాయి. ఇంట్లో ఇచ్చిన ఫ్రీడమ్ వల్ల తను కోరుకున్న వెకేషన్లకు వెళ్తుంటుంది. అలా ఒక వెకేషన్‌లో హీరోను కలుస్తుంది. అక్కడి నుంచి వారి స్నేహం, ప్రేమ మొదలవుతాయి. గోపీ సుందర్ కంపోజ్ చేసిన సాంగ్స్ ఛాట్ బస్టర్స్ అయ్యాయి. ఈ సినిమాలో చాలా మంది పేరున్న ఆర్టిస్టులు ఉన్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్, లవ్, ఎంటర్‌టైన్‌మెంట్‌తో సినిమా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. మంచి ఫీల్ గుడ్ చిత్రమిది'.



# క్రీడలు



## ఆసీస్ సిరీస్‌తో ఎవరు ఉంటారో తెలిపోవడం ఖాయం




న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ కోల్పోయింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో వెనకబడిపోయింది. అప్పటివరకు అగ్రస్థానంలో ఉన్న టీమ్‌ఇండియా సిరీస్ ఓటమితో రెండుకు పడిపోయింది. ఈనెల మూడో వారం నుంచి ఆసీస్‌తో ఐదు టెస్టుల సిరీస్‌ను ఆడనుంది. ఇప్పటికే ఓటమి భారంతో ఉన్న భారత్‌కు మరో షాక్ ఇచ్చేందుకు ఆసీస్ అన్నివిధాలా సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఐదు టెస్టుల సిరీస్‌ను భారత్ 4-0తో గెలవడం కష్టమేనని పేర్కొన్న సన్నీ.. తాజాగా సీనియర్ల భవితవ్యంపైనా స్పందించాడు. ఈ సిరీస్‌తో వారి భవిష్యత్తు తెలిపోతుందని వ్యాఖ్యానించాడు. ''ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్‌ను గెలవడంపైనే దృష్టి సారించాలని గతంలోనే చెప్పా. అది ఎలా అనేది పక్కన పెట్టేయాలి. ఫస్ట్ సిరీస్ నెగ్గాలి. ఆ తర్వాతనే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌పై ఆలోచించాలని న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ ఓటమి అనంతరం భారత్‌కు సూచించా. మొన్నటివరకు అత్యంత బలంగా ఉందనిపించిన టీమ్‌ఇండియాకు ఇప్పుడు కఠిన సవాల్ ఎదురుకానుంది. గత కొన్నేళ్లుగా అదరగొడుతూ వచ్చిన సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇటీవల తమ స్థాయి ప్రదర్శన చేయలేదు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియాను ఓడించిన భారత్.. స్వదేశంలో కివీస్ చేతిలో పరాజయం చవిచూస్తుందని ఎవరూ ఊహించలేదు. ఈ సీనియర్లు కూడా భారీగా పరుగులు చేయడంలో విఫలమమయ్యారు. అందుకే, ఆసీస్‌తో టెస్టు సిరీస్ వీరి భవిష్యత్తును నిర్ణయిస్తుంది. స్వదేశంలో స్పిన్నర్లనే ఎదుర్కోవడంలో తెగ ఇబ్బందిపడ్డారు. అలాంటిది ఆస్ట్రేలియా గడ్డపై పేస్‌కు ఎదురొడ్డి నిలవాలంటే మాటలు కాదు. తమ సత్తాను నిరూపించుకొని కొనసాగుతారా? లేదా? అనేది చూడాలి" అని గావస్కర్ వ్యాఖ్యానించాడు.

## వారియర్స్ ను 125-112 తేడాతో ఓడించిన స్టీఫెన్ కర్రీ



నేషనల్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్, లేదా చీదీూ, ప్రపంచంలోని అత్యుత్తమ బాస్కెట్‌బాల్ క్రీడాకారులను కలిగి ఉన్న ఉత్తర అమెరికా అంతటా 30 జట్లతో కూడిన ప్రొఫెషనల్ బాస్కెట్‌బాల్ లీగ్. 79వ సీజన్ గా 2024-25 కొనసాగుతోంది. అక్టోబర్ 22, 2024న ప్రారంభమైన మ్యాచ్ లు ఏప్రిల్ 13, 2025న ముగుస్తాయి. సోమవారం జరిగిన మ్యాచ్ ను పరిశీలిస్తే.. గాయం నుంచి కోలుకున్న స్టీఫెన్ కర్రీ సెకండ్ ఆఫ్ లో 24 పాయింట్లలో 18 పాయింట్లు సాధించగా, గోల్డెన్ స్టేట్ వారియర్స్ సోమవారం రాత్రి వాషింగ్టన్ విజార్డ్స్ పై 125-112 తేడాతో విజయం సాధించింది. గోల్డెన్ స్టేట్ విజయ పరంపర మొదటి మూడు మ్యాచ్ లు కర్రీ లేకుండా కొనసాగాయి. కానీ అతను కేవలం 24:05 మాత్రమే గేమ్ లో ఉన్నప్పటికీ విజార్డ్స్ తో ప్రారంభించగలిగాడు. 3-0తో స్కోరును ప్రారంభించిన కర్రీ ఆ తర్వాత మళ్లీ గోల్ చేయకపోవడంతో తొలి అర్ధభాగం ముగిసే సరికి వారియర్స్ 54-45తో ఆధిక్యంలో నిలిచింది. గోల్డెన్ స్టేట్ బెంచ్ నుంచి మరో బలమైన సహకారంలో భాగంగా బడ్డీ షీల్డ్ 20 పాయింట్లు సాధించాడు. వారియర్స్ రిజర్వ్ 60-33తో వాషింగ్టన్ ను ఓడించింది. ఈ సీజన్ లో ఇప్పటి వరకు బెంచ్ పాయింట్లలో గోల్డెన్ స్టేట్ సగటున 24 పాయింట్లు సాధించింది. జోర్డాన్ పూలే 24 పాయింట్లతో వాషింగ్టన్ కు నాయకత్వం వహించాడు, కైల్ కుజ్మా (కుడి గజ్జ ఒత్తిడి) విజార్డ్స్ తరపున వరుసగా మూడో మ్యాచ్ కు దూరమయ్యాడు, మార్విన్ బాగ్లే ××× కూడా అనారోగ్యం కారణంగా దూరమయ్యాడు. వాషింగ్టన్ కమాండర్స్ ఫుట్ బాల్ ప్లేయర్ జేడెన్ డేనియల్స్ ఈ మ్యాచ్ కు హాజరై ప్రేక్షకుల నుంచి భారీ ప్రశంసలు అందుకున్నారు. వారియర్స్: గోల్డెన్ స్టేట్ 13 మంది ఆటగాళ్లలో 12 మంది 13:06 నుంచి 28:53 మధ్య మ్యాచ్ లో ఉన్నారు. వారియర్స్ తమ డీప్ ను చూపించినప్పటికీ, కర్రీ పునరాగమనంతో గేమ్ పై ఆశలు పెరిగాయి. 3 పాయింట్ల రేంజ్ నుంచి కేవలం 23 శాతం మాత్రమే షూట్ చేసినప్పటికీ వాషింగ్టన్ పోటీగా నిలిచింది. కైషాన్ జార్జ్ కు 20 పాయింట్లు లభించాయి. ఆర్క్ అవతల ఉన్న 17 మందిలో అతను ఆరవవాడు. నాలుగో క్వార్టర్లో విజార్డ్స్ కేవలం 5 గోల్స్ తేడాతో వెనుకంజలో ఉండగా, గోల్డెన్ స్టేట్ జొనాథన్ కుమింగా వేసిన జంపర్ తో బదులిచ్చింది. జార్జ్ చేసిన అటాకింగ్ ఫౌల్ తర్వాత లిండీ వాటర్స్ 3-3తో 106-96తో ఆధిక్యంలో నిలిచాడు.

## వరల్డ్ కప్ హీరోకు మొండి చెయ్యి



శస్త్ర చికిత్స అనంతరం షమీ కోలుకున్నాడు. సుదీర్ఘకాలం ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం అతడు ఇటీవల లండన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చాడు.. ఆ తర్వాత జాతీయ జట్టులోకి ప్రవేశించేందుకు ప్రయత్నాలు ప్రారంభించాడు. ఆస్ట్రేలియా జట్టుపై తిరుగులేని రికార్డు కలిగి ఉన్న షమీ.. త్వరలో జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో చోటు కోసం ప్రయత్నాలు ప్రారంభించాడు. ఇప్పటికే జట్టు ఎంపిక పూర్తయినప్పటికీ.. అందులో షమీకి చోటు లభించకపోయినప్పటికీ.. అతడు జాతీయ జట్టులోకి రావాలని తీవ్రంగా శ్రమిస్తున్నాడు. ఈ క్రమంలోనే రంజీ ట్రోఫీలో ఆడాలని భావిస్తున్నాడు.. వాస్తవానికి వన్డే వరల్డ్ కప్ టీమ్ ఇండియా సాధించకపోయినప్పటికీ.. భారత క్రికెట్ జట్టు తరఫున అద్భుతమైన ప్రదర్శన చూపించాడు. ముఖ్యంగా న్యూజిలాండ్ జట్టుతో జరిగిన మ్యాచ్లో సత్తా చాటాడు. కాలికి గాయం అయిన నేపథ్యంలో.. శస్త్ర చికిత్స చేయించుకున్న తర్వాత అతడు న్యూజిలాండ్ సిరీస్ ద్వారా జాతీయ జట్టులోకి వస్తాడని అందరూ భావించారు. దక్షిణాఫ్రికా సిరీస్ లోనూ అతడికి అవకాశం లభిస్తుందని అనుకున్నారు. కానీ అవేవీ జరగలేదు. శస్త్ర చికిత్స అనంతరం షమీ బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో చేరాడు. అక్కడ రీహబిలిటేషన్ పూర్తి చేసుకున్నాడు. ఫిట్నెస్ టెస్ట్ కూడా పాస్ అయ్యాడు. అయితే దేశవాళి క్రికెట్లో తనను తాను నిరూపించుకోవడం కోసం రంజీ ఆడతానని ప్రకటించాడు.. అందులో పూర్తిస్థాయిలో సత్తా చాటి.. ఆ తర్వాత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆడతానని ప్రకటించాడు. అయితే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో షమీకి అవకాశం లభించలేదు. అయితే అయినప్పటికీ జాతీయ జట్టులో స్థానం సంపాదించడమే అతని లక్ష్యం కాబట్టి.. బెంగాల్ తరఫున అతడు రంజి ఆడతాడని అందరూ అనుకున్నారు. అయితే తదుపరి రెండు రౌండ్ల మ్యాచ్ లకు సంబంధించి బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ సోమవారం జట్టును ప్రకటించింది. అందులో షమీకి అవకాశం లభించలేదు. కర్ణాటక జట్టుతో నవంబర్ 6 నుంచి బెంగాల్ జట్టు నాలుగో రౌండు రంజి మ్యాచ్ లో తలపడుతుంది. ఇక నవంబర్ 13 నుంచి మొదలయ్యే 5 రౌండ్లో మధ్యప్రదేశ్ జట్టుతో పోటీపడుతుంది. ఇక రంజీ ట్రోఫీకి సంబంధించి తొలి దశ టోర్నీకి ఇదే ఆఖరి రౌండ్ . రెండవ దశలో లీగ్ మ్యాచ్ లు నిర్వహిస్తారు. ఆ తర్వాత నాకౌట్ మ్యాచులు జరుపుతారు. రెండవ దశలో సాగే రంజీ ట్రోఫీకి ముందు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే టోర్నీలు నిర్వహించనున్నారు.

## కమిన్స్‌ను రెచ్చగొట్టాడు.. తర్వాత బంతికే అవుట్ అయ్యాడు..

పాకిస్తాన్ కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్ 44, నసీం షా 40 పరుగులతో టాప్ స్కోరర్ లు గా నిలిచారు. ఆస్ట్రేలియా బౌలర్లలో స్టార్క్ మూడు వికెట్లు సాధించాడు. కమిన్స్, జంపా చెరో రెండు వికెట్లు పడగొట్టారు. అబాట్, లభిషేన్ చెరో వికెట్ సాధించారు. ఆస్ట్రేలియా జట్టు టాస్ గెలవడంతో బౌలింగ్ ఎంచుకుంది. నీతో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ జట్టు ప్రారంభంలోనే ఓపెనర్లను కోల్పోయింది. అయూబ్(1), అబ్దుల్లా షఫీ కి (12) స్టార్క్ బౌలింగ్ లో అవుట్ అయ్యారు. ఆ తర్వాత వచ్చిన రిజ్వాన్, బాబర్ ఆజాం (37) ఇన్నింగ్స్ భారాన్ని భుజాలకు ఎత్తుకున్నారు. అయితే జంపా వేసిన అద్భుతమైన బంతికి బాబర్ అవుట్ అయ్యాడు. అనంతరం క్రీజ్ లోకి వచ్చిన కమ్రాన్ గులాం ధాటిగా బ్యాటింగ్ చేయడానికి తన వంతు ప్రయత్నం చేశాడు. కమిన్స్ ను దీటుగా ఎదుర్కొన్నాడు. ఇదే క్రమంలో కమిన్స్ ను గేలి చేశాడు. 19 ఓవర్ ను కమిన్స్ వేయగా.. ఐదవ బంతిని గులాం డిఫెన్స్ ఆడాడు. " కాస్త ఎదురు చూడు" అంటూ స్మిత్ లాగా కమిన్స్ కు బ్యాట్ చూపించాడు. గట్టిగా డైలాగ్ చెప్పాడు. ఇది కమిన్స్ కు చిరాకు తెప్పించింది. కమ్రాన్ ఆస్ట్రేలియా తోనే వన్డేలోకి ఆరంగేట్రం చేశాడు. తొలి మ్యాచ్ లోనే అతి చేస్తున్న అతడికి బుద్ధి చెప్పాలని కమిన్స్ భావించాడు. దీంతో అతడు అత్యంత శక్తివంతమైన బౌన్సర్ వేశాడు. దానిని ఆడటంలో కమ్రాన్ విఫలమ. పైగా ఆ బంతి బ్యాట్ కు తగలడంతో వికెట్ కీపర్ జోస్ ఇంగ్లిస్ అద్భుతంగా ఒడిసి పట్టాడు. దీంతో కమ్రాన్ నిరాశతో మైదానాన్ని విడాడు. ఇటీవల ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన టెస్ట్ సిరీస్లో ఇంటర్నేషనల్ క్రికెట్ లోకి కమ్రాన్ ఎంట్రీ ఇచ్చాడు. బాబర్ ప్లేస్ లో నాలుగో స్థానంలో అతడు బ్యాటింగ్ చేశాడు. తొలి మ్యాచ్ లోనే సెంచరీ చేశాడు. రెండో మ్యాచ్లో కేవలం మూడు పరుగులు మాత్రమే చేశాడు. ఇక ఆస్ట్రేలియా పర్యటనకు కమ్రాన్ ఎంపికయ్యాడు. వన్డేలోనూ తుది జట్టులో స్థానం సంపాదించుకున్నాడు. అయితే ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. అతడు కమిన్స్ బౌన్సర్ కు అవుట్ కావడంతో.. అది ఆస్ట్రేలియా స్కోర్ పై ప్రభావం చూపించింది. కమ్రాన్ మాత్రమే కాకుండా మిగతా ఆటగాళ్లు కూడా ఆస్ట్రేలియా బౌలర్ల ఎదుట తలవంచారు. స్థిరమైన ఇన్నింగ్స్ ఆడడంలో విఫలమయ్యారు. దీంతో పాకిస్తాన్ భారీ స్కోర్ చేయలేకపోయింది. ఆ లక్ష్యాన్ని ఆస్ట్రేలియా ఆడుతూ పాడుతూ చేదించింది.. 3 వన్డేల సిరీస్ లో తొలి విజయాన్ని నమోదు చేసింది.

## రిటైర్మెంట్ ప్రకటించిన టీమిండియా స్టార్ ఆటగాడు!



నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో భారత క్రికెట్ జట్టు ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడాల్సి ఉంది. ఇప్పుడు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి ముందు భారత క్రికెట్ నుండి ఒక పెద్ద వార్త వెలువడుతోంది. అనుభవజ్ఞుడైన వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ వృద్ధిమాన్ సాహా ప్రస్తుత రంజీ ట్రోఫీ సీజన్ తర్వాత అన్ని రకాల క్రికెట్‌ల నుండి రిటైర్ అవుతాడని తెలుస్తోంది. బెంగాల్‌కు చెందిన ఈ 40 ఏళ్ల వికెట్ కీపర్ 2010లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసినప్పటి నుంచి 40 టెస్టులు, 9 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. సాహా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) కూడా ఆడడు. ఐపీఎల్ చివరి సీజన్‌లో సాహా గుజరాత్ టైటాన్స్ (జీటీ)లో భాగంగా ఉన్నాడు. సాహా సోషల్ మీడియాలో విడుదల చేసిన పోస్ట్‌లో.. క్రికెట్‌లో అద్భుతమైన ప్రయాణం తర్వాత, ఇది నా చివరి సీజన్. బెంగాల్‌కు ప్రాతినిధ్యం వహించడం, రిటైరయ్యే ముందు కేవలం రంజీ ట్రోఫీ మాత్రమే ఆడడం గౌరవంగా భావిస్తున్నాను. ఈ సెషన్‌ను గుర్తుండిపోయేలా చేద్దాం అని ఆదివారం అర్ధరాత్రి విడుదల చేసిన పోస్ట్‌లో ఆయన పేర్కొన్నారు. గత ఏడాది సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితా నుండి తొలగించబడటానికి ముందు సాహా చాలా కాలం పాటు భారత టెస్ట్ జట్టులో భాగంగా ఉన్నాడు. వృద్ధిమాన్ సాహా 2010లో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో తొలిసారిగా భారత జట్టులో చేరాడు. ఎంఎస్ ధోని ఉన్నంత కాలం టెస్టు జట్టులో అతడి స్థానం కన్ఫర్మ్ కాలేదు. 2014లో ధోని టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ తర్వాత వృద్ధిమాన్‌కు టెస్టుల్లో రెగ్యులర్‌గా అవకాశాలు వచ్చాయి. వృద్ధిమాన్ సాహా చివరిసారిగా 2021లో న్యూజిలాండ్‌తో ఆడాడు. అప్పటి నుంచి అతను జట్టుకు దూరమయ్యాడు. సాహాకు ఇప్పుడు 40 ఏళ్లు. అతనికి బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి కూడా అవకాశం రాలేదు. కాబట్టి అతను రిటైర్మెంట్ తీసుకోవడమే ఉత్తమం అనుకున్నాడు.

## తొలి వన్డేలో ఆసీస్ గెలుపు



పాకిస్తాన్‌తో జరిగిన తొలి వన్డేలో ఆతిత్య ఆస్ట్రేలియా జట్టు రెండు వికెట్ల తేడాతో సంచలన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ జట్టు 46.4ఓవర్లలో 203పరుగులకు ఆలౌట్ కాగా.. ఆ లక్ష్యాన్ని ఆస్ట్రేలియా జట్టు 33.3ఓవర్లలో 8వికెట్లు కోల్పోయి ఛేదించింది. పాకిస్తాన్ జట్టులో కెప్టెన్ రిజ్వాన్(44), బాబర్(37), నసీమ్ షా(40) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్లు స్టార్క్‌కు మూడు, కమిన్స్, జంపాకు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఆస్ట్రేలియా ఓపెనర్లు షార్ట్(1), ఫ్రేజర్(16) నిరాశపరిచినా.. స్మిత్(44), ఇంగ్లిస్(49) బ్యాటింగ్‌లో రాణించారు. ఆసీస్ 155పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న దశలో కెప్టెన్ కమ్మిన్స్(32నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించి మ్యాచ్‌ను ముగించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ స్టార్క్‌కు లభించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌లో ఆస్ట్రేలియా 1-0 ఆధిక్యతలో ఉండగా.. రెండో వన్డే వుక్రవారం ఆడిలైడ్ వేదికగా జరగనుంది.

# స్మశాన వాటికకు వెళ్ళే తాతల నాటి రహదారి కావాలి



రాజేంద్ర నగర్ ప్రజా బలం ప్రతినిధి 05 నవంబర్ 2024 భారత రాష్ట్ర సమితి మణికొండ సీనియర్ నాయకులు గుట్టమీది నరేందర్, గోరుకంటి విఠల్, మల్లేశ్, ప్రకాశ్ ల ఆద్వర్యంలో సామూహికంగా కార్యకర్తలు నాయకులు నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో అంతర్ భాగంగా మణికొండ మునిసిపల్ కౌన్సిల్ పుప్పాల గూడలో ఎగుడు దిగుడులతో పాటు గుంతల మయంగా ఉన్న రహదారులు, సమస్యలతో కూడిన విద్యుత్ సరఫరా, కట కటగా ఉన్న మంచినీటి సరఫరా, మురుగు నీటి డ్రైనేజీ పారుదల సమస్యలతో ఇక్కట్ల పాలౌతున్న ప్రజల ఇతి బాధలను గమనిస్తూ బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు ముందుకు సాగుతున్న తరుణంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రజా ప్రతినిధు లందరూ ప్రమాణం చేయడానికి ఉపయోగించే భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరున పుప్పాల గూడ వార్డ్ ఆఫీసు స్థలంలో భవనం కట్టడానికి 2019 లో 45 లక్షల బడ్జెట్ తో



శిలాఫలకం వేయడం అందరికి తెలిసిందే, కానీ అట్టి బడ్జెట్ ఏ వైపునకు దారి మల్లినదొ ఎవరికి తెలుసు మరియు తూ తూ మంత్రంగా వెలసిన పుప్పాలగూడ బస్తీ దవాఖానా ఎప్పుడు చూసినా మూసే వుంటుందని ప్రాజాభిప్రాయ సేకరణలో తేలిందని అందుకు గాను పై విషయాలపై సంభందిత అధికారులు వివరాలను తెలియ పరచాలని, మరీ ముఖ్యంగా తాతల నాటి కాలం నుండి పుప్పాలగూడ గ్రామ పంచాయతీ ఏలుబడి వరకు స్మశాన వాటికకు నరసింహ స్వామి దేవాలయంను ఆనుకొని బండ్ల బాట ద్వారా వెళ్ళే వారని మునిసిపాలిటీ ఏర్పడ్డ తర్వాత అట్టి రహదారినీ మూసివేసి ఆ ప్రక్కన వున్న గవర్నమెంట్ స్థలాలను ఆక్రమించుకొని పక్కా ఇండ్ల కట్టడాలను కట్టడి చేయలెన్ని పరిస్థితిలో మునిసిపల్ అధికారులున్నారని స్థానిక



ప్రజలు ఆవేదనతో వెల్లడించారు. కావున సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భవనాన్ని వెంటనే నిర్మించాలని, ప్రజాభిప్రాయాన్ని గౌరవించి స్మశాన వాటికకు వెళ్లడానికి పురజనులకు వీలు కల్పించి సరియగు రహదారిని వేయాలని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు నేరుగా మునిసిపల్ కమిషనర్ ను కలసి డిమాండ్ చేస్తూ పార్టీ తరపున వినతి పత్రం అందజేయడం జరిగిందని, లేని పక్షంలో ప్రజల సహకారంతో, తోడ్పాటుతో పార్టీ తరపున చట్ట పరిధిలో ధర్నా చేపట్టి తమ నిరసనను బహిరంగ పరుస్తామని మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ్ల వ్యక్త పరిచారు, ఇట్టి కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ల ధనరాజ్, కౌన్సిలర్ ఆలస్యం నవీన్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, బొమ్మూ ఉపేందర్నాథ్ రెడ్డి, శ్రీబాబు, సంతోష్, రమేష్, అశోక్, సుమన్, మహేందర్, యాలాల కిరణ్, రాజేంద్ర ప్రసాద్, విజయలక్ష్మి, దిలీప్, షేక్ ఆరిఫ్, భాను చందర్, సయ్యద్ రఫిక్, కె.ప్రవీణ్, ఎల్లాస్వామి మరియు అశేష స్థాయిలో స్థానికులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ ఆఫీస్ లో మూత్రశాలలు ఏర్పాటు చేయాలి సీపీఐ డిమాండ్ తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత



ప్రజాబలం లక్షెట్టిపేట మండల రిపోర్టర్ నవంబర్ 05 : లక్షెట్టిపేట పట్టణంలోని తహసీల్దార్ ఆఫీస్ లో గల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ డిమాండ్ చేసింది. మంగళవారం సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ... తహసీల్దార్ కార్యాలయానికి మండలంలోని పలు గ్రామాల ప్రజలు వారి పనుల నిమిత్తం ఆఫీసుకు వస్తుంటారని , ఆఫీసులో కనీసం తాగునీరు,మూత్రశాలలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తగు చర్యలు తీసుకొన్నట్లయితే ప్రజలతో కలిసి ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేదరి దేవవరం, రాచర్ల రవి కిరణ్, లింగాల భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల నియోజకవర్గం పలు సమస్యలపై ఉప ముఖ్యమంత్రి కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ నవంబర్ 05 : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,వివిధ మండల నాయకులతో కలిసి నియోజకవర్గంలోని మండలం వారి గా పలు సమస్యలపై కలిసి తెలియజేయడం జరిగింది,ఉప ముఖ్యమంత్రి స్పందించి సమస్యలపై చెప్పడంతో స్పందించి హామీలు ఇచ్చి ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి,మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ కందుల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి మొత్తం 1,031 దరఖాస్తులు

హైదరాబాద్, నవంబర్ 05 :: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 1031 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 580, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 172, విద్యుత్ శాఖ కు సంబంధించి 81, ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 02, ఇతర శాఖలకు సంబంధించి 196 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచిర్యాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వరం ప్రకటించారు.



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 05 : మంచిర్యాల హైటెక్ సిటీలోని జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థిని తమకు సొంత భవనం లేదని అద్దె భవనంలో ఉంటున్నామని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెల్లగానే సొంత భవనం కు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ప్రభుత్వ వసతి గృహాల మెస్ చార్జీలు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులు హైదరాబాద్ కు వెళ్ళి ముఖ్యమంత్రి ని కలిసి కృత్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఓ విద్యార్థిని తమకు సొంత భవనం లేదని చెప్పగానే స్పందించారు.సొంత భవనంకు స్థలం కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఆదేశిస్తానని చెప్పారు.అంతే కాకుండా భవనం నిర్మాణం కు నిధులు కేటాయిస్థానని భరోసా ఇచ్చారు.గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు.తమ ప్రభుత్వం విద్యారంగం పురోగతి కోసం కట్టుబడి ఉందని అన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ఉపాద్యాయుల బదిలీలు వివాదం లేకుండా జరిపామని, పదోన్నతులు కల్పించామని,సిబ్బందిని నియమించామన్నారు.విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి.విద్యార్థులు గంజాయి,డ్రగ్ తెలుపారు.రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి,మాజీ వైస్ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ లు ముత్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు వెంగళ్ రావు,వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వేను విజయవంతం చేయాలి

### తూప్రాన్ మున్సిపాలిటీ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ .




మెదక్ తూప్రాన్ ప్రజాబలం న్యూస్:-సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, వృత్తి, ఉపాధి, జీవన ప్రమాణాల మెరుగుదల కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా "సమగ్ర ఇంటింటి సర్వే"ను చేపట్టినందుకు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తొలిసారిగా అధికారంలోకి వచ్చి ప్రజాపాలనలో భాగంగా సర్వేకు స్ఫూర్తినిచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ మరియు ఇతర పెద్దలకు, డెడికేటివ్ కమిటీ పెద్దలకు, ఆ కమిటీ వేయడానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులకు జ్యోతి కృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలంగాణ ప్రజల స్థితిగతులను సరిగ్గా అర్థం చేసుకున్నప్పుడే ప్రజలకు అవసరమైన అభివృద్ధిని, సంక్షేమాన్ని చేపట్టవచ్చునే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి గారు ఈనెల ఆరవ తేదీన చేపట్టిన సర్వేకు ప్రతి ఒక్కరూ విధిగా సమాచారం అందించి, సర్వేను విజయవంతం చేయవలసిందిగా తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ కోరారు. సరైన సమాచారం ఇవ్వడం వల్ల సరైన ప్రణాళికలకు అవకాశం కలుగుతుందని, సర్వే చేసేవారు సమాచారాన్ని జాగ్రత్తగా సేకరించాలని సూచించారు. సేకరించిన సమాచారాన్ని ఎవరూ బహిరంగంగా వెల్లడించరు కనుక అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని, దాట వేయవద్దని తెలిపారు. సర్వే సిబ్బందికి అన్ని రకాలుగా సహాయ, సహకారాలు చేయడానికి అన్ని స్థాయిల అధికారులు, మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఎక్కడైనా ఎలాంటి సమస్య ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని జ్యోతి కృష్ణ కోరారు. 15 రోజులపాటు జరిగే ఈ సర్వేకు సర్వే సిబ్బంది ఇంటికే వస్తారు కనుక ఎవరు ఎలాంటి ఆందోళన చెందవద్దని వారు తెలిపారు. మీ ఇంటికి వచ్చే సర్వే సిబ్బందికి తూప్రాన్ మున్సిపాలిటీ ప్రజలు తగిన విధంగా సహకారం అందించి, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న "ప్రయోజనకరమైన సర్వే"ను విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఐకెపి సెంటర్ కొత్తూర్ ప్రారంభం



ప్రజాబలం లక్షెట్టిపేట మండల రిపోర్టర్ నవంబర్ 05 : మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని కొత్తూర్ లగ్రామంలో ఐకెపి సెంటర్ ప్రారంభోత్సవ జరిగింది మంగళవారం రోజున ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు మండల పార్టీ అధ్యక్షుడు పింగిలి రమేష్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నలిమెల రాజు,గ్రామ అధ్యక్షులు నల్లపు పోచన్న, మాజీ సర్పంచ్ గుండా శ్రీనివాస్,శంకర్ , సుబ్బరయ్య,వెంకన్న , శ్రీనివాస్ గ్రామ యువ నాయకులు హరీష్ ,శేఖర్ మల్లేష్ గ్రామ నాయకులు , ఐకెపి సెంటర్ సీ సీ సురేందర్,ఐకెపి మహిళ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

తుగ్గలి ఎన్నికల ముందు ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చాలని ఆశా వర్కర్లు ధర్నాలను నిర్వహించారు. మంగళవారం రోజున మండల పరిధిలోని గల తుగ్గలి మరియు పగిడి రాయి ప్రాథమిక వైద్యశాలల వద్ద ఆశా వర్కర్లు ధర్నాలను నిర్వహించారు. ఈ ధర్నాలలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గోపాల్, సిఐటియు మండల అధ్యక్షులు రంగస్వామి మరియు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శ్రీరాములు మద్దతు తెలిపి ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశాలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని వారు తెలియజేశారు.అనంతరం తుగ్గలి మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ కు మెమొరాండంను వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు షకీనాభి,నాగవేణి,త్రివేణి,రంగమ్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

## కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలిలిఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ప్రజా బలం ప్రతినిధి నిర్మల్ జిల్లా.. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు.
మంగళవారం నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి సందర్శించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. త్రాగునీరు టెంట్, తూకపు,తేమ యంత్రాలు,గన్ని బ్యాగ్స్, టార్పాలిన్ లు, అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం కేటాయించిన మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, అన్ని రకాల రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్,తహసిల్దార్ మల్లేష్,డిఎస్ఓ కిరణ్ కుమార్,డిఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, రైతులు,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కులగణన దేశంలోనే చారిత్రాత్మకం

## సర్వేను ప్రజలంతా విజయవంతం చేయాలి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు



ఇల్లందకుంట ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 5
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఈనెల 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా కులగణన ప్రారంభం కానుందని ఈ సర్వే దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని రామారావు అన్నారు.
ఒక ప్రకటన లో మీడియాతో మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు ఈ సర్వేను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకే ఈ సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని తెలిపారు. సర్వేకు ప్రజలంతా సహకరించాలని ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. సమాజంలోని సంపదను అన్ని వర్గాలకు సమానంగా పంచాలన్నదే రాహుల్ గాంధీ సిద్ధాంతమని, అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడుతున్నదని చెప్పారు.తెలంగాణలో నిర్వహిస్తున్న కుల గణన దేశంలోనే రోల్ మోడల్ గా నిలవబోతున్నదని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దశాబ్దాల ప్రజల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలుగా జన గణన చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన నిర్వహిస్తుండడంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగణన చేపట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. సర్వే తో సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు సమన్యాయం, సమాన హక్కులు లభిస్తాయని, ఏ ఒక్కరికీ నష్టం కలుగకుండా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఇల్లందకుంట మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఈ సర్వేలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సహాయ సహకారాలు అందించాలని ఇంగిలే రామారావు కోరారు.

# బాలుడి మృతి దురదృష్టకరం- డీసీసీ అధ్యక్షుడు కుచాడీ శ్రీ హరి రావు

## ఎంజేపి పాఠశాలను సందర్శించిన డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు మరియు నిర్మల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ అర్జుమన్అలీ



ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..నిర్మల్ జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ పక్కన ఉన్న ఎంజేపీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అయాన్(14) అనే విద్యార్థి అనుమానస్పదంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు, గ్రంధాలయ చైర్మన్ అర్జుమన్ అలీ పాఠశాలకు వెళ్లి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.బాలుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కలెక్టర్ మరియు మహాత్మ జ్యోతిబాపులే స్కూల్ జాయింట్ సెక్రటరీ తిరుపతి బాధ్యులను తక్షణమే సస్పెండ్ చేశారు.కుటుంబానికి ప్రభుత్వం తరపున 2లక్షలు ఎక్స్‌గ్రేషియా,కుటుంబం లో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం,గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని పేర్కొన్నారు.విద్యార్థులకు ధైర్యంగా ఉండాలని అన్ని విషయాలకు అందుబాటులో అండగా ఉంటాం అని వారిలో ఆత్మస్థైర్యం నింపారు.వీరి వెంట నిర్మల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాందేడపు చిన్ను ,దేవరకోట దేవస్థానం చైర్మన్ కొండ శ్రీనివాస్ నాయకులు కొంతం గణేష్,డా.ఈసవేని మనోజ్ యాదవ్,గడ్డం నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రైల్వే పెన్షనర్స్ కొరకు సేవ కేంద్రం ఏర్పాటు





జమ్మికుంట ప్రజా బలం ప్రతినిధి నవంబర్ 5 ఆల్ ఇండియా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట శాఖ యందు రైల్వే పెన్షనర్స్ కొరకు లైఫ్ సర్టిఫికెట్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట శాఖ అధ్యక్షులు దాసరి రాజేశ్వర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లైఫ్ సర్టిఫికెట్ ప్రచారం 3.0 ప్రెస్ "అదేంటికేషన్ టెక్నాలజీ ప్రమోషన్" లో భాగంగా జమ్మికుంట రైల్వే స్టేషన్ ఆవరణలోని పెన్షనర్స్ కార్యాలయంలో లైఫ్ సర్టిఫికెట్ నమోదు కార్యక్రమం సేవా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ప్రతి ఒక్క రైల్వే విశ్రాంత ఉద్యోగి కి తమ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు బ్యాంకులోకి వెళ్లి ఇబ్బందులు పడకుండా నేరుగా కార్యాలయానికి వస్తే వేలిముద్రలు స్వీకరించి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేస్తామని, ఒకవేళ ముఖం సరిగా రాక వేలిముద్రలు పడని వారికి మాన్యువల్ గా రాసి బ్యాంకులకు పంపిస్తామని అన్నారు. ఈ సందర్భంగా 96 సంవత్సరాల వయసు గల మాణిక్యాలరావు కు, 83 సంవత్సరాలు గల విద్యాసాగర్ కు లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేశామని తెలిపారు.నవంబర్ 30 లోపు ప్రతి ఒక్క రిటైర్డ్ రైల్వే ఉద్యోగి లైఫ్ సర్టిఫికెట్ బ్యాంకులలో సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షులు దాసరి రాజేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ టి వెంకటస్వామి, సెక్రటరీ మొయినుద్దీన్, మల్లేశం, ట్రెజరర్ విద్యాసాగర్, జాయింట్ ట్రెజరర్ ఖాదర్ ఖాన్, పరశురాములు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

## పాపన్నపేట ట్రాన్స్కో ఏఈ నర్సింలు



ప్రజాబలం, పాపన్నపేట మండల పరిధిలోని నార్సింగిలో ఉన్న 33 కేవీ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా మండల పరిధిలోని గాజులగూడెం, కొడపాక, అచ్చనపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ట్రాన్స్కో ఏఈ నర్సింలు పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇట్టి విషయంలో విద్యుత్తు వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన కోరారు.



ఎన్.ఆర్. కన్హయ్య మిట్టల్ మరియు నర్సింగ్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన "ఏక్ శ్యామ్ బాబా శ్యామ్ కే నామ్" భజన సంధ్యకు బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు లక్ష్మణ్ రావు హాజరయ్యారు. ఈ భక్తి సమ్మేళనం శంషాబాద్‌లోని క్లాసిక్ శ్రీ కన్వెన్షన్‌లో జరిగింది, మండల నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు మరియు ఆరాధకులు తరలివచ్చారు. నవంబర్ 4, 2024న జరిగిన ఈ కార్యక్రమం, బాబా శ్యామ్‌కి అంకితం చేయబడిన ఆత్మీయ భజనలతో నిండిన భక్తితో కూడిన ఉత్సవం.

# హత్యయత్నలకు, బెదిరింపులకు పాల్పడుతున్న రౌడీషీటర్ పై పిడి యాక్ట్

## రామగుండం కమిషనర్ ఐపిఎస్ ఐజీ ఎం.శ్రీనివాస్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 05 : పీడీ యాక్ట్ అమలుకు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న మరి కొంతమంది జాబితా సిద్ధం.రౌడీ షీటర్ పై రామగుండం పోలీస్ కమిషనర్ మంగళవారం పీడీయాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల పట్టణంలో ప్రజలను,రియల్ ఎస్టేట్ వ్యాపారస్థులను భయభ్రాంతులకు, ఇబ్బందులకు గురి చేస్తూ హత్యాయత్నం,అక్రమ ప్రవేశం,బెదిరింపులకు, దాడులు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన గుంజపడుగు గ్రామం,మంథని మండలం, పెద్దపల్లి జిల్లా ప్రాంతానికి చెందిన కుంట శ్రీనివాస్ పై రామగుండం పోలీస్ కమిషనర్ ఐపిఎస్ ఐజీ ఎం.శ్రీనివాస్ జారీచేసిన పీడీయాక్ట్ ఉత్తర్వులను మంచిర్యాల పట్టణ ఇన్స్ స్పెక్టర్ ప్రమోద్ రావు,నిందితుడికి ఆదిలాబాద్ జిల్లా జైల్ లో ఉత్తర్వులు అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు.
పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు గత కొన్ని నెలలుగా మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాయత్నం,భూ కబ్జాలకు పాల్పడడం, అక్రమంగా ఇతరుల ఆస్థి లలోకి ప్రవేశించడం, బెదిరింపులలకు, దాడులకు పాల్పడడం తో 04 కేసులు నమోదు చేయడం జరిగింది. అట్టి కేసులలో అరెస్ట్ చేసి జైలుకు తరలించడం జరిగింది,అలాగే గతంలో రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసులో జైలుకు వెళ్ళిన అతని నేర ప్రవృత్తి తీరులో మార్పు రాకపోవడంతో నిందితుడి పై పిడి యాక్ట్ నమోదు చేయడం జరిగిందని పోలీస్ కమీషనర్ తెలిపారు.
గ్రూప్ లుగా ఏర్పడి గొడవలకు పాల్పడి శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన,హత్య యాత్నలకు, హత్య లకు పాల్పడిన నిందితులు,అక్రమ ఫైనాన్స్, గంజాయి అక్రమ రవాణా చేసే వారి,పేకాట, పిడియస్ రైస్ అక్రమ రవాణా,భూ కబ్జాలకు పాల్పడే,వైట్ కాలర్ అఫెండార్స్ జాబితా సిద్ధం చేయడం జరిగిందని త్వరలో వారిపై పిడి అమలు చేస్తాం అని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది, సహించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలతో పాటు పీడీ యాక్ట్ క్రింద కేసు నమోదు చేయబడుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# మూసి చుట్టూ రేవంత్ పాదయాత్ర

హైదరాబాద్, నవంబర్ 5, మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుపై ముందుకు వెళతామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నెల 8న సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంతాల్లో సీఎం పాదయాత్రకు స్థానిక నేతలు ప్లాన్ చేస్తున్నారు.ఆరునూరైనా మూసీ నది పునరుజ్జీవం కోసం ముందుకు వెళతామని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఆ దిశలో వడివడిగా అడుగులు వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకునట్లే కనిపిస్తోంది. మూసీ కాలుష్య మురుగు నీటితో అష్టకష్టాలు పడుతున్న ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజల బాధలు తెలుసుకునేందుకు నేరుగా రంగంలోకి దిగనున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నెల 8వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఆయన యాదాద్రిలో లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోనున్నారు. సీఎం యాదాద్రి పర్యటన అధికారికంగా ఖరారైంది. యాదాద్రి సందర్శన తర్వాత వలిగొండ నుంచి రామన్నపేట మండలాల పరిధిలో మూసీ పరీవాహక ప్రాంతాల గుండా సీఎం రేవంత్ రెడ్డితో పాదయాత్ర చేయించే పనిలో ఈ ప్రాంత ఎంపీ, ఎమ్మెల్యేలు ఉన్నట్లు తెలుస్తోంది. మరో వైపు సీఎం యాదాద్రి పర్యటన నేపథ్యలో ఈ జిల్లాలో పేరుకున్న పోయిన దీర్ఘకాలిక సమస్యల పరిష్కారాలు కనుగొనేందుకు ఎంపీ, ఎమ్మెల్యేలతో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం సాయంత్రం హైదరాబాద్ లో సమీక్ష కూడా జరిపారు.మూసీ ప్రక్షాళనలో భాగంగా శుద్ధీకరణ, నదికి పునరుజ్జీవం కల్పించాల్సిన అత్యవసర పరిస్థితిని జిల్లా ప్రజలు, మూసీ పరీవాహక ప్రాంత రైతాంగంలోకి విస్తృతంగా తీసుకువెళ్లే పనిలో కాంగ్రెస్ నాయకత్వం ఉంది. మూసీ ప్రక్షాళణ విషయంలో ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్న ప్రతిపక్షాల కుట్రలను ఎండగట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. అదే సమయంలో మల్లన్నసార్ నుంచి యాదాద్రి, మేడ్చల్ జిల్లాలకు తాగునీరు అందించే ప్రాజెక్టును రూ.210 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనుండగా ఈ పనులకు సీఎం రేవంత్ రెడ్డి 8వ తేదీన శంకుస్థాపన చేయనున్నారు. " దశబ్ధాలుగా ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే.. కాళ్లు, చేతులు వంకర్లుపోయి, క్యాన్సర్ వంటి జబ్బులతో చచ్చిపోతుంటే.. బీఆర్ఎస్ పార్టీ కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు .." అని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తన సమీక్ష సమావేశంలో ఆగ్రహంవ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు మూసీ బాధితులను రెచ్చగొట్టి రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నాయని.. పార్టీ క్యాడర్ ను యాక్టివ్ చేసి ఈ తప్పుడు ప్రచారాలను అడ్డుకోవాలని కూడా మంత్రి సమీక్ష సమావేశం నిర్ణయించింది. అన్ని జిల్లాల ప్రజలు గోదావరి, కృష్ణానీళ్లతో వ్యవసాయం చేస్తూ, తాగునీటిని వాడుకుంటుంటే.. భయంకరమైన రసాయనలు కలిసిన మురికినీళ్లను ఉమ్మడి నల్గొండ ప్రజలు ఎందుకు వాడుకోవాలన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

# పట్టభద్రులకు ఉచితంగా ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు



ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ నవంబర్ 5 : "మా"పద్మావతి వెల్ఫేర్ ఫోండేషన్ ఆధ్వర్యంలో మెదక్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు నమోదు కొరకు ఉచితంగా నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఐ న్ టీ యూ సి మందమర్రి పట్టణ అధ్యక్షులు, న్యాయవాది, ఫౌండేషన్ వ్యవస్థపాకులైన వడ్లకొండ రంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం లో నా వంతు బాధ్యతగా 2021 లోపు డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి పట్టబద్రుడుకి ఉచితంగా నమోదు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 250 మంది డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు కి ఉచితంగా ఎన్రోల్మెంట్ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. నవంబర్ 6 చివరి రోజని ఆన్లైన్ లో ఫారం 18లో ఎన్రోల్మెంట్ చేసుకోవాల్సిందిగా కోరారు. ఓటు నమోదు చేసుకోలేని వారు తమ సెంటర్ వాట్సాప్ నెంబర్ 9666144500 కీ డాకుమెంట్స్ పంపిస్తే మీకు ఐడీ నెంబర్ పంపిస్తామని తెలిపారు.

# ఓరుగల్లు కాంగ్రెస్ లో లుకలుకలు

వరంగల్, నవంబర్ 5,ఓరుగల్లు కాంగ్రెస్ నాయకుల వర్గపోరు మరోసారి హాట్ టాపిక్ అయిపోయింది. తలోదారి..ఎడమొఖం, పెడముఖం వ్యవహారంతో సీఎం జిల్లాకు వచ్చినా జోషే కనిపించిలేదట. వచ్చిన జిల్లా ఎమ్మెల్యేలు కూడా వచ్చామా అంటే వచ్చాం వెళ్లామా అంటే వెళ్లాం అన్నట్లుగా నడుచుకున్నారట. మంత్రి కొండా సురేఖపై తిరుగుబాటు చేసిన వారంతా ఆమెతో పలకరించేందుకు కూడా పెద్ద ఆసక్తిచూపలేదు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అయితే మంత్రి కొండా సురేఖ ముఖం చూసేందుకు కూడా ఇష్టపడలేదువరంగల్ వివాహ కార్యక్రమంలో పాల్గొనేందుకే సీఎం రేవంత్ వరంగల్ వెళ్లారు. ఏ ప్రోగ్రామ్‌లో పాల్గొనేందుకు వచ్చినా సొంత పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు స్వాగతం పలకడం కామన్. కానీ ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రం తమ వ్యక్తిగత కారణాలు, గొడవలు, ఇగోలతో..ఏకంగా సీఎంనే లైట్ తీసుకున్నట్లు కనిపించింది. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సీఎం ఓరుగల్లు పర్యటనలో ఎక్కడా కనిపించలేదు.వరంగల్ వెస్ట్ సీటు విషయంలో ప్రస్తుత ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జంగా రాఘవరెడ్డి మధ్య గ్యాప్ ఉంది. అప్పటి నుండి వీరిద్దరూ ఎడాముఖం పెడముఖంగా ఉంటున్నారు. ఆ కారణంతో ఆయన సీఎంకు స్వాగతం పలికేందుకు కూడా రాలేదట. మరోవైపు మంత్రి సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. తన నియోజకవర్గంలో మంత్రి అనవసర జోక్యం చేసుకుంటున్నారని ఎమ్మెల్యే.. తన అనుచరులను ఎమ్మెల్యే వర్గం ఇబ్బంది పెడుతోందని మంత్రి ఆ మధ్య గొడవ పడ్డారు. ఆ ఇష్యూ ఏఐసీసీ వరకు వెళ్లింది. ఆ గ్యాప్‌తో ఆయన సీఎంకు స్వాగతం పలికేందుకు వచ్చినా మంత్రి కొండా సురేఖకు మాత్రం ఎదురెదురు పడలేదు.ఇక నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి అయితే ఏకంగా సీఎం రేవంత్ అంటేనే గిట్టడం లేదట. ఈ పది నెలల కాలంలో ఆయన ఎప్పుడూ సీఎంను కలవలేదు. పార్టీ యాక్టివిటీలో కనిపించడం లేదు. అందుకే ఆయన సీఎం టూర్‌కు డుమ్మా కొట్టినట్లు తెలుస్తోంది. ఇలా ఒక్కొక్కరి ఒక్కో రీజన్ కావొచ్చు. గ్యాప్ ఉండొచ్చు.కానీ సీఎంనే లైట్ తీసుకోవడం ఏంటన్న చర్చ కాంగ్రెస్‌లో హాట్ టాపిక్ మారింది. వ్యక్తిగతంగా నేతల మధ్య గ్యాప్ ఉన్నప్పటికీ..సీఎం వస్తే స్వాగతం పలికేందుకు రాకపోవడం ఏంటని కొందరు గుసగుసలు పెట్టుకున్నారట. అక్కడికి వచ్చిన మంత్రులు కూడా ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు రాకపోవడంపై ఆరా తీసినట్లు టాక్. ఇలా ఎమ్మెల్యేలు సీఎం పర్యటనలో కనిపించకపోతే తప్పుడు సంకేతాలు వెళ్తాయని చర్చించుకుంటున్నారు కాంగ్రెస్ నేతలు.సీఎంతో పడక దొంతి మాధవరెడ్డి కార్యక్రమంలో కనిపించకపోవడం సరే. కొండా సురేఖ అంటే గిట్టక రేవూరి ప్రకాశ్‌రెడ్డి గ్యాప్ మెయింటెయిన్ చేస్తున్నారనే విషయం అయితే మరోసారి స్పష్టం అయింది. ఇక జంగారాఘవరెడ్డి, నాయినిరెడ్డి రాజేందర్‌రెడ్డి మధ్య పంచాయితీ అందరికీ తెలిసిందే.అయితే సీఎంతో కూడా కొంత గ్యాప్ ఉండటం వల్లే నాయిని రాజేందర్‌రెడ్డి స్వాగతం పలికేందుకు రాలేదన్న టాక్ ఓరుగల్లు కాంగ్రెస్ వర్గాల్లో వినిపిస్తోంది. మామూలుగానే కాంగ్రెస్ నేతలంటేనే ఎవరికి వారే యమునా తీరే అన్న టాక్ ఉంటుంది. అది మరోసారి ప్రూవ్ అయిందంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు. ఇప్పటికే ఎమ్మెల్యేల వర్గ విబేధాలతో పార్టీ అధిష్టానం తలలు పట్టుకుంటుంటే..ఇప్పుడు ఏకంగా సీఎంకే స్వాగతం పలికేందుకు కూడా రాకపోవడంపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

# వరంగల్ ప్రజలకు తీపి కబురు అందించిన మంత్రి కొండా సురేఖ

## వరంగల్ ప్రజల చిరకాలవాంఛ అయిన మామునూరు ఎయిర్ పోర్టు కల సాకారం కానుందన్న మంత్రి

## ప్రయాణికుల సర్వీసులతో పాటు కార్గో సర్వీసులు అందించే దిశగా ఎయిర్ పోర్ట్ ను అభివృద్ధి చేసే దిశగా సీఎంతో చర్చిస్తానన్న మంత్రి సురేఖ

## అత్యుత్తమ నగరంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామని పునరుద్ఘాటించిన మంత్రి

## జిడబ్ల్యుఎంసి మాస్టర్ ప్లాన్ అమలుకు ప్రత్యేక అధికారి నియమించాలని ఎంఎయుడి ముఖ్య కార్యదర్శికి ఆదేశాలు

వరంగల్ జిల్లా ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలోనే సాకారం కానుందని మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. జిఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ లిమిటెడ్ వరంగల్ మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు అంగీకరించినట్లు మంత్రి సురేఖ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించి త్వరలోనే మామునూరు ఎయిర్ పోర్ట్ పనులు ప్రారంభించేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని అన్నారు.

ఈ రోజు మర్రిచెన్నా రెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి లు వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధి పై కూలంకషంగా చర్చించారు. మామునూరు ఎయిర్ పోర్టు, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు, ఇన్నర్ రింగ్ రోడ్డు(ఐఆర్‌ఆర్), అవుటర్ రింగ్ రోడ్డు(ఓఆర్‌ఆర్), అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కాజీపేట రోడ్ ఓవర్ బ్రిడ్జ్, భద్రకాళి దేవాలయ మాఢవీధుల పనుల పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత, కూడా పరిధి విస్తరణ, జిడబ్ల్యుఎంసి మాస్టర్ ప్లాన్ తదితర అంశాల మంత్రులు విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కె.నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, రోడ్లు , భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు సత్యశారద, ప్రావీణ్య, జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, వరంగల్ నగర పురోభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో వరంగల్ ప్రజల చిరకాల వాంఛ అయిన మామునూరు ఎయిర్ పోర్ట్ కు త్వరలోనే అందుబాటులోకి రానున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. ఇప్పటికే జిఎంఆర్ ఎయిర్ పోర్ట్స్‌ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ప్యాసింజర్ సర్వీసులతో పాటు కార్గో సేవలు అందించే దిశగా మామునూరు ఎయిర్ పోర్ట్ ను అభివృద్ధి చేసేలా ముఖ్యమంత్రి గారితో చర్చిస్తామని మంత్రి సురేఖ చెప్పారు. ఇందుకు అవసరమైన భూసేకరణకు పై మంత్రులు చర్చించారు. కార్గో సర్వీసులు అందుబాటులోకి వస్తే కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ఉత్పత్తుల రవాణాకు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తల రాకపోకలకు ఉపయుక్తంగా వుండి వరంగల్ నగర పురోగతి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఊతంగా నిలుస్తుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఏళ్ళుగా పెండింగ్ లో ఉన్న వరంగల్ మాస్టర్ ప్లాన్‌ను తమ ప్రభుత్వం కొలిక్కి తెచ్చి చేతల ప్రభుత్వంగా నిరూపించుకున్నదని మంత్రి సురేఖ తెలిపారు. జిడబ్ల్యుఎంసి మాస్టర్ ప్లాన్ ను వేగంగా అమలుచేసేలా ప్రత్యేక అధికారిని నియమించాలని మంత్రి సురేఖ, వరంగల్ ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి దానకిషోర్ ను ఆదేశించారు. అభివృద్ధి పనుల వేగం పెంచాలనీ, పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను నిర్దేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పనులు కట్టుదిట్టంగా చేపట్టాలని, వీటికి అవసరమైన భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు మార్గనిర్దశనం చేశారు.

41 కిలోమీటర్ల వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును మొదటి దశలో 20 కి.మీలు, రెండవ దశలో 10 కి.మీలు, మూడవ దశలో 9 కి.మీల రోడ్డు పనులు చేపట్టేలా ప్రణాళికను అమలు చేయాలని మంత్రులు సూచించారు. ఇందుకు 911 ఎకరాల భూసేకరణ చేయాల్సి వుందని అధికారులు తెలిపారు. భద్రకాళీ దేవాలయానికి అనుబంధంగా వున్న భద్రకాళి చెరువు పూడికతీత పనులను వెనువెంటనే ప్రారంభించాలని మంత్రులు అధికారులకు సూచించారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డిపిఆర్ ను వెంటనే సిద్ధం చేసి, వేగంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ఈ నెలలో కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ లో గ్రూపుల లొల్లి..

హైదరాబాద్, నవంబర్ 5, లంగాణ రాష్ట్రం సిద్ధించాక జరిగిన తొలి, మలి ఎన్నికల్లో.. రెండు పర్యాయాలు అధికారానికి దూరమైంది కాంగ్రెస్. గత ఎన్నికల్లో ఘన విజయం సాధించి ప్రజాపాలనే ధ్యేయంగా సాగుతున్న పార్టీలో నామినేటెడ్ పోస్టుల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకులు నామినేటెడ్ పదవులపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచిన తరుణంలో.. నామినేటెడ్ పదవులను ఎప్పుడు భర్తీ చేస్తారని ప్రశ్నిస్తున్నారట.ఉమ్మడి మెదక్ జిల్లాలో మంత్రుల మధ్య సమన్వయ లోపం పార్టీకి ఇబ్బందిగా మారుతుందన్న విమర్శలు క్యాడర్ లో వినిపిస్తున్నాయి. గ్రూప్ లను ఏకం చేసి పదవుల కేటాయింపునకు కలసికట్టుగా పని చేయాల్సిన మంత్రుల మధ్యే సమన్వయం లోపించిందన్న భావన క్యాడర్ లో నెలకొందట. సిద్దిపేట జిల్లా నుంచి పొన్నం ప్రభాకర్, సంగారెడ్డి జిల్లా నుంచి దామోదర రాజనర్సింహ మంత్రులుగా ఉండగా.. ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ మంత్రిగా కొండా సురేఖ ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో పదవులు ఆశిస్తున్న ఆయా గ్రూపుల నేతలు తమకు సాన్నిహిత్యం ఉన్న మంత్రుల వద్దకు వెళ్లి పైరవీలు చేస్తున్నారట. అయితే ముగ్గురు మంత్రుల మధ్య సమన్వయం లేకపోవడంతో.. ఉమ్మడి జిల్లాలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి సంబంధించి ఫైనల్ లిస్ట్ సిద్ధం కావడం లేదని చర్చ జరుగుతోంది.జిల్లా ముఖ్యనేతలను నమ్ముకుని పనిచేసిన సీనియర్లు కూడా.. అటు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లు, ఇటు జిల్లా స్థాయి పదవులను ఆశిస్తూ ఎదురు చూస్తున్నారట. అయితే గతంలో జిల్లాలో ఒకటి రెండు చోట్ల మార్కెట్ కమిటీ నియామకాలకు సంబంధించి కొందరి పేర్లు ఖరారు చేసినప్పుడు ఆయా గ్రూపుల మధ్య విభేదాలు ఒక్కసారిగా గుప్పుమన్నాయి. దాంతో ఈ పదవుల కేటాయింపు వ్యవహారం హస్తం నేతల్లో చర్చనీయాంశంగా మారిందని పొలిటికల్ వర్గాల్లో డిస్కషన్ నడుస్తోంది.మరోవైపు ఉమ్మడి జిల్లాలో ప్రోటోకాల్ వివాదాలు నిత్యకృత్యంగా మారాయట. సిద్దిపేట జిల్లాలో విపక్ష బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు గెలవడం, అధికారంలోకి కాంగ్రెస్ రావడంతో ఇరు పార్టీల నేతల మధ్య ప్రోటోకాల్ వివాదం నడుస్తోంది. ఇటీవల దుబ్బాకలో కాంగ్రెస్ ఇంచార్జ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, జనగామ నియోజకవర్గానికి సంబంధించి చేర్యాలలో కొమ్మూరి ప్రతాపరెడ్డి స్టేజ్ మీదకు రావడాన్ని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి ఓపెన్ గానే ప్రశ్నించారు. దీంతో మంత్రి కొండా సురేఖ సమక్షంలోనే ఇరుపార్టీల మధ్య రచ్చ రచ్చ జరిగింది. ఈ క్రమంలోనే జిల్లాలో ప్రోటోకాల్ వివాదానికి నామినేటెడ్ పోస్టులతో చరమగీతం పాడొచ్చని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారట.

నామినేట్ పోస్టులు ఇస్తే అధికారికంగా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని.. విపక్షాలకు ప్రోటోకాల్ పేరిట గొడవ చేసే అవకాశం ఉండదన్న భావన.. ఎన్నికల్లో ఓడిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ లలో వ్యక్తం అవుతుందట. అయితే గత ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వకూడదని సీఎం రేవంత్ రెడ్డి.. పార్టీ అధిష్టానం నిర్ణయించడంతో వారి ఆశలు ఎంతవరకు నెరవేరుతాయనేది ప్రశ్నార్థకంగా మారింది.కాంగ్రెస్‌లో గ్రూపుల వ్యవహారాన్ని పార్టీ పెద్దలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని కార్యకర్తలు వాపోతున్నారట. ఇప్పటికీ కింది స్థాయి కార్యకర్తలు గ్రూపు రాజకీయాలతో సతమతమవుతున్నామని.. ఎటు వెళ్లాలో తేల్చుకొని పరిస్థితుల్లో ఉన్నామని చెబుతున్నారట. అధిష్టానం దృష్టికి వెళ్లినా కూడా వారు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలు ముగియగా.. స్థానిక సంస్థల ఎన్నికలకు గడువు సమీపిస్తున్న తరుణంలో గ్రూపు రాజకీయాలతో.. తమ భవిష్యత్తు అగమ్యగోచరంగా మారే పరిస్థితి నెలకొందని కేడర్ లో ఆందోళన వ్యక్తమవుతుందట. కాంగ్రెస్ లో అంతర్గత కుమ్ములాటలు పార్టీకి నష్టం కాబోతున్నాయా? నామినేటెడ్ పోస్టులతో గ్రూపులకు చెక్ పెట్టవచ్చా? మంత్రుల మధ్య సమన్వయ లోపం క్యాడర్ కు మైనస్ అవుతుందా? వీటికి

# పది లక్షల కోట్ల రూపాయలఅప్పు దుర్వినియోగం

కాకినాడ రాష్ట్ర అభివృద్ధికి ఎటువంటి ప్రణాళిక లేకుండా గత సి.ఎం. జగన్ 10 లక్షల కోట్ల రూపాయలను అప్పు చేసి., దానిని దుర్వినియోగం చేసారని రాష్ట్ర మున్సిపల్ శాఖ, కాకినాడ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.

అన్ని వ్యవస్థలకు చెందిన నిధులను దుర్వినియోగ పరిచి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసారని జగన్ పైన విమర్శలు చేసారు. జిల్లా పర్యటనకు తొలిసారిగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి హోదాలో విచ్చేసిన మంత్రి నారాయణ, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో కాకినాడ జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులతో భేటి అయ్యారు. కూటమి నాయకులంతా సమన్వయంతో కలిసి కట్టుగా పని చేయాలని, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించాలని మంత్రి నారాయణ నాయకులను కోరారు. ఈ సమావేశం అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా జరిగేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో పెద్దాపురం, ప్రత్తిపాడు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, వరుపుల సత్యప్రభ, పంతం నానాజీ, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి, బిజెపి జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరబత్తుల రాజశేఖర్, టిడిపి రాష్ట్ర నాయకులు పిల్లి సత్యనారాయణ మూర్తి, టిడిపి నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ లో విద్యార్థులను పరామర్శించిన మంత్రి కొండ సురేఖ



హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు మహాలక్ష్మి, జ్యోతి, శైలజలను మంత్రి కొండా సురేఖ పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి ఆరోగ్యం పట్ల ప్రభుత్వం శ్రద్ధవహిస్తుందని భరోసానిచ్చారు. వారిని ఓదార్చారు. విద్యార్థుల ఆరోగ్యపరిస్థితిని నిమ్స్ డైరక్టర్ బీరప్ప, హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్, నెఫ్రాలజీ గంగాధర్ లు మంత్రి గారికి సునిశితంగా వివరించారు. ఫుడ్ పాయిజనింగ్ తో తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తినట్లు వారు మంత్రికి వివరించారు. వారికి అందిస్తున్న చికిత్స వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. పేషెంట్ల కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా వసతి, భోజన సదుపాయాలను కల్పించాలని నిమ్స్ డైరక్టర్ కు మంత్రి సురేఖ సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, చికిత్స పొందుతున్న ముగ్గురు విద్యార్థుల్లో ఇద్దరు విద్యార్థుల ఆరోగ్యం స్థిమితపడుతండగా, మరొక విద్యార్థికి ఇంటెన్సివ్ చికిత్సను అందిస్తున్నారని మంత్రి తెలిపారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులు హాస్టల్ లో పెట్టిన ఆహారంతో అస్వస్థతకు గురి కాలేదని, ఇంటి నుంచి తెచ్చుకున్న తినుబండారాలు తినడం వలనే అస్వస్థతకు గురయ్యారని, అదే ఆహారాన్ని తిన్న సిబ్బంది ఆరోగ్య పరిస్థితి బాగానే వున్నట్లు అధికారులు తెలిపినట్లు మంత్రి సురేఖ వివరించారు. ఏదేమైనప్పటికీ పరీక్షకు పంపిన ఆహారపదార్థాల రిపోర్టులు వచ్చాక ఈ సంఘటనకు బాధ్యులు అధికారులని తేలితే వారి పై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని మంత్రి సురేఖ తేల్చి చెప్పారు. చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు ఏదో సాకు దొరికింది కదా అని ప్రభుత్వం పై బురదజల్లేలా మాట్లాడారని మంత్రి అన్నారు. వాస్తవావస్తవాలు తెలుసుకోకుండా బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం తగదని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హాస్టళ్ళ నిర్వహణలో అత్యున్నత ప్రమాణాలను పాటిస్తున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. విద్యారంగ బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలతో కార్యాచరణ ప్రణాళికను అమలుచేస్తున్నదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి ఒక్కటి చొప్పున ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ ఏర్పాటులో ఎంతో నిబద్ధతతో ముందుకు వెళుతున్నారని మంత్రి అన్నారు. విద్య, వైద్యం, అభివృద్ధి, సంక్షేమ రంగాల పై కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎంతో కచ్చితమైన ప్రణాళికతో పనిచేస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, అర్థరహితంగా ప్రభుత్వం పై బురద జల్లడమే పనిగా పెట్టుకోవద్దని సూచించారు.

## మార్పు అనుకుంటూ కొంపలు మున్చిఉతున్న రేవంత్ సర్కార్

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ నవంబర్ 5 మార్పు, మార్పు అనుకుంటూ అందరి కొంపలు పుచ్చుకున్నారు ఈ కాంగ్రెసోళ్లు అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఇందిరా పార్క్ వద్ద “ఆటో డ్రైవర్ల మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎన్నడూ అనుకొలే. గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో అభివృద్ధి ఫలాలు అనుభవించామని? రోజుకు దాదాపు రూ. 2 వేలు సంపాదించే పరిస్థితి ఉండేదని ఆటో డ్రైవర్లు చెప్పారు. ఇప్పుడు రూ. 200 నుంచి రూ. 300 కూడా సంపాదించలేని పరిస్థితి వచ్చిందని ఆటోడ్రై?వర్లు ఆవేదన చెందుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని తీసుకొచ్చింది. దాదాపు ఆరున్నర లక్షల మంది ఆటోడ్రైవర్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.గతేడాది రాహుల్ గాంధీ వచ్చి ఆటో ఎక్కి ఆటో డ్రైవర్ల సమస్యలు తీరుస్తానని రంగుల కల చూపించారు. నెలకు వెయ్యి రూపాయలు ఇస్తామన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. మనం మంచి కార్యక్రమాలకు వ్యతిరేకం కాదు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నారు. వాటిని ఇవ్వాలని కోరుతున్నాం. కానీ గత 11 నెలల్లో వీళ్లు చెప్పిన దానికి చేసిన దానికి ఎంత తేడా ఉందో?ఏం మార్పు వచ్చిందో ఒక్కసారి ఆలోచించాలని ఆటో అన్నలను కోరుతున్నాని కేటీఆర్ పేర్కొన్నారు.రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ఈ ప్రభుత్వం వచ్చాక ప్రారంభమయ్యాయి. ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎప్పుడూ అనుకొలే. శాసన సభలో ఆత్మహత్యలు చేసుకున్న వారి పేర్లతో సహా మేము చెప్పాం. వాళ్ల కుటుంబాలను కూడా ఆదుకోలేదు. ఉచిత బస్సు ప్రయాణానికి మేము వ్యతిరేకం కాదు. కానీ మీరు ఆటో డ్రైవర్లకు ఇస్తా అన్న నెలకు వెయ్యితో పాటు రూ. 5 వేలు నెలకు ఇవ్వాలని కోరుతున్నా. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును వచ్చే శాసనసభ సమావేశాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాలి. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను ఆటో డ్రైవర్లు కావాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఈ డిమాండ్‌ను నేరవేర్చాలి. మా ప్రభుత్వం తెచ్చిన ఇన్సూరెన్స్‌ను తీసివేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. అది సరికాదు. కేంద్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇబ్బంది పెట్టేలా చట్టం చేసింది. అది కూడా రద్దు చేయాలి. గతంలో కాంగ్రెస్ పార్టీ మీకు చాలా హామీలు ఇచ్చి?మీ నోట్లో మట్టి కొట్టింది. రాహుల్ గాంధీ చెప్పిన తియ్యని, కమ్మని మాటలు గుర్తు చేసుకోవాల్సిన అవసరముంది అని కేటీఆర్ పేర్కొన్నారు.ఆటో డ్రైవర్లు ఇక్కడకు ఎక్కువ మంది రాకుండా పోలీసులు ప్రయత్నం చేశారు. దయచేసి పోలీసులు అలా చేయవద్దు. ఎందుకంటే మిమ్మల్ని మీతోనే కొట్టించే పరిస్థితి తీసుకువచ్చారు. పోలీసులు డ్యూటీలు చేయండి. కానీ పేద వాళ్ల పట్ల దయతో ఉండండి. సెక్యూరిటీ లేకుండా బయటకు వెళితే రేవంత్ రెడ్డిని తన్నే పరిస్థితి ఉంది. అందుకే ఆయనకు భయం పట్టుకుంది. నల్గొండలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్న కాంగ్రెస్ పార్టీ సభలో కాంగ్రెస్ నాయకుడే మనం బయటకు వెళితే తన్నే పరిస్థితి ఉందని చెప్పాడు. మనం ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదని చెప్పాడు. రేవంత్ రెడ్డికి పోలీసుల మీద కూడా నమ్మకం లేక సెక్యూరిటీలో నుంచి బెటాలియన్ పోలీసులను తీసేశారు. నిరుద్యోగులు, రైతులు, వృద్ధులు, మహిళలు అందరినీ కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు.ఎన్ని కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా సరే ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల కోసం పోరాడతాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని మనం కోరుతున్నాం. కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి పోరాటం చేయాల్సిన అవసరముంది. మీ తరపున శాసనసభలోనూ మేము పోరాటం చేస్తాం. మెయిన్ స్ట్రీమ్ మీడియా కూడా భయపడకుండా పోరాటం చేసే వాళ్ల సమస్యలకు మద్దతుగా నిలవాలని కోరుతున్నాను అని కేటీఆర్ తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com